
# వివేకవర్ధని

## రెండవభాగము

గ్రంథకర్త:

కందుకూరి వీరేశలింగము పంతులు



ప్రకాశకులు:

హితకారిణీ సమాజము

రాజమహేంద్రవరము

1951

కాపీరైటు

# వివేకవర్ధని

రెండవ భాగము

సర్వతోముఖము. [1880 వ సం॥ ఫిబ్రవరి నెల]

మాపట్టణములో సర్వతోముఖ మనుమహాక్రతు వొకటి జరగఁబోవుచున్నదని గతవారపత్రికయందుఁ బ్రకటించియున్నాముగదా? ఆమహాయజ్ఞము మొన్నగురువారమునాఁ డారంభింపఁబడి, యవిచ్ఛిన్నముగా జరుగుచున్నది ఇప్పుడు జరుగుచున్నరీతిని, ఆయజ్ఞము యోగ్యమయిన దవునా కాదా, దానివలనఁ బుణ్యము లభించునా మఱియేదియైనను సంప్రాప్తమగునా యనునంశము ప్రస్తుతము విచారణీయముగా నున్నది. యుక్తిచేత విచారించినచో వృధా జీవహింస క్రూరకృత్య మనియు, అందునను బాధపెట్టి చంపుట క్రూరతమమనియు, అల్పజ్ఞులకు సహితము తెలియునుగనుక, ఆవిషయమయినచర్చ నిచ్చటమాని వేసికొంతవఱకు శాస్త్రవిచారమునే చేయుదము. శాస్త్రమునుబట్టి మనము చేయవలసినకర్మలు నిత్యములు, నైమిత్తికములు, కామ్యములు, అని మూఁడువిధములు. సత్య, శౌచ, పరోపకారాదు లగుసామాన్యధర్మములును, సంధ్యావందనాది విశేషధర్మములును నిత్యములు. నిమిత్తము తటస్థించినప్పుడు చేయవలసిన శ్రాద్ధజాతకర్మాదులు నైమిత్తికములు. ఈరెండువిధము లయినకర్మములఁను జేయకున్నఁ బ్రత్యవాయము గలదు. యాగాది వేదవిహిత కృత్యములు కామ్యములు, ఇవి చేయుటకు సమర్థుఁడయి యిష్టమున్నచోఁ జేయవచ్చును, లేకున్న మానవచ్చును. ఇవి చేయుక

పోవుటచేతఁ బ్రత్యవాయ మేమియు లేదు. ఇట్టి కామ్యకర్మలవలనఁ గలుగుఫలములు అనిత్యము లయినవేగాని వీనివలన శాశ్వతఫలము కలుగనేరదు ఒక్కబ్రహ్మజ్ఞానమువలనమాత్రమే శాశ్వత మయిన మోక్షసామ్రాజ్యము లభించును "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత" ఇత్యాదిప్రమాణమునుబట్టి యజ్ఞము చేయువానికి స్వర్గోపభోగ మనఁగా రంభాదిసంభోగసౌఖ్యము కలుగును. ఇందువలనఁ జూడఁగా యజ్ఞాదిక్రతువులవలనఁ గలిగెడిలాభము సర్వోత్తమమయినదిగాను, జ్ఞాని యపేక్షింపఁ దగినదిగాను, ఉన్నట్లుతోఁచదు అది యెట్టిదయినను, ఇప్పటి సోమయాజులీయజ్ఞమును చేయుట కర్హులో కారో చూచి, మీ వెనుక నిప్పుడు జరుగుచున్న యాగము విధ్యుక్తముగా జరుగుచున్నదో లేదో విచారింతము ఒకనిని యజ్ఞము చేయుట కర్హునిగాఁ జేయు "అర్థీ సమర్థో విద్వాన్ జాతపుత్రః కృష్ణకేశీ" ఇత్యాదిలక్షణము లిప్పు డీసోమయాజులుగారియందు పట్టునాయని చూడఁ బూనుకొన్నచో, మొదటివిశేషణము ధనవంతుఁ డన్నయర్థమునందు సార్థకము కాకపోయినచో యాచకుఁ డనునర్థమునందు మాత్రము నిరర్థకముగాదు పూర్వోక్తవచనములోని 'యర్థి' శబ్దమునకు కడపటియర్థమే సరియయినదని పక్షమున, "త్రివార్షికాధికాన్నోయః సహిసోమంపిబేద్ద్విజః" యను మూఁడు సంవత్సరములకంటె నధిక కాలమునకుఁ బుష్కలముగా గ్రాసముయున్నవాఁడే సోమపానము చేయవలయునని విధించు యాజ్ఞవల్క్యవచనము అగతికము కావలసివచ్చును. ఒకవేళ రెండవవిశేషణ మగుసామర్థ్యము వర్తించుననియే యొప్పుకొన్నను, మూఁడవవిశేషణ మగువిద్వాంసత్వము లేశమయినను సంభవించునో యని సంశయింపవలసియున్నది. అర్థ మెఱుఁగక గడ్డపారముగా వేదాధ్యయనము చేసినవారు విద్వాంసు లగుదు రేని

విద్వల్లక్షణము వారి కప్పుడు పట్టవచ్చును, అర్థవిచారణ లేకుండ నధ్యయనము చేసినవారు విద్వాంసులు కాకపోవుట యటుండఁగా, "స్థాణురయం భారహారః కిలాభూత్, అధీత్య వేదం నవిజానాతి యోర్థ" మను నిరుక్తగ్రంథమునుబట్టి చూచినను, "పారమాంత్ర రతాంస్త్వద్విజాతీఞ్ఛాస్త్రార్థవర్జితాన్ పశూనివసతాన్ప్రాజ్ఞో వాఙ్మాత్రేణాపి నార్చయేత్" అను వ్యాసవచనమునుబట్టి చూచినను, "యోనధీత్యవిధివద్విప్రో నవేదార్థం విచారయేత్ ససాన్వయశ్శూద్రసమః పాత్రతాంన ప్రపద్యతే" అను మనువచనమునుబట్టిచూచినను, వేదము నభ్యసించి యర్థ మెఱుఁగనివాఁడు బరువునువహించు దుంగ వంటివాఁడనియు, వేదపఠనమునందుమాత్ర మాసక్తులయి యర్థ మెఱుఁగనిద్విజులను ప్రాజ్ఞుఁడు పశుప్రాయులనుగాఁ దలఁచి మాటచే నైనను గౌరవింప గూడదనియు, విధ్యుక్తముగా వేదాధ్యయనము చేసి యర్థవిచారము చేయనివిప్రుఁడును అతనివంశమువారును శూద్రసములయి యపాత్రులగుదురనియు వరుసగా తెలుపఁబడుచున్నది. పూర్వోక్తలక్షణములలో నొక్కటి పట్టకపోయినను ద్విజుఁడు యజ్ఞకార్య నిర్వహణార్హుఁడు కాఁడు గనుక, తక్కినవిశేషణము లీయన యందు వర్తించునా యనువిచార మక్కఱలేకయే యీసర్వతోముఖయాజులుగారీయాగము చేయ నర్హులు కారని సిద్ధాంత మగుచున్నది. అనర్హుఁడయినచో చేసినకర్మ సఫలము కానేరదు గనుక, చేసినవారికిఁగాని చేయించినవారికిగాని ద్రవ్యసాహాయ్యము చేసినవారికిఁగాని ఫలమున్నదని చెప్పవల్లలేదు. 'పశుమారణదోషములో భాగముండిన నుండవచ్చును

కామ్యకర్మ లన్నియు యథావిధిగా జరగవలసినవే కాని

యథాశక్తిని జరపఁదగినవి కావని యీవఱకే సూచించియున్నాము కదా? ఈయర్థమునే "యస్యనిత్యాని లుప్తాని తథైవాగంతు కానిచ। సుపథస్థోపి న స్వర్గం గచ్ఛేత్పతితోహి సః. తస్మాత్కందైః ఫలైర్మూలై ర్మధునాథర సేనవా। నిత్యం నిత్యాని కుర్వీత నచనిత్యాని లోపయే" త్తను బోధాయనవచనమును బోధించుచు, నిత్యనైమిత్తిక కర్మలు లోపించినం బతితుఁ డగును గనుక దానిని కందమూల ఫలాదులతోనైనను జేయవలసిన దని విధించు చున్నది పూర్వోక్తమయిన "త్రైవార్షికే" త్యాది యాజ్ఞవల్క్య వచనమును, "యస్య త్రైవార్షికం విత్తం పర్యాప్తం భృత్యవృత్తయే। అధికంవాపి విద్యేత ససోమం పాతుమర్హతి" యను మనువచనమును, భృత్యుల తనివి తీఱునట్టుగా మూఁడుసంవత్సరములకు చాలినదానికంటె నధికవిత్తము కలవాఁడే యజ్ఞము చేయఁ బూనుకోవలయునని నిర్బంధముగా విధించుచున్నవి. ఇప్పుడీయజ్ఞమును జేయుయజమానుని కట్టిధనసాధనసంపత్తి యున్నట్టు కనఁబడదుగనుక, ఈయాగము యథావిధిగ జరుగుచున్నట్టు కానఁబడదు మఱియు నీయాగమునందు రమారమి నాలుగు వందలయేఁబదిగోవులను దానముచేయవలసి యున్నట్టు కనుపట్టుచున్నది, గోవులకు ప్రతినిధిగా హిరణ్యము నీయవచ్చునని శాస్త్ర మంగీకరించునట్లిచ్చటను గనఁబడదు విధ్యుక్తముగా యాగమునిర్వర్తింపఁబడక శాస్త్రవిరుద్ధముగాఁ గొన్నివిషయములలో ప్రతినిధి నంగీకరించుచున్నప్పుడు, విహితరక్షణాద్యభావమునందు ఛాగమునకు ప్రతినిధిగా పిష్టపశువు నుపయోగింపవలయు నన్నశాస్త్రసమ్మతమయినయాచరణము యాజ్ఞవారికేల పనికిరాకపోయెనో యూహింపఁజాలకున్నాము "చెల్లఁబో నోరెఱుంగనిజీవములను కూయఁగాఁ బట్టుకొని గొంతుకోయవలెనె తియ్యడిగి చేయుదుర గాక దనుజులార"

యను బుద్ధ్యుత్పాదనము చేయఁ దలఁచి మనవా రొకవేళ నట్టికార్యమును జేయుచున్నా రేమో! ఛాగమునకు మాఱుగా పిష్టపశువు నుపయోగింపవలయు నన్నవిధి యెక్కడ నున్నదని కొందఱడుగవచ్చును. మనుస్మృతి పంచమాధ్యాయమునందు "కుర్యాద్ఘృతపశుం సంగే కుర్యాత్పిష్టపశుం తథా నత్వేవతు వృథాహంతుం పశుమిచ్ఛేత్కదాచన" యని ఘృతముచేఁగాని పిష్టముచేఁగాని పశుప్రతినిధి నేర్పఱుచుకో వలెనే గాని వ్యర్థముగా పశుహింస చేయఁగోరరాదని మనువు స్పష్టముగాఁ జెప్పుచున్నాఁడు విహితదక్షిణాద్యభావమునందుఁ జేసెడియా ఛాగవధ వృథాపశుమారణమేగాని వేఱుకాదు. "యావంతి పశురోమాణి తావత్కృత్వో హ మారణం వృథాపశుఘ్నః ప్రాప్నోతి ప్రేత్య జన్మని జన్మని" యను మనుస్మృతి ప్రమాణమునుబట్టి యీప్రకారముగా పశుమారణము చేయువారికి చంపఁబడిన మేఁకశరీరమున నెన్ని వెండ్రుక లుండునో యన్నిజన్మములయందు మారణము సంభవించు ననుటకుసంశయము లేదు ఏమి చేయకపోయినఁ బాపము వచ్చునో యట్టి శాస్త్రవిహితము లయినబ్రహ్మచర్యాది నిత్యకర్మలను సహితము వదలివేయు మనబ్రహ్మణోత్తముల కిట్టి కామ్యములును జంతుహింసాత్మకములును అయినకర్మములయం దింతయాసక్తి కలుగుటకు హేతువు మనదేశము చేసికొన్నపాపము తప్ప మఱియొకటి కానరాదు. అంతకును వారింతకష్టపడి తాము ధనము వ్యయము చేసి యితరులచేత ధనము వ్యయము చేయించి యాగము చేసి సంపాదింపఁ దలంచునది యంతయు స్వర్గమునందలివేశ్యాసంభోగ సౌఖ్యమే కదా? ఈవిషయ మయి మేము క్రొత్తగాఁ జెప్పుటకన్న దశావతారచరిత్రమునం దున్నదానినే యిచ్చట వ్రాయుట యుక్తమని యెంచి యట్లు కావించుచున్నాము —

"శా. రంభాభోగముగోరి యాగముల కర్థంబెల్ల వెచ్చించు టా
యంభోదంబులఁ జూచి చెఱ్వుజల మాంద్యలంబు చల్లించుట
ల్సంభోగేచ్ఛ జనించె నేని మఱి వేశ్యారణ్యము ల్లేవొకో
సంభోగింపఁగ రాదె కానఁదు జనుల్ జ్ఞానంబు సామాన్యమే

క. వినుఁ డొకటి బావమఱఁదులు
జనకకుమారకులు మఖము సల్పిన రంభా
వనితం గలియుదు రటులై
నను లేవే వావివర్తనలు యజ్వలకున్.

మత్స్యపురాణమునందు

"అన్నహీనో దహేద్రాష్ట్రం మంత్రహీన స్తథర్త్విజః
ఆత్మానం దక్షిణాహీనో నాస్తి యజ్ఞసమోరిపు.

అని అన్నహీనమయినచో రాష్ట్రమును, మంత్రహీన మయిన చో ఋత్విక్కులను, దక్షిణాహీన మయినచో యజమానుని దహించునుగనుక యజ్ఞములో సమానమయినశత్రువు లేదని చెప్పుట వాస్తవమగునేమో యని పలువురు భీతిల్లుచున్నారు

పట్టినపశువులశరీరముల నెన్నివెంట్రుక లుండునో యజ్ఞమున నంతమంది బ్రాహ్మణుల కన్నము పెట్టవలయు ననులోకప్రతీతిమాట యెట్లున్నను, సర్వతోముఖమునందు విధిగాఁ జేయవలసిన యన్నప్రదానములలోపములను జరుగునో లేదో యని భయ మగుచున్నది ఇప్పుడు ప్రతిదినమును రెండువందలవఱకు బ్రాహ్మణులు భోజనములకు వచ్చుచున్నారఁట ఇప్పుడు పట్టణములో పెక్కువోట్ల వివాహములు జరుగుచున్నందున, యజ్ఞమునుచేయించువారి కన్నదానవ్యయము మిక్కిలి తక్కువ యగుచున్న దని వినుచున్నాము. నిన్నటిదినము నాలుగును, ఈదినమునాలుగును యాగపశువులు హింసింపఁ

బడినవి. మొదటి దినమున ప్రియుత్నలోపమువలననో మఱి యేహేతువుచేతనో శరీరమంతయు నల్లగా నున్నమేకలు దొరకనందున కానఁబడుచున్నది అందొకదాని కాళ్ళును కడుపును ఎఱ్ఱగా నుండుటయేకాక, అక్కడక్కడ తెల్లవెండ్రుకలును గలిగియుండెను. రెండు దినములయందునుగూడ పశువులు రాత్రిగనే పట్టబడెను. మొదటి దినమున కుమ్మరవాండ్రొకపట్టున నంకెలను జంగుహింస చేయుట కొప్పకపోవుటచేతఁ గాబోలును, ఒకమేకనెరువాత నొకటి నొప్పున అయిద్దఱిచేతనే హింసింపఁబడుచు వచ్చెను మఱునాటిదినము మేక యొకటి కిద్దఱుచొప్పున కుదిరినను, వాండ్రు పనియందు గడితేఱిన వారు కాకపోవుటం జేసి నోరు నదులుగా బట్టుటచేతఁ గొన్ని మేకలు మధ్యమధ్య నఱచుచు వచ్చెను వాండ్రు నవరంధ్రములను మూయుటయేకాక శీఘ్రముగాఁ జంపుట కయి ముష్కములను నలుపుట మొదలగు చెఱుపనులను గూడ చేయుచువచ్చినందున, ఆచిత్రవధ చూచినవారి కందఱికిని అసహ్యముగాను క్రూరముగాను కనఁబడెను, కొందఱు చూడలేక దూరముగా తొలఁగిపోయిరి, మఱి కొందఱావధించువారిని తిట్ట మొదలు పెట్టిరి, మతమునందు దృఢభక్తిగల స్వల్పసంఖ్యాకు లయినమహానుభావులు మాత్రము చలింపకనిలిచి యానందముతో పశువధను చూచుచుండిరి. ఈమధ్యనిట్టి వంటి గొప్పక్రియలెప్పుడును ఈపట్టణమున జరగియుండలేదు. ఇంగ్లీషువిద్య నభ్యసించి నాగరికశిఖామణు లనిపేరువహించిన మాపట్టణములోని ప్రముఖు లు కొందఱు పూనుకొని శ్రద్ధవహించి ధనదానము నెక్కు చేయుటయేగాక యితరులచేతఁగూడ పుష్కలముగా చేయించి యీఘనకార్యమును చేయింపనిపక్షమున, ఈమహాయజ్ఞమును జూచి ధన్యు లయ్యెడిభాగ్యము మాపట్టణములోనిబహు జనుల

కెప్పుడును కలుగక పోవలసిదేవచ్చును. ఐర్లాండు దేశమున సంభవించినకఱవు నిమిత్తమయి మేము పత్రికాముఖమున పలుమాఱు మొఱపెట్టచువచ్చినను, అట్టియపాత్రదానమునందు సమాదివ్యమును వినియోగింప నిష్టము లేకపోవుటచే గాంబోలును మా వారెవ్వరును మాప్రార్థనమును విన్నవారుకారు, మనుష్యులు తమకన్నులవఱందఱు మరణమునొందుచున్నఁ జూచుచునూరకున్న నుండిరి కాని, దేవతల తృప్తికొఱకయిన బహుధనలబ్ధ మయినయాజ్యాదులను అగ్నిహోత్రముఖమున వ్రేల్చుపనిలోసహాయులగు నందుకుమిక్కిలి సంతసింపవలసి యున్నది అయినను మావారుకఱవునిమిత్తము బొత్తిగాపనిచేయక యూరకుండలేదనియు, క్షామబాధ నివారించుటకయి యీయాగమునందు గోత్రనొకదానిని చంపుచున్నారనియు, కరకపశువుంజూచి జను లనుకొనుచున్నారు. ఇఁక ప్రపంచమునం దంతటను క్షామబాధనివారణము కావచ్చును, స్వదేశములో క్షామము సంభవించునప్పుడే బీదలకు ప్రాణప్రదానమును చేయుట కయి చిల్లిగవ్వయయినను వెచ్చపెట్టనివారు, ఎక్కడనో దూరదేశమునందు కఱవు సంభవించినప్పుడు సహాయ్యముఁ జేయకపోవుట యొకవింతగాదు

---

## స్త్రీ విద్య [1830 వ సం॥ మార్చి నెల ]

స్త్రీవిద్యావిషయమయి మావివేకవర్ధని యీవఱకే యనేక పర్యాయములు వ్రాసి స్త్రీలకు విద్యగఱపుటవలని ప్రయోజనములను గుఱించియు విద్యాభ్యాసము చేయింపక పోవుటవలనఁ గలుగుచున్న నష్టములనుగుఱించియు తనయభిప్రాయమును వ్యక్తీకరించియున్నది పండితు లనేకులు స్త్రీవిద్య హిందూశాస్త్రసమ్మతము కాదని

పూర్వాచారవిరుద్ధ మనియు స్త్రీవిద్యాభ్యాసమువలన కీడు మూడు ననియు తోచిన ట్లెల్ల వాదములుచేయ నారంభించిరి కాని, కడపట వారందఱును విఫలమనోరథులయి స్వవాదము నుజ్జగించి యూరకుండ వలసినవారైరి. ఆచరణమునుమాట యెట్లున్నను బాలికావిద్యాభ్యాసమువలన లభించెడిలాభములను మనసునందైనం దెలియనివారు చదువుకొన్నవారిలో మిక్కిలియల్పసంఖ్యాకులుగానున్నారు పట్టణములయందు చాలవఱకు బాలికలకు విద్య నేర్పఁబడుచునే యున్నది ఒక్కదొరతనము వారు మాత్రము కాక బాలికా విద్యాభ్యాసమున కయి స్వదేశీయ సంస్థానాధిపతులును కొందఱు విశేష శ్రమ పుచ్చుకొని బాలికా పాఠశాలల నందందు నెల కొలిపి బాలికల కిచ్చు బహుమానములక్రిందను ఉపాధ్యాయుల కిచ్చు జీతములక్రిందను బహుధనమును వ్యయపఱుచుచు లోకోపకార ధూర్వహు లగుచున్నందున కెంతయు సంతసించుచున్నాము. ఇట్టి లోకోపకార పారీణులయిన జమీన్దారులలో నెల్లను, ఈప్రాంతములయందు శ్రీవిజయనగరపుమహారాజులుగారు అగ్రగణ్యులుగా నున్నారు. వారు స్థాపించిన బాలికాపాఠశాలలు ఎల్లచోటులను వ్యాపించియున్నవి మాపట్టణములలోనున్న పూర్వోక్తమహారాజగారి బాలికాపాఠశాలలో ఇంచుమించుగా రెండువందలబాలికలు చదువుచున్నారు. బ్రాహ్మణులలోను వైశ్యులలోను పాఠశాలలో చదివెడు బాలికల సంఖ్య ఉండవలసినంత యుండకపోయినను, క్రమక్రమముగా హెచ్చుచున్నందుకు సంతసింపవలసి యున్నది. ఇచ్చటి యీపాఠశాలా కార్యనిర్వాహకులు తగినశ్రద్ధ పుచ్చుకొందురేని, శీఘ్రకాలములోనే యగ్రవర్ణములవారి బాలికలసంఖ్య వృద్ధి యగుననుటకు సందేహముండదు కొన్నిదినములక్రిందట బాలికలకుస్వర్ణాభరణము

లును వస్త్రములును బహుమానముగ నీయబడినవి, ఆకాలమునందు మానపట్టణమునందలి పెద్దమనుష్యులు పలువురు వచ్చియుండిరి, మిస్ట్రెస్ మెట్కాపుగారు అగ్రాసనాసీనురాలుగా నుండెను.

శ్రీవిజయనగరపుమహారాజుగారితరువాత, మాప్రాంతముల యందు శ్రీపిఠాపురపురాజుగారు స్త్రీవిద్యకు కొంతవఱకు ప్రోత్సాహము కలిగించుచున్నారు. వారు కాకినాడయం దొకటియు, పిఠాపురమునం దొకటియు, రెండు బాలికాపాఠశాలలను స్థాపించి కాపాడుచున్నారు. ఈవిషయమున శ్రీపిఠాపురపురాజగారు చేయుచున్న యీఘనకార్యవిషయమున వారి నెంతయు నభినందించుచున్నాము.

ఇప్పుడు స్త్రీవిద్యాభ్యాసమునకు వలయు పుస్తకములను గూర్చియు వానియందుండవలసిన విషయములను గూర్చియు కొంత ముచ్చటింతము. బహువిషయములందు స్త్రీలును పురుషులతో సమానులుగానే యున్నందున జ్ఞానసంపాదనమునకయి పురుషులు చదివెడిగ్రంథము లన్నియు స్త్రీలును చదువదగినవే. భాషావిషయమున జ్ఞానమును వృద్ధిచేయుచు వ్యాకరణాదులును, వస్తువివేచన కావశ్యకమగు సగణితశాస్త్రమును దేశకాలస్థితులను దెలుపు చరిత్రగ్రంథములును పురుషులవలె స్త్రీలచేతను సహితము తగినంతవఱకు నభ్యసింపబడవలసినవే. కాని కొన్నివిషయములలో స్త్రీలు పురుషులకంటె భిన్నస్వభావులుగా నున్నందున వారే ముఖ్యముగా నభ్యసింపవలసిన విషయములును గొన్ని యున్నవి. కుట్టుపనిని, పాకముచేయుటయును, ఈవిధముగా ప్రత్యేకముగా స్త్రీలకు మాత్రమే యనుకూలపడెడి యితరవిషయములను బోధించెడి పుస్తకములను వారవశ్యముగా నభ్యసింపవలయును. ఇదిగాక సాధారణముగా స్త్రీలకంఠములయందు మార్దవమును మాధుర్యమును పురుష

గాత్రములయందుకంటె అధికముగాఁ గనఁబడుచున్నందున, భగవంతుఁడు స్త్రీలే విశేషముగా సంగీతమును నభ్యసింప నుద్దేశించినట్లు స్పష్టమగుచున్నది కొంతవఱ కయినను స్త్రీలకు వైద్యవిషయము తెలిసియుండుట యత్యంతావశ్యకము. బిడ్డలను భూమిమీఁద పుట్టినప్పటినుండియు పెంచే సంరక్షింపవలసినభార మంతయు స్త్రీలదయివేయుండును. కాఁబట్టి పిల్లలకువచ్చెడి సాధారణము లయిన జబ్బులకుఁ గావలసినచికిత్సలును దేహారోగ్యము చెడకుండ కాపాడుటకు వలసినవిధులును వారికిముఖ్యముగా తెలిసియుండవలెను. అంతియు కాక స్త్రీలకు ప్రసవకాలమున చేయవలసివచ్చెడు పను లన్నియు పురుషులు చేయఁదగినవిగా నుండవుగనుక, మంత్రసానితనమును నేర్చుకొనుటకు స్త్రీలే యర్హురాండ్రుగా నున్నారు. ఇప్పుడు మనదేశమునందు మంత్రసానితనమును జేయువారు స్త్రీలే యయినను. వారు తఱుచుగా చదువుకొనివారగుటచేతను శాస్త్రజ్ఞానము లేనివారగుటచేతను అట్టిస్త్రీలు చేయుపని మోటుగాను నేర్పుచాలనిదిగాను ఉన్నది, కొన్నిసమయములయందు మంత్రసానుల లోపమువలననే బాలింత రాండ్రకు కొన్ని చెఱుగులు కలుగుచున్నవి పురుషులవలెఁ గాక స్త్రీలు సదా యిండ్లకడ నుండఁదగినవారు, ఇంటనున్న శిశువులలో నెవ్వరికైన అకస్మాత్తుగా నొకరోగము తటస్థించినప్పుడు వెంటనే తగినపని చేయుటకు స్త్రీలే తగి యుందురు కాఁబట్టి పయిన జెప్పిన విషయములలోనైన స్త్రీలు కొంతవఱకు వైద్యము నేర్చి యుండవలెను.

పురుషులవలె స్త్రీలు యుద్ధములు మొదలయినవి చేయఁబోరు గనుక వారికి ధనుర్విద్య మొదలగునవి నేర్ప నక్కఱయుండదు. మనలో శాస్త్రమనునామమునుసహితము వెలుపు మన్నకళాశాస్త్రము

మొదలగునవి పురుషులే యభ్యసింపఁదగినవిగాను అనర్థదాయకములుగాను ఉండఁగా, అట్టిగ్రంథములను స్త్రీలచేతఁ జదివింపఁగూడదని మేము వేఱుగఁ జెప్పనక్కఱలేదు స్త్రీలు చదివెడిగ్రంథములు నీతిబోధకములుగాను, మతవిషయము లయిన సత్యములను తెలుపుడు చేయునవిగాను, పాతివ్రత్యధర్మములను వివరించునవిగాను, మితవ్యయము మొదలయిన యుపయుక్తవిషయములను చెప్పునవిగాను ఉండవలెను అట్టివి వట్టికల్పనాకథలవలె నుండక సులభశైలిని మధురముగా వ్రాయఁబడి స్వాభావిక మయిన జీవ చరిత్రమువలె నుండు వచనగ్రంథములుగా నుండవలెను మనలోని జమీన్దారులును ధనికులును అట్లువ్రాయఁబడిన ప్రతిపుస్తకమునకును కొన్ని వందలరూపాయల నిచ్చుటకు పూనుకొనెడిపక్షమున, శీఘ్రకాలములోనే బాలికల కుపయోగించు వచనపుస్తకములు కొన్ని బయలుదేఱ వచ్చును. మేమును సాధ్యమయినంత శీఘ్రముగ నొకగ్రంథము వ్రాయ నుద్యుక్తుల మయి యున్నారము లోకోపకారధురీణులయిన పండితు లెవ్వరయిన నిట్టి శుభకార్యమునకు పూనుకొని వచనగ్రంథములను వ్రాయదొరకొనినచో, అట్టివి సులభశైలిని చక్కఁగానుండునేని మావివేకవర్ధని ప్రతివారమును కొంతకొంత ప్రకటింపఁగలదు.

---

## కాలముయొక్క విలువ [1880 వ సం॥ మార్చి నెల.]

నాగరికత గలదేశములయం దెల్లను కాలము బంగారమునకంటెను అమూల్యమయిన దని యెఱిఁగి తెలిసినవారు నిమిష మయినను వ్యర్థముగా పోఁగొట్టక యేదో యొక యుపయుక్తకార్యమునం దుపయోగపఱుచు చుండుట కయి ప్రయత్నించుచున్నారు. కాల

మును వృథాగా పాడుచేయు సోమరులను హీనులనుగా జూచుచు న్నారు. ఈహిందూదేశమునందుమాత్రము సాధారణముగా జనులు పాటుపడకుండఁ బూర్వు లార్జించిన విత్తముతో వ్యర్థకాలక్షేపము చేయువారు సుఖపడుచున్నారనియు, అట్టివారే యదృష్టవంతు లనియు భావించుచున్నారు. మహారాజువలె కాలిమీఁద కాలువేసి కొని కూరుచుండి సుఖపడుచున్నారని జనులు భ్రమించుచున్నను, తగినంత శరీరకష్టము పడనివారి కెప్పుడును నిజమయినసుఖ ముండదు. భగవంతుఁడు మనకు సమస్తావయవములను బ్రసాదించియుండుట వానిని మనము క్రమముగా నుపయోగించుకొని వానివలనిఫలము లను పొందవలయు ననియే కాని, సమస్తసాధనములు నుండియు లేని వారివలె నిరర్థకపఱుచుటకొఱకుఁ గాదు. మన మెప్పుడు భగవదుద్దేశ మునకు విరుద్ధముగా చరింతుమో యప్పుడే కొంతవఱకు మనకు నష్టము సంభవింపకమానదు. చక్కఁగా పాటుపడనివారికి దేహ పటుత్వము క్రమక్రమముగా తగ్గిపోయి, వారు స్థూలకాయులుగా నున్నను బలహీనులయి యేపనిని జేయుటకును సమర్థులుకాక చెడి పోవుదురు, పట్టుమని నాలుగడుగులు నడచిన నెక్కడలేని యాయా సమును పడి రోఁజుచుందురు, కొన్నివిషయములలో అకాలమరణ ములను సహితము పొందుదురు. తాళముచెవి మొదలయిన యినుప పనిముట్లవలెనే మన దేహములును క్రమముగా వాడుచున్నంతకా లమే మంచిస్థితియందుండి బహుకార్యముల కుపయోగించుచు చిర కాలము మనును, అవి యొకమూలఁ బాఱవేయఁబడి యుపయోగింపఁ బడనప్పుడు తుప్పుపట్టి స్థూలములయి వెంటనే చెడిపోవునట్లే మానవదేహమును క్రమమయినపాటు లేనియెడల స్థూలముగా పెరిగి పనికిరాక వేగముగా నశించిపోవును కాబట్టి యెల్లవారును

తగినంత దేహపరిశ్రమము కలిగియుండుట యావశ్యకము పాటుపడు నివారు పంచభక్ష్యపరమాన్నములను భుజించుచున్నను, వానిసారమును గ్రహింపనేరక యజీర్ణము మొదలగువ్యాధులచేత బాధపడుచు హీనసత్వులగుచుందురు, పాటుపడెడివారు గంజిని త్రాగియు దానిసారమంతయు దేహములం బట్టి వజ్రకాయు లయి యారోగ్యమునను భవించుచుందురు ఒకవేళ జీవనోపాధికయి పాటుపడునక్కఱ లేనివారు, ప్రాతఃకాలముగాని సాయంకాలముగాని నిత్యమును చెమ్మటపట్టునట్లు కొంచెదూరము నడచి శరీరము నారోగ్యదశయందుంచుచుం గాపాడుచు రావలయును.

మనకుతీఱికగానున్నకాలమునం దేదోయొకయుపయుక్తమయిన గ్రంథమును జదువుచు కాలమును సద్వినియోగమునకుం దెచ్చుచుండవలయునేగాని యెప్పుడును వ్యర్థముగాం బోంగొట్టరాదు. అలవాటుపడినవానికి పుస్తకములను జదువుటవలన లభించెడిసంతోషమునకన్న హెచ్చయినది మఱియొకటి దేనివలనను లభింపదు. ఆపుస్తకములను జదువుటలోంగూడ సాధ్యమయినంతవఱకు చెడుపుస్తకములను వదలివేసి మంచిపుస్తకములనే చదువుచు రావలయును. ఈశ్వరవిషయమయి చక్కనిజ్ఞానమును పుట్టించునట్టియు, మంచినీతులను బోధించి సత్ప్రవర్తనమును గఱపునట్టియు, ప్రపంచజ్ఞానము వృద్ధియగునట్లుగా ప్రకృతిశాస్త్రవిషయములను దెలుపునట్టియు, మఱియు నితరవిషయములందు మనకుం బ్రయోజనకరము లయినవిషయములను జెప్పునట్టియు గ్రంథములను చదువుచుండవలయును. వినోదార్థముగా మృదువయినహాస్యవచనములను చమత్కృతులను గలట్టియు, మానసోల్లాసజనకము లయినకల్పనాకథలను గలట్టియు గ్రంథములను జదువుటకూడ కొంతవఱ కావశ్యకమే కాని కాలమునంతనుఅట్టివానిని

జదువుటయందే వినియోగింపరాదు. మనలో నున్నకొన్నికథలు మొదలైనవనిశిమాలినగ్రంథములను కలలోనైనను జదువఁగూడదు. అట్టివి చదువుటవలన మనబుద్ధి యంతయుఁ బోయి దుర్మార్గప్రవర్తనమునకుఁ బ్రోత్సాహము కలుగును.

తఱచుగా మనుష్యులు తమపని నెరవేర్పఁ జేయఁగల మను గర్వముచేత రేపు చేయలేనా యెల్లుండి చేయలేనా యని యాలస్యము చేయుచుందురు. అట్లుగాఁగ మనకొన్ని కాలమున కేదో యిబ్బంది తటస్థమయి కొన్ని సమయములయందు చేయవలసినపని కాకపోయి పలునష్టములు సంభవించును. ముందు మనస్థితి యెట్లుండునో తెలియదు గనుక, చేయవలసినపనిని ముందుగా నేచేసి తరువాత విశ్రాంతి ననుభవింపఁ జూడవలయును. కొందఱు రెండుమూడుపనులను ఏకకాలమునందే పెట్టి చేసిని యన్నఁగా ముగింపనేరక పోవుదురు. ఒక్కకాలమునం దొక్కపనినే యారంభించి దానిని కడముట్ట చక్కఁగా నిర్వహించవలెనను రెండవపనిని ముట్టుకొనుట యెల్ల విధముల శ్రేయోదాయకముగా నుండును.

---

## అపాత్రదానము [1880 వ సం॥ మార్చి నెల]

కన్నుకాలు మొదలయినయవయవలోపమువలనఁగాని, వార్ధకమువలనఁగాని, వ్యాధిబాధవలనఁగాని దైవికముగా వచ్చినయితరాపదలవలనఁగాని దరిద్రులగువారును, మార్గాయాసపడి విదేశమునుండి వచ్చినపరదేశుమాత్రమే దానార్హులనియు, అట్టివారికే దానము చేయవలయు ననియు, పెక్కుమతములు బోధించుచున్నవి. మనబుద్ధిచేత విచారింపనను నట్టివారికచేయుదానమే సర్వోత్కృష్ట

మయినదిగాను ఫలప్రద మయినదిగాను గనఁబడుచున్నది. బహుదేశములయందు సాధారణముగా నిట్టివారికే దానము చేయబడుచున్నది. మనహిందూదేశమునందుమాత్రము దానవిషయమున సామాన్యముగా జనులలో విపరీతమైనయాచారము చిరకాలమునుండి జరిగి వచ్చుచున్నది కుంటివాండ్రు మొదలయినయంగహీనులకు పెట్టుట వలన ఫలము లేదనునమ్మకమువలన, కాయపుష్టి గలిగి దిట్టముగా పాటుపడ శక్తిగలవారికే జనులు విశేషముగా దానము చేయుచున్నారు అందచేత దేహదార్ఢ్యము గలిగి దారసుతోదరపోషణార్థము సంపాదించుకొను శక్తిగలవారనేకులు సోమరులయి పాటుపడుటను విడిచి యాచ్ఞావృత్తియే జీవనముగాఁ జేసికొని మానహీనమయినబ్రతుకు బ్రతుకుచున్నారు, చిరకాలమునుండి యాచారముగా వచ్చుచున్నందుచేత యాచనావృత్తియే శ్రేష్ఠమయినదియు నిర్బాధకమయినదియు ననుకొని యింతవఱకు నొక్క బ్రాహ్మణులుమాత్రమే యితరవృత్తులయందుఁ బ్రవేశింపక పరద్రవ్యమువలననే జీవనము చేయుచుండిరి కాని యిప్పుడిప్పుడు పనిపాటులు చేసికొని జీవించెడి యితరజాతులవారు సహితము పలువురు యోగ్యమయినయితర వృత్తులను విడిచి సకలానర్థములకు మూలమును హేయాస్పదమునైన భిక్షుకవ్యాపారమునందుఁ బ్రవేశించి జనులను పీడించుచు జీవనము చేయ మొదలుపెట్టుచున్నారు క్రమక్రమముగా నిట్టివారిసంఖ్య పెరుగుచు ప్రజలకు మిక్కిలి బాధాకరమగుచున్నది బ్రాహ్మణులలోనియాచకులు కొందఱుపిల్లవానియుపనయనమని, పిల్లదానివివాహమని, యజ్ఞములు చేసెదమని, సత్రములు సమారాధనలు చేసెదమని, పితృకార్యములని, దొంగవేషములు వేసి ధనార్జనము చేయునట్లే, ఇతరజాతులలోని యాచకులును తమకు భార్య పోయి[illegible],

బిడ్డలు పోయినా రని, దొంగలు కొట్టినా రని, మూగవార మని, పలు విధముల మాయవేషములు వేసి కోటవిద్యలును కూటికొఱకే యను నట్లు ధర్మార్జనము చేయలేక పోయినను పూటపూటకయినను సంపాదించుకొనుచు లేములు జనులను మోసము చేయఁగలిగినందుకు సంతోషించు చున్నారు ఇట్టివా రంతకంతకు దేశమంతటను వ్యాపించి, యెల్లవారికి పీడఁ గలిగించుచు ముష్టికివచ్చి యప్పు డెవ్వరును లేకపోయిన యెడల వాకిట నున్నచిన్నవస్తువులను దొంగిలించు చున్నారు, దొరతనమువారు సంబంధము కలుగఁ జేసికొని యారోగ్యదృఢగాత్రులు యాచనకు వెడలినయెడల శిక్షకుఁ బాత్రులు కాఁగల రని శాసనము నొకదానిని చేసి యిట్టివారివలనిబాధను నివారించుట యుక్తముగాఁ గనుపట్టు చున్నది, పాటుపడు శక్తియు నిష్టమును గలవారికయి కర్మశాలలు స్థాపించి, వీరలచేత నుపయుక్తములగు పనులను చేయించి వారికి జీవనోపాధి గలిగించుప్రయత్నములు చేయుటయు మనలోని ధనికులకు కర్తవ్యమై యున్నది. మనవారు పలువురు తాము చేసెడి యిట్టిదానధర్మములవలనఁ దమకుఁ బుణ్యము లభించు నని భ్రమపడుచున్నారుగాని యది యంతయు నిష్ఫలము దృఢశరీరులకును వృథాస్తోత్రములు చేయువారికిని ధనదానము చేయుచున్నందున వారు స్వకాయకష్టపడి జీవించుట మానివేసి, అబద్ధములాడుట మొదలయిన దుర్వృత్తులవలననే బ్రతుకుచున్నారు. ఇట్టివారి దుర్వృత్తికి పయిరీతి దానమే కారణ మగుటవలన, అట్టిదానమువలన పాపము సహితము వచ్చునని చెప్పవచ్చును. ఇట్టిదానములు చేయుటకయి కొందరు మహానుభావులు ఋణములు చేసి సంతర్పణము లని పేరు పెట్టి నూరుల కన్నదానములు చేయుచున్నారు. ఋణములు తీర్ప శక్తిలేక యిట్టిదానములు చేయువారు పట్టపగలు దారులు కొట్టు

దొంగలవంటివారేకాని యంతకంటె నెక్కువ పుణ్యాత్ములుకారు. ఈప్రకారముగానే మాసాశనమునకయినను గతిలేనివారుసహితము వివాహాదులయందు భూరిసంభావన యని వందలకొలది రూప్యములు వెచ్చించి యింటనున్న కంచమును ముంతయు నమ్ముకొని యప్పులం బడి చెడిపోవుచున్నారు మనవారిలో నింతకన్నను విపరీతమయిన దానమును చేయువా రొకతెగవా రున్నారు వారు దరిద్రులు మొదలగువారు తిండికి లేక తమగృహములకువచ్చి వేడికొనినను వారి నోట గంజినీరయిన బోయక, చీమలపుట్టలను వెదకుకొనుచు వెళ్లి యందు నూకలు పోయుచుందురు, వ్యాధిగ్రస్తులు మొఱలు వెట్టు చున్నను వారికి పట్టెడుపథ్యపుమెతుకులు పెట్టక గరుడపక్షి మొదలగువానిక మాంసఖండముల నెగరవేయుచుందురు ఇట్టివారివిషయమునయి యింకొకసారి ముచ్చటింతము

---

## ద్విజులలోని గొప్ప దురాచారము [1880 వ సం॥ ఏప్రిల్ నెల]

మనము దిద్దుకొనవలసిన దురాచారములు పెక్కులున్నను, వాని యన్నిటిలోను మిక్కిలి ఘోరమయినదియు మానుషస్వభావమునకు బొత్తిగా తగనిదియు నన్యులును మనలను జూచి పరిహసింపం దగినదియు నైన గొప్ప దురాచార మొకటి ద్విజాతులలో ముఖ్యముగా బ్రాహ్మణులలో నెలకొని యున్నది. జాతివలనను మతము వలనను కలిగెడు ప్రయోజన మాపద వచ్చినప్పు డొకరికొకరు తోడుపడుట తప్ప వేఱేదియులేదు, ఆపదలలో నెల్లను మరణమునకు మించినయాపద మఱియొకటిలేదు అటువంటి మహావిపత్తి సంభవించి నప్పుడే సంఘము మొదవనిడంతెకాని మతముకాని యుండుటకన్న

బొత్తిగా లేకపోవుట యెంతయు నుత్తమము సంపద యున్నప్పుడు మొతులకుఁ జేరు కాకులవలె మూఁగి పెక్కు మిషలచేత ద్రవ్యాపహరణముచేయుచు, ఆపద వచ్చినప్పుడు దూరముగా తొలఁగెడు జవదమూపడు లయినమహాత్ములతో నిండియుండెడి దండుగమతి మోదుకుఁ కాల్పనా?

తెన్నఁగా నున్నంతకాలమును చుట్టునుజేరి విందు లారగించెడు బంధువులును శుభాశుభకార్యములయందు దక్షిణలని పేరుచెప్పి ధనమును కొల్లగొనుమతెమువారును, ఒకరియింట నెవ్వరు కయిన నసాధ్యరోగము వచ్చి జవితాశ నిరాశ చేసికొన్నప్పు డెవరును తలుచుగా రారు, రోగికి ప్రాణము పోయిన దన్నవర్తమానము తెలిసినతోడనే బంధువులు మొగము చాటువేయుదురు, ఆవటకు దగ్గఱనున్నవారును రోగిని భూశయనము చేసినతోడనే మెల్లఁగా నావలకు జాఱుదురు, ప్రాణము పోయిన లెరువాతి వర్తమానము పంపినను రాక కొందఱు చుట్టములు లోపలినుండయు లోపలినుండి కదలి రాక స్త్రీలచేతను పిల్లలచేతను ఇంటలే రనిపించెదరు. ఇట్లుగాకకొంత దయగలిగి దగ్గఱ నున్నవారును రాతిము రుద్రభూమికి శవమును తరలించుటలో తా మేమియు పనిచేయక, భారవాహులనిమిత్త మప్పుడూరి వెంట వర్తమానములు పంపుదురు దయాశూన్యు లయి బ్రాహ్మణవేషధారు లయియుండు నాకిరాతులువచ్చి లేశ మయినను కనికరము లేక శవమును మోవినందున కయి తమకు నాలుగు రూపాయలు చాలవనియు పదిరూపాయలు కావలెననియు బేరము లాడుటకుమొదలుపెట్టి, బీదవాండ్రవద్ద నయినను తలకొకటి రెండు రూపాయల నయినను పుచ్చుకొనక శవము నక్కడనుండికదలింపరు. మహాపత్సమయమునం దిట్టి కిరాతకృత్యము జరుగుచుండఁగా

చూచుచు తాము సంబంధమును కలుగఁజేసికొనక యూరకుండుట కులమువారి కెల్ల నవమానకరముగాదా? బ్రతికి యున్నంతకాలమును గౌరవముతోఁ జూచుకొనెడివారి దేహములను ప్రాణములు పోయిన తోడనే సకలదుర్గుణదురాచారములకును లోనయ్యెడివాహకాధముల కొప్పగించి యపవిత్రము గావించుట న్యాయమా? ఒకరియాపద కొకరక్కఱకువచ్చి పరస్పరసాహాయ్యమువలనసుఖపడుచు పెంపు చెందుటతగదా? క్రైస్తవులుఁ గాని మహమ్మదీయులుఁ గాని యొక్క బీదవాఁడుమృతుఁడయినను మతమువారందఱును తోడవెళ్లి వానిని భూస్థాపనము చేయువఱకు నుండి యావత్కార్యములను దోడుపడు చున్నారే! మొదట మనకట్టిబుద్ధి పుట్టకపోయినను తోడివారిని చూచి యైన నేర్చుకొనరాదా? దురభిమానముచేత మనవారు శవముతోకూడ వెళ్లుట యెంతయవమానకర మని తలఁచుచున్నారో, వారు శవము తోవెళ్లి సాయముచేయకపోవుట యెంతయవమానకర మని యెంచు కొనుచున్నారు. ఎక్కడివారిమాటో మనకేల? మనలో శైవులు తమ మతస్థులలోనొక్కఁడు పోయినయెడల అందఱునువచ్చి రెండవమత మువారినాశవముమీఁద చేయియైన వేయనీయక సమస్తవిధముల తోడుపడుచున్నారే వారినిజూచి యైన మనమేల బుద్ధితెచ్చుకొని వారి సద్గుణముల నవలంబింపరాదు?

ఈవిషయమైనదురాచారము శైవేతరమతములలో నెల్లను గొంతవఱకున్నను, అందఱిలోను స్మార్తమతస్థులలో మిక్కిలియెక్కు వగా నున్నది. ఆస్మార్తులలోను పల్లెలలోకన్న పట్టణములయందు బొత్తిగా హద్దు మీఱియున్నది, ఏమికోపమునకో కానికోమటులలో కూడ నీప్రాంతములయం దీదురాచార మంతకంతకు ప్రబలుచున్నది. కాఁబట్టి యిది మిక్కిలి ముదిరి యసాధ్యము కాకమునుపే మనవా

మాని వేసి యూరపు దేశములో నేయఁబడిన వస్త్రములనే కొను చున్నారు ఈప్రకారముగా మన దేశమునుండి ప్రతిసంవత్సరమును బట్టలక్రింద కర్చుపడు కోట్లకొలఁదిసొమ్ము పర దేశమునకు వెళ్ళు చున్నది, అందుచేత మన దేశము క్రమక్రమముగా ధనహీన మయిన దయి దరిద్రదశను పొందుటకుఁ గారణ మగుచున్నది. మన దేశము లోనే బట్టలను నేయుయంత్రములు స్థాపింపఁబడుపక్షమున, ఆసొ మ్మంతయు మన దేశములోనే నిలిచి యుండునుగదా? ఇప్పుడు మంచెస్టరునగరమునుండి వచ్చెడుబట్టలు ధూమనౌకలమీఁదనే మన దేశమునకు రావలసి యున్నందున, అక్కడివర్తకులు పుచ్చుకొను లాభము గాక యోడకేవుక్రింద విస్తారముసొమ్ము చెల్లుబడియగును ఈ దేశములోనే యంత్రసాహాయ్యమున బట్టలను నేసెడుపక్షమున, ఓడకూలి మొదలగునవి యక్కర లేకపోవుటచే నిక్కడివారికి బట్టలు మిక్కిలి తక్కువ వెలకే దొరకు ననుటకు లేశమైనను సందేహ ముండదు, ఈ దేశములోనే యంత్రములు పెట్టుటవలన యంత్రములు స్థాపించినవారికిని విశేషధనలాభము కలుగును, ఇప్పుడు పనిలేక బాధ పడు వేలకొలఁది కూలివాండ్రకును జీవనాధారము కలుగును ఇట్టి వ్యాపారమువలన మన దేశములో లాభముకలుగునాయనిసంశయింప బనిలేదు. కొంతకాలముక్రిందట బొంబాయినగరమున తాపిదాసు వర్జుదాసు మొదలగువారు పెట్టిన నేతయంత్రమువలన 1879 వ సంవత్సరములోకడపటిఆఱునెలలలోనువచ్చినలాభము రు 5579 లు. ఆసంవత్సరములో నంతయు వచ్చిన మొత్తులాభము రు 94221 లు. విరివిగా వర్తకము సాగించినట్టయిన కాలక్రమమున లాభముమఱింత యెక్కువ కావచ్చును అయినను ఇటువంటివ్యాపారము ద్రవ్యసాధ్య మయినదనియు, విస్తారముసొమ్ము వెచ్చుటకుఁ దగినవారు మన దేశ

ములో విస్తారముగా లేరనియు, మనవారు చెప్పుదురు. సొమ్మంతయు నొక్కఁడు తెచ్చుటకష్టమే యయినను, పలువురు సంఘములుగాఁజేరి భాగమునకు వందరూపాయలో రెండువందలరూపాయలో యేర్పఱుచుకొన్నపక్షమున నెవ్వరికిని కష్టముగా నుండదు, లాభమును విశేషముగా నుండును అయినను ఇట్టిపనికి ఐకమత్యము ముఖ్యముగా కావలసి యుండును. ఐకమత్యము కలిగిననో నన్నిపనులును సులభముగా సాధింపఁబడును ఇప్పుడు మనదేశములో చదువుకొన్నవారి సంఖ్య నానాఁటికి వృద్ధియగుచున్నది ఈవఱకు చదువుకొన్నవారందఱును తాము రాజకీయోద్యోగములయందే ప్రవేశింపవలయునని యొకపిచ్చియభిప్రాయమును పెట్టుకొని యున్నారు చదువుకొన్నవారెక్కువయినందున, ఇప్పుడే పలువురుద్యోగములు దొరకక పరీక్షలిచ్చి మెప్పు వడసినవారుసహితము జీతబత్తెములు లేకుండ రాజకీయకార్యస్థానములయందు ముందెప్పుడో పని యగునను నాశచేత వెట్టిపని చేసి కడపట కొందఱు విఫలమనోరథు లగుచున్నారు చదువుకొన్నవారుద్యోగములే కావలెనను పిచ్చను వదలివేసి యితరవ్యాపారములయందుఁ బ్రవేశింపవలసినయావశ్యకము తెలిసికోవలసినసమయ మిప్పుడు వచ్చినది కాఁబట్టి యింగ్లీషువిద్యాభ్యాసము చేసినవారు పలువు రిట్టియుపయుక్తము లయినపనులయందుఁ బ్రవేశించి దేశమునకు క్షేమము కలుగఁజేయఁ బ్రయత్నింతురని నమ్ముచున్నాము. మొట్టమొదట వేయుయంత్రములు స్థాపింపఁబడి పని జరుగుచున్న పిమ్మట, కాగితములు చేయుయంత్రములును కత్తులు మొదలయిన యినుపసామానులను గాజుసామానులను జేయుయంత్రములునుకూడ స్థాపింపఁబడవచ్చును. ప్రతిసంవత్సరమును లక్షలకొలఁది ధనమును వ్యాజ్యములక్రింద పాడుచేయు మన జమీన్దారులు మొదలగువారు

తమధనమును దేశమునకు క్షేమకరము లయిన యిట్టియంత్రస్థాపనాదులయందు వినియోగింపఁ జూతురని కోరుచున్నాము.

---

## కన్యాశుల్కము. [1880 వ సం॥ మెయి నెల]

అష్టవిధ వివాహములలోను బ్రాహ్మదైవార్ష ప్రాజాపత్యములు నాలుగుమాత్రమే బ్రాహ్మణుల కాచరణీయము లయినట్లు మన ధర్మశాస్త్రములు సహస్రముఖముల ఘోషించుచున్నవి. అయినను మనవారికి శాస్త్రమునందు ప్రమాణబుద్ధి లేకపోవుటచేతనో మఱియేమి కాలకర్మదోషముచేతనో బ్రాహ్మణులలో పలువురు తమకు విహితము లయియున్న వివాహముల నన్నిటిని త్రోసి కేవలాసురకృత్యమును నింద్యమును అయినమాంసవిక్రయమునకు లోఁబడుచున్నారు లోకములో మాంసవిక్రయము చేయువారు సహితము మనుష్యేతరజంతువుల మాంసము నే విక్రయింతురుగాని యీదేశమునందలి బ్రాహ్మణవేషధారు లయియున్న ఘోరరాక్షసులవలె నరమాంసవిక్రయమును జేయుట కొడంబడరు ఇది కేవల నరమాంసవిక్రయమే కాదు, తమకడుపునఁ బుట్టినబిడ్డలనే నిష్కారుణు లయియమ్ముకొనుట మాంసవిక్రయమును జేయువారు జంతువును జంపి దానిమాంసమును అమ్ముకొందురు, మరణమువలన నిమిషములో ఆజంతువుయొక్క బాధ నివారణ మగును ఈనరమాంసవిక్రయమున కొడిగట్టకొను క్రూరులో తమబిడ్డలమాంసము బ్రదికియుండఁగానే యమ్ముకొందురు, అందువలన నాకన్నియలు యావజ్జీవమును మితిమీఱిన బాధ ననుభవింపవలసినవా రగుచున్నారు. సమస్తనీచకార్యములకును బ్రాహ్మణులే లోఁబడుచుండుటవలనను, వార )న

ముచేసినవారిని జాతిబహిష్కృతులనుగాఁ జేయకపోవుటవలనను, ఈ కన్యావిక్రియము చేయుదురాచారము బ్రాహ్మణులలో నంతకంతకు బ్రబలుచున్నది కన్యాశుల్కముగొని చేసెడి యీవివాహ మసుర వివాహమని ధర్మశాస్త్రములు పిలుచుట న్యాయమే ఇట్టి యాసురవివాహములు వైశ్యులలోను శూద్రులలోను జరుగువచ్చునని కొన్నిధర్మశాస్త్రము లంగీకరించుచున్నవి అయినను స్మృతులలో నెల్ల నగ్రగణ్యమైన మనుస్మృతి

శ్లో. ఆదదీత నశూద్రోపి శుల్కం దుహితరం దదత్
శుల్కంహి గృహ్ణన్ కురుతే చ్ఛన్నం దుహితృవిక్రయమ్.

అని శూద్రుఁ డయినను కన్యాశుల్కము పుచ్చుకొనఁగూడదనియు, శుల్కమును పుచ్చుకొనుట పుత్రికావిక్రయమనియు స్పష్టముగాఁ జెప్పుచున్నది.

శ్లో. క్రియక్రీతాతు యానారీ నసాపత్న్యభిధీయతే
నసాదైవేచ పిత్ర్యేచ దాసీం తాం కశ్యపోబ్రవీత్

అని సొమ్మిచ్చి చేసికొన్నస్త్రీ పత్ని కాదనియు, దైవపితృకర్మలయం దాస్త్రీ పనికిరా దనియు, ఆమె దాసివంటిదనియు కశ్యపుఁడు చెప్పుచున్నాడు. ఈయాచారము ఘోర మగుటను దని తెలిసికొని వైశ్యులును శూద్రులును ఆసురవివాహమును మానుకొన్నను, సిగ్గులేక యగ్రవర్ణమువార మని చెప్పుకొని బ్రాహ్మణులు పాపమునకు భయపడక సకలదోషాకర మయినట్టియు నశాస్త్రీయ మయినట్టియు నిపిశాచకృత్యమును నిరాఘాటముగా జరపుచున్నారు. ఈదురాచారము బ్రాహ్మణులలోనే నెలకొనియుండుట బ్రాహ్మణజాతి కంతకును అవమానకరముగా నున్నది. బ్రాహ్మణు లీహేయకార్యమును నివారింప యత్నింపకుండుట చూడఁగా, వారికి పుణ్యపాపవివేచనము

విపరీతముగా మారిపోయినట్లు కనబడుచున్నది జ్ఞానము కలుగుటకయి స్త్రీలకు విద్యచెప్పించుచున్న "హరిహరీ" యని పిడుగువంటి దుర్వార్తను విన్నట్లు చెవులు మూసికొనుచున్నారు, డబ్బుపుచ్చుకొని పిల్లలను ముసలివాండ్రకు కచ్చి వారి గొంతుకలను కోయుచుండగా చూచి యానందించుచున్నారు ఇంక నేమిచెప్పవలసి యున్నది! తల్లిదండ్రులాశాపిశాచపీడితులయి తమకన్నకూతులను వారికితాతలుగానో ముత్తాతలుగానో యుండదగినవృద్ధవిగ్రహములకు వివాహమిషమున బలియిచ్చుచున్నారు, ఒకవేళ నట్టివారు వృద్ధులుగా నుండకపోయినను, ధనమునిచ్చి వివాహము చేసుకొనువారుసాధారణముగా మందబుద్ధులుగా నుండెదరుగనుక అంగహీనులో జడులో నిర్భాగ్యులో యగుచున్నారు కన్యాశుల్కమువలన నట్టికన్యలకు క్షేమసౌఖ్యములు చెడుటయేగాక, ధనికు లయిన ముసలివాండ్రు ధనమిచ్చి రెండుమూడుసారులు వివాహము లాడుచుండుటవలన పడుచువాండ్రే పలువురు వివాహములుగాక యావజ్జీవము బ్రహ్మచారులుగా నుండవలసినవారుగాన వ్యభిచరించువారుగాను అగుచున్నారు ఇట్టియాసుర వివాహమువలన వధూవరులకుం గలిగెడు నష్టములు చెప్పంబూనిన కొన్నచో లెక్కకు మిక్కిలిగా నున్నవి వానినన్నిటిని దెలిసికొని కులమువారట్టియక్రమముల నివర్తిచేయుటకుం బూనుకొనియెడల దొరతనమువారు సంబంధము కలుగంజేసికొని కన్యనిచ్చి సొమ్ము పుచ్చుకొనువారుదండనార్హులగుదురని శాసనము పుట్టించుట సముచిత కార్యమని తలంచుచున్నాము.

హిందూమహాజనులయు పేక. [1880 వ సం॥ జూన్ నెల.]



పూర్వకాలమునందు హిందూదేశము నీతియందును పాపభీతియందును నెంతయుత్కృష్టదశయందుండెనో యిప్పుడంతనికృష్టదశయందున్నది పూర్వము జాతిమతభేదము లన్నియు నన్యోన్యసాహాయ్యమునకు సాధనము లగుచుండెను, ఇప్పుడవియే పరస్పరద్వేషమునకును నైకమత్యాభావమునకు కారణము లగుచున్నవి. గొప్పయాపద వచ్చినప్పుడు జాతివారును మతమువారును వచ్చి సాహాయ్యము చేయవలసినదానికి మాఱుగా శవమును జూచిన స్నానము చేయవలసివచ్చునని యు మయిలయింటికిఁ బోఁగూడదనియు లేనిపోనికట్టుపాటులను కల్పించుకొని మరణమంతటి యాపద వచ్చినను దగ్గఱకు బోక సాధ్యమయినంతవఱకు దూరముగా తొలఁగుచున్నారు, పలువిధములయినమిషలమీఁద వట్టి యూపత్సమయములందు సహాతము దానములకని ధర్మములకని ధనమును లాగుచున్నారు. కాఁబట్టి యిప్పటిస్థితినిబట్టి చూడఁగా మతము శుభాశుభకార్యములయందు ధనాకర్షణమునకుమాత్రమే యుపయోగపడుచున్నది. క్రమక్రమముగా నిజమయినధర్మ మంతయు నశించి బాహ్యాడంభములును మోసములును ప్రబలుచున్నవి. అయోగ్యమయినపనిని జేయువారిని శిక్షించువారెవ్వరును గనఁబడరు, యోగ్యమయిన వయినను క్రొత్తపనులను జేయువారిని బెదరించుట కెల్లవారును బయలుదేఱుచున్నారు. పాపవృక్షమునకంతకును మూలమయినవ్యభిచారమిప్పుడు తప్పిదముగానే యెంచఁబడుచుండలేదు, పరదారగమనము చేయు పురుషునిగాని పరపురుషసంభోగమునకాశపడుస్త్రీనిగాని యాజ్ఞపెట్టువారెవ్వరును ముందుకయినను గనఁబడరు. పాపసంరక్ష

ణార్థమయి యన్యదేశ పారతక్షులను (బూాన్సను) దొంగిడునుకొను వారిని "పోఖరీ" లని పేరుపెట్టి జాతిబహిష్కృతులను జేసెద మని మూలమూలల నున్నవారుసహితము పైకవచ్చి భయపెట్టుచున్నారు. సమస్తవిషయములలోను ఇప్పుడీప్రాంతములయందుండువారి ప్రవర్తన మీప్రకారముగానే యున్నను, వ్యభిచారవిషయమునందు మఱింతపాడుగా నున్నందున నీనారి యీవిషయమై యించుక ప్రస్తావించు చున్నాము. దుష్కార్యములలో నెల్లను వ్యభిచారమే ఘోరతమమైనదని చూపుటకు పెక్కునిదర్శనము లక్కఱ యుండవు. తక్కినదుష్కర్మము లన్నిటకని ఇహపరలోకములయందు రాజదండనమును దైవదండనమునుమాత్రమే యున్నవి, ఈవ్యభిచారదోషమునకో పూర్వోక్తము లయిన రెండుదండనములుమాత్రమే కాక సుఖవ్యాధిరూప మయినమూడవశిక్ష యుండ కలిగి యున్నది తక్కిన దోషములలో చేసికొన్నవారే దానిఫలము ననుభవింతురు, ఈదోషమునందు వారిబిడ్డలు మొదలగువారుకూడ దానిఫలము ననుభవింపవలసినవా రగుచున్నారు.

జగత్తున ప్రజాభివృద్ధి యగుటకును పరస్పర ప్రేమానుబంధములు గలిగి కుటుంబములుగా నేర్పడి యొకరిసాధ్యత నొకరికిబలపడి యన్యోన్యసహాయమును సౌఖ్యమును నతిశయించుటకును వివాహమనుపావనతమ మయినసంబంధ మొకటి మనుష్యజాతి కేర్పఱుపబడినది. వివాహ మనఁగా ధర్మార్థకామములయందు వధూవరులన్యోన్యసహాయకారులుగా నుండి యావజ్జీవము నొకరి నొకరు అతిక్రమించి తిరుగకుండ నుండుటకయి పలుప్రమాణములను జేసి యేర్పఱచుకొన్నయొడంబడికయే కాని వట్టివేడుక కాదు వివాహానుబంధమునుబట్టి భార్యాభర్తలు తమజీవితకాలమునందంతటను నొక్క

దేహముగా నుండి యితరజనసంసర్గము లేక ధర్మమార్గమున వర్తించుటకు బద్ధు లగుచున్నారు. సహపాఠుల మైత్రి ప్రాణమిత్రుల మైత్రికన్న నధిక మయినదిగా నుండవలసినది. కాబట్టి వ్యభిచరించి యొకరివిషయమునొకరు ద్రోహము చేసినచో వారు మిత్రద్రోహము చేసినవారకంటెను నధికపాపులును కృతఘ్నులును నగుచున్నారు. అట్టివారిని జాతిబహిష్కృతులనుగా జేసియో సభలకు పిలువక యగౌరవము కలుగజేసియో శిక్షించుట కులమువారికి విధిగానున్నది. అట్టిశిక్ష యేమియు నీవఱకు జరుగకపోవుచుండుటచేత సంసారులయిన స్త్రీపురుషులే హద్దు లేక విచ్చలవిడి పెచ్చు పెరిగి స్వేచ్ఛగా వ్యభిచరించుచు నగౌరవమునకు పాత్రులు గాకుండ నున్నారు. ధన మున్నవారి కట్టి పాడుపని చేయుటచే గౌరవముకూడ కలుగుచున్నది. కొంతకాలము క్రిందట మనపట్టణములో వేశ్యల నుంచుకొన్నవారే ఘను లని పేరొందుచుండుటయు, న్యాయవాది (ప్లీడరు) యుద్యోగము గల వాఁడు వేశ్య నుంచుకొనక శోభించ కుండుటయు పలువు రెఱిఁగి యున్నారు. దైవానుగ్రహముచేత నట్టివా రిప్పుడు పలువురు నశించి నారు, వేశ్యలును మునుపటియున్నంతదశలు పోఁగొట్టుకొని క్షీణదశకు వచ్చుచున్నారు. అయినను సిగ్గుమాలిన మట్టిప్రముఖులు కొందఱు నిశ్శంకముగా పెద్దమనుష్యుల మని పలువురలో తల యెత్తుకొని తిరు గుచునే యున్నారు, గాడిదకుపూసినగంధమువలె వారికిఁ గలవిద్యయు నిరర్థక మగుచున్నది. తమపనులు విడిచి వేశ్యలపాదసేవ చేయుచు మాన్యములు తాకట్టుపెట్టుకొని యేలాగునో యెక్కడకుఁ బోయిన నక్కడికెల్లను దేశసంచారము చేయుపుణ్యపురుషులను మనము కన్ను లార చూచుచున్నాము. నెలకు నలువదేసిరూపాయలజీతము లిచ్చి యుంచుకొని వందలకొలఁదిరూప్యముల వెచ్చించి క్రొత్తగా కన్నెఱిక

ములు చేయ యత్నించుమహానుభావులు నిత్యమును మనకన్నుల యెదురనే పెద్దమనుష్యులవలె తిరుగుచున్నారు వేశ్యలతోనైనఁ దృప్తినొందక విశేషధనమును వ్యయపఱిచి పొరుగువారలభార్యలను తమవలలోఁ బడవైచుకొని సిగ్గు లేక తగుదు మని తిరుగు నరపశువులనైనను మనగౌరవము లేమియు చేయఁజాలక యుపేక్షతోఁ జూచుచున్నవి. పరభార్య నాశించి వెళ్ళి చైత్రమాసాంతముననే నైశాకపూజను పొందిన సాహెబురాముని నెవ్వ రేమి చేయఁగలిగిరి? ఈవిషయమున భర్త యభియోగము (ఫిర్యాదు) తెచ్చినఁగాని రాజశాసన మేమియు చేయఁజాలదు. రచ్చకెక్కినఁ దమకే యవమానమని యభిమానవంతు లయినభర్తలు మనస్సుననే ఖేదము నొందుచు నూరకుండుచున్నారు, మోటువాండ్రు కొందఱు చావునకు తెగించి జారిణు లయినభార్యలకు విటులను పొడిచివేయుచున్నారు, భర్తలు జారు లయినచో యోగ్యురాండ్రయినభార్యలు మనస్సునందే దుఃఖించుచున్నారు, కొందఱు నూతులలోనో గోతులలోనో పడి ప్రాణహత్యలు చేసికొనుచున్నారు, మహాప్రతివ్రతలని చెప్పనొప్పు పలువురుస్త్రీలు భర్త ప్రవర్తించునట్లు వర్తించెడిస్త్రీయే ప్రతివ్రత యనునీతిని మనస్సున నుంచుకొని భర్తయొక్కతె నుంచుకొన్న భార్య నలుగుర నుంచుకొనుచు గౌరవము గాంచుచున్నారు. మతములోఁ దగినశిక్ష లేకపోవుటవలన వ్యభిచార మెక్కువయయి యేవీధిని జూచినను జారిణులసంఖ్య యెక్కువ యగుచున్నది ఈపట్టణమునందు సంసారములు విడిచి లేచివచ్చి బహిరంగముగా వ్యభిచరించువారు ముగ్గురో నలుగురో యుండనివీధి లేదు అట్టివారగౌరవమునకు పాత్రురాండ్రు కాక నలుగురియిండ్లలోను నిరాటంకముగా తిరుగుచున్నారు, పెద్దశాస్త్రులుసహితము మాట్లివారి చేతిహస్తోదకములను

గ్రహించుచున్నారు. ఓహిందూసహోదరులారా! ఇట్టిఘోరపాతకములు నిత్యమును మీకన్నులముందరనే జరుగుచుండఁగా శక్తులయి యుండియు వారించుటకు ప్రయత్నము చేయక మీ రెంతకాల ముపేక్షించెదరు! మనలో నిట్టియకార్యకరణము జరుగుచుండుట మీ కండ్లకును తలవంపులుగా నుండలేదా? మీ రంగములను కట్టుచేసికొని మతసభలు చేయుచు నిట్టిదుర్మార్గులను దుర్మార్గురాండ్రను జాతినుండి బహిష్కారము చేసి తగినప్రాయశ్చిత్తము చేసినఁగాని వారికీదుర్నీతి యణఁగి పోదా? బొత్తిగా చెడిపోకమునుపే యింతటనైన మేలుకొని యుక్తకాలమున తగినయుపాయము వేయుబుద్ధి మనవారికి పుట్టించుట కయి యీశ్వరుని ప్రార్థించుచు నిప్పటికి దీనితో విరమించుచున్నాము.

---

## త్రాగుఁబోతుతనము [1880 వ సం॥ జూన్ నెల]

ఈయింగ్లీషుప్రభుత్వము వచ్చినతరువాత మనదేశము బహు విషయములలో బాగుపడుచున్నను కొన్నివిషయములలో నంతకంతకు చెడిపోవుచున్నది. పూర్వమీదేశము స్వదేశరాజులపాలనములో నున్నప్పుడు తక్కినయంశములయం దెట్టిదశలో నుండినను, మద్యపానాది దుష్కర్మనివారణమునందు మిక్కిలి కట్టుదిట్టములు కలదిగా నుండెననుటకు లేశముగాని సందేహము లేదు. తొల్లింటి మనఋషులు సురాపానము పంచమహాపాతకములలో నొకదానినిగా పరిగణించి నోరిచాపలమున నెవ్వరయిన నట్టిపాడుపనికి లోఁబడిరేని వారిని రాజదండనమునకు పాత్రులనుగాఁ జేయుచుండిరి. అందుచేత మాలమాదిగలు మొదలయిన నీచజాతులయం దెక్కడనో త్రాగుబోతు

తనము శరణము నొంది యుండెనే కాని యుత్తమజాతులవారిలో సురాపాన మన్నమాట కలలోను వినఁబడకుండెను. ఎప్పటిమాటలో మనము విచారింపవలసినపని లేదు మనము బుద్ధి యెఱిఁగినతరువాతనే పల్లెలకంటె నాగరికతయందు వాసిగాంచిన యీపట్టణమునందూరిబయల నెక్కడనో రెండుమూడు కల్లుమ్రగుడిసె లుండెడివి, అక్కడ నైనను దేశముఁ జేయఁబడిన యొకరీతి సారాయమును కల్లును విక్రయింపఁబడుచుండెను అప్పుడు జను లన్యదేశపుసారాయముల పేరె యెఱుఁగరు. అప్పుడు త్రాగెడివా రల్పజాతులవారిలో సహితము మిక్కిలి తక్కువసంఖ్య గలవారుగానే యుండిరిగనుక, ఆయున్న రెండుమూడుదుకాణములవారి కయినను వచ్చెడిలాభము తిన్నఁగా తిండి కయినను సరిపోక యుండెను. ఈక్రైస్తవప్రభుత్వము వారిచల్లదనముచేత జనులలో సురాపానమునందలి యభిరుచి కొంత వృద్ధి పొందినతరువాత, యూరపుదేశపుసారాయముల నమ్ముదుకాణమొక్కటి యూరి కుత్తరదిక్కున వెలసి మెల్లఁగా తల యెత్తసాగెను. లోకములో దుష్కార్యములు ప్రబలుట కెంతో కాలము పట్టదుగనుక, ఆరంభదశలో నాక్రొత్తసారాయములను గొనువారీపట్టణమున నుండుయూరోపియను లొక్కరే యైనను శీఘ్రకాలములోనే యానూతనాసవముయొక్క కీర్తి స్వదేశీయులలో సహితము వ్యాపించి మనవారు పూర్వాచారమును మీఱుటలో నెప్పుడును వెనుకంజె వేయువారే యైనను భూమిమీఁదనే స్వర్గసుఖమును గల్పించి యానందింపఁ జేయునీనూతనాచరణములకు మాత్రము ముందడుగిడిరి అయినను పదిసంవత్సరములక్రిందటివఱకు నీపట్టణములో నొక్కదుకాణమునకంటె నెక్కువ యుండవలసిన యావశ్యకము లేకయే పోయెను. కడచిన పదిసంవత్సరములలోను మధుశా

పొందినయున్నతదశ యిట్టిదనివర్ణింపశక్యముకాదు. సురాసారవిక్రయ
మువలన లాభము వచ్చుచున్న దన్నసంగతి కర్ణగోచరము కాఁగానే
యొకక్రైస్తవుఁడు మఱియొకసారాదుకాణము నుంచెను అటుతరు
వాత వారినిజూచి వారు యిరవుసారాయముల నమ్మెడిదుకాణము
లను పట్టణమునందంతటను నిండియుండునట్లు చేసిరి ఇప్పు డెవ్వ
రయినను శ్రమచేసి యొక్కసారి బజారువీధి నుండి నడచినచో
సారాదుకాణములను పదింటికంటె నెక్కువగాఁ జూడగలరు ఇఁక
నున్న కల్లుదుకాణములకును స్వదేశపు సారాదుకాణములకును
లెక్కయే లేదు ఈవరుసను జూచినఁ గొంత కాలమునకీపట్టణములో
ప్రజలసంఖ్యకంటె సారాదుకాణముల సంఖ్యయే యధికము కావ
చ్చును ఇప్పటికే యీపట్టణస్థులు త్రాగి పాఱవేసిన సారాసీసాలను గుట్ట
వేసిన నో పంచుపర్వతశిఖరమునకంటెఁ గొన్నియడుగు లెత్తుగానే
యుండవచ్చును. ఇప్పుడు పల్లెలలోనివారుసహితము జాతిసారాయము
లనే త్రాగుచున్నారు బ్రాహ్మణులలో దేవతలపేరు చెప్పి పూర్వ
మొక్కశాక్తేయులుమాత్రమే త్రాగుచుండిరికాని యిప్పుడు మన
వారికి ద్రాక్షాసవాదులు గంగ గౌతమి మొదలగు పావననదీజలము
వలెనైనవి సీసాలకొలఁది త్రాగి వెళ్ళినవీధుల నెల్లను పరిమళింపఁ
జేయుమహానుభావులు గౌరవనీయులుగానే యెంచఁబడుచున్నారు.
ఇట్లు జాతిమతవివేచనములేక దేహములు మఱచి మహానందరస
మగ్నులయి యింతమందిజనులు సేవించువివిధనామవిరాజితానవ
దేవతయందుఁ గలమహాత్మ్యమును గొంతవిచారింతము. అది తన్ను
సేవించువారికి జ్ఞానేంద్రియములును కర్మేంద్రియములును వశ్య
ములు కాకుండునట్లు చేయును, కాళ్ళకు తగాలును పడుచు నడుచు
విచిత్రగమనమును నేర్పును, కన్నులకు కెంపులకాంతి ననుగ్రహించి

వింతగా గ్రుడ్లు త్రిప్పనట్లు నేర్చును, ఘ్రాణేంద్రియమునకు కంపు కొట్టెడిమురికినీటికాలువలోఁబడినను దుర్వాసన కొట్టకుండఁజేయును, జిహ్వాకు జ్ఞానోపదేశముచేసి దుర్భాష లన్న నెగ్గులేకుండఁ జేయును, దేహమునంతను తనయధీనము గావించుకొని జనులందఱును నవ్వఁ జెడియాటలాడించును, ఆత్మకు విరక్తిని కలిగించి తానయుంటఁ గల సొత్తును తుదకు భార్యాపుత్త్రులనుసహితము విడుచునట్లు చేయును పానమోహితుల కింతవంటిమేళ్ళు మఱియెన్నియైనను గలుగును. శీతల దేశములయందువలెఁ గొంతయైన మన దేశమునందు త్రాగవలసిన యావశ్యకము లేదు, ఆంగ్లేయదేశమునందుసహితము బొత్తిగా త్రాగని నివారకులు గలరు వారు కించిన్మాత్రమును నష్టముకలుగకపోవుట యేకాక వారు చిరకాలబ్రతుకుగనూడ నున్నారు ఇప్పుడు హూణదేశమున మంత్రివర్గములఁ జేరినబ్రైటుదొరవారు మొదలగు వారు బొత్తిగా త్రాగనివారే త్రాగుటను మాన్పించుట కయి యూరపు దేశమున పలుసంఘము లేర్పడి యున్నవి, వాని శాఖలు కొన్ని యీ దేశమునందును గలవు సమస్తవ్యాపారములకును కుదురయిన యీ దురాచారమును మాన్పవలెనని వారేల ప్రయత్నింపరో తెలియకున్నది మొట్టమొదట కొందఱు దీని నౌషధ మనియు తరువాత వీర్యశక్తిని వృద్ధిఁబఱచు ననియు మనఃపుష్టికి నారోగ్యప్రద మనియు మిషలు పెట్టి కష్టపడి యభ్యసించి క్రమముగా నలవాటు చేసికొనుచున్నారు. పానమూర్ఖులు పదుగురు త్రాగుచుండియు నితరుల కాదుర్వృత్తిని మానఁజాల కున్నారు రెండు మూడు సంవత్సరముల క్రిందటనే యీపట్టణమునందు త్రాగుటచేత దేహమునందు పడకపుట్టి మంటి కొనుగుపోయి నడిపయస్సునందే యొకప్రౌఢయువకుఁడు మృతినొం దఁగా మీరందఱును జూచి యుండలేదే? ఇక్కడనే కొంతకాలము

క్రిందట నొకకోర్టుగుమస్తా త్రాగుట కయి రూపాయకు నాలుగణాల వంతున వడ్డి యిచ్చి వచ్చినజీతము నప్పుడే ఋణప్రదాతల కిచ్చివేసి యింటికి పోవుచుండఁగా మనము చూచియుండలేదా? త్రాగుఁబోతు కుటుంబమువా రన్నవస్త్రాదులకు లేక బాధ పడుదురు, ఒకవేళతిండికి కొఱఁత లేక యున్నను వారు పొందుమనస్తాప మింతంత యని చెప్ప నలవి గాదు, బిడ్డలకు యుక్తకాలమున విద్య లేకపోవును, ఇప్పుడు ప్రపంచమున జరగెడినేరములందు సగముపాలు త్రాగుటవలననే కలుగును డబ్బు లేనప్పుడు త్రాగ మరగినవాఁ డెన్నిదుశ్చేష్టలకు లోఁబడఁడు? మనవారు త్రాగుబోతుతనమును మాన్పించుట కయి యిచ్చుట నొకసమాజము నేర్పఱుపవలయునని కోరుచు నిప్పటి కింతటితో విరమించు చున్నాము.

---

## దేశాభిమానము. [1880 వ సం॥ జూలై నెల.]

ఈహిందూదేశీయులలో దేశాభిమానము బొత్తిగా లేక యున్నది జాతిపట్టుదలచేతను, మతద్వేషములచేతను పూర్వకాలము నుండియు జనులలో పలుభాగము లేర్పడి యైకమత్యము నశించి దేశీయులలో పరస్పరాభిమాన ముండవలయు నన్నమాట యైనను స్మరణకు రాకయుండెను. ఇప్పుడిప్పుడు హూణవిద్యాభ్యాసము చేసి నాగరికాగ్రగణ్యు లగుచున్నవారిలోను కొందఱియందుమాత్రమే నిజమైనదేశాభిమానము పొడచూపుచున్నదిగాని, అందఱియందును జూపట్టకున్నది. నాగరికు లయి యున్నవారికసహితము పూర్వము మనదేశములో నున్నది దురాచార మయినను సదాచార మయినను దానిని నిలువఁబెట్టుట కయి ప్రయత్నించుటయే దేశాభిమాన మను

విపరీతాభిప్రాయము కలిగియున్నది. అందుచేతనే యట్టివారు దేశము యొక్క క్షేమమునకయి యెవ్వరైన నించుక పూర్వాచారవిరుద్ధ మయిన యాచరణమును దప్పక యత్నముచేయుచో దానికి విఘాతమును గలిగించి యట్లుచేయుటయే తమకు ప్రశస్తావహమని కొని సంతోషించుచున్నారు. నిజమయిన దేశాభిమానము గలవా రెల్లప్పుడును జనసామాన్యముయొక్క క్షేమలాభములనే చింతించుచు నిది పూర్వము మనదేశమున నున్నదా లేదా యనువిచారమును దూరముచేసి యిది మనదేశమునకు క్షేమకరమా నష్టకరమా యని యాలోచించి నష్టకరమయినదని యేర్పడినయెడల పూర్వమున్న దానినైనను మాన్పుటకును లాభకరమయినదని తేలినపక్షమున క్రొత్తదానినైనను వెలయించుటకును పాటుపడవలయును, వాస్తవ ముగా దేశాభిమానము గలవారు జనులయందతి యభివృద్ధియందును శ్రద్ధ యుంచవలయును, తాము చేరియున్న జాతివారియొక్కయు మతమువారియొక్కయు నభివృద్ధినిమాత్రమే కోరుచు తక్కినవారి నడుగం ద్రొక్కుట కయి యెంతమాత్రమును బ్రయత్నింపరాదు వారిప్రయత్నమంతయు దేశమునకు సాధ్యమయినంతమందికి సాధ్య మయినంతయధికసౌఖ్యమును గలిగించుటకై యుండవలెను. కాబట్టి మనవారెల్లరును స్వప్రయోజనపరత్వములు వదలిపెట్టి హిందువులమయినందున మనమీదం బడిన యీదేశమునకుం జేయవలసిన కార్యభారమును దెలిసికొని దానిని నిర్వహించుటకు వలయు సాధనముల సంపాదించుటకును సంపాదించిన సాధనకలాప ముతో పూనిక గలిగి కార్యమును యథాశక్తిని జేయుచుండుటకును పూనుకొందురని నమ్ముచున్నాను మన మిప్పుడు ముఖ్యముగా నిర్వహింపవలసిన కార్యమును గూర్చి యిచ్చట నించుక ముచ్చ

టించుట యనావశ్యకము నేరదు గనుక, తెలిసినవారికి స్మరణకు దెచ్చుటయు తెలియనివారికి బోధించుటయు మా కర్తవ్యములే యగుటచేతను, ఆవిషయమయి యింతమట్టుకు వ్రాయుచున్నాము. పూర్వ కాలమునందించుమించుగా నన్ని దేశములలోను బలవంతులు బల హీనులను ధనికులు బీదలను ప్రబలనీయక యణచివేయుట సహజ కృత్యముగా నుండెను. నాగరికత హెచ్చినకొలఁదిని యిప్పుడు బహు దేశములయందు సాధారణ జనుల స్వాతంత్ర్యములు చక్కఁగా కాపాడఁబడుచు వచ్చుటచేత వారిస్థితియు బాగుపడుచున్నది. దేశమును మంచిదశకు తీసుకొనివచ్చి జనములలో ప్రఖ్యాతి కెక్కుడు దేశములలో నొకదానిని చేయవలెనన్నచో మొట్టమొదట సామాన్యజనులయొక్క స్థితిని బాగుచేయుటకుఁ బ్రయత్నపడ వలయును. మనపూర్వులు స్వార్థమును బట్టుకొని తమలో కొన్ని వర్ణములవారు మాత్రమే యత్యున్నతదశయం దుండవలయు ననియు మిగిలినవర్ణములవారు నికృష్టదశయం దుండవలయుననియు, స్వప్ర యోజనపరులయి శాసనములను కల్పించి క్రమముగా దేశమును క్షీణదశకు తెచ్చి జనులలోని యైకమత్యమునకు భంగము కలిగించి మనదేశము నన్యాక్రాంత మగునట్లు చేసి తాము చెడిపోయిరి. పుణ్య వశముచేత హిందూదేశ మిప్పుడు న్యాయైకావలంబు లగుహూణ ప్రభుత్వమువారి పాలనమునకు లోఁబడి యున్నందున, వారు పూను కొని జనసామాన్యముయొక్క క్షేమమును విచారించుచు దేశమును మంచిదశకు దెచ్చుచున్నారు. జనులస్థితిని బాగుచేయుట కయి ముందుగా వారియం దున్నమూఢత్వము వదలునట్లు చేయవలయును. మూఢత్వము వదలుటకు విద్యతప్ప వేఱుసాధనము లేదుగనుక సమస్త జాతులవారిలోను విద్య వృద్ధిపొందునట్లు చేయవలయును జనులంద

లును విద్యావంతులయి లేని వారికి తమకృత్యములు తెలిసి మూర్ఖపు పట్టును విడిచి సత్కార్యాచరణమునకు ముందడుగిడుచు ప్రభుభక్తి కలవారయి యుందురు, ఇతరులు చేయు మోసములకు లోబడక జాగ్రత్త గలిగి యుందురు, పరస్పరైకమత్యము గలిగి దేశాభివృద్ధి విషయమయి పాటుపడుదురు, మూఢభక్తిని వదలి యీశ్వరుని విషయమయి యథార్థజ్ఞానము గలవారయి యొక్క దేవుని నారాధించుచు నందఱు నొక్క కుటుంబములోనివారివలె నగుదురు. పూర్వమున మనదేశములో బ్రాహ్మణులు మొదలగువారు కొందఱు మాత్రమే చదువుకొన్నవారయి యుండుటచేతను, సాధారణముగా జనులందఱును మూఢశిరోమణులయి యుండుటచేతను మోసములు లంచములు మొదలయినవి విశేష మాయినవి. ఇప్పుడు మనదొరతనమువారు కాపులనిమిత్తమయి పల్లెలయందు పాఠశాల లుంచినను, మనలోని చదువుకొన్నవారు వాని నంతగా బ్రోత్సాహపఱుపక పోవుటచేత వానివలనఁ గలుగవలిసినంత ప్రయోజనము కలుగకున్నది కొందఱుమహాత్ములు శూద్రులు చదువుకొన్న ఘోరనరకములో పడుదురని పుస్తకములలో వ్రాసిపెట్టుటచేతను, మూర్ఖులయినవారామాటనే నమ్ముకొని తమకు చదువు కూడ దనునభిప్రాయము గలవా రగుటచేతను తమ బాలురను పాఠశాలకుఁ బంపకున్నారు. కాబట్టి వారి యీదుర్భ్రమమును నివారించుటకయి దేశాభివృద్ధిని గోరు మనలోని చదువుకొన్నవారు పూనుకొనియెడల, దొరతనము వారిప్రయత్నము శీఘ్రకాలములో సఫలము కానేరదు.

రెండవది జనులకు మతవిషయ మయినజ్ఞానమును కలుగఁ జేయవలయును. వారు గురువుల మని వేషములు వేసికొని మోసము చేసి ధనాపహరణము చేయువారి మోసములకు లోబడ కుండు

న్నీగా, మన మతవిషయ మైయునచిన్నగ్రంథములను సులభశైలిని దేశభాషలతోఁ బ్రకటించి వానిని చదువున్నట్లు చేయవలయును అట్టి పుస్తకములలో మూఢభక్తి ముదురునట్టిసంగతులను వ్రాయక, యుక్తియుక్తముగా భగవత్స్వరూపమును, ఆయనగుణములను, ఆయన దివ్యమహిమలను, ఆయనయెడల మన ముంచవలసినభక్తి శ్రద్ధలక్రమమును, జనులలో నన్యోన్యప్రేమయును నైకమత్యమును గలిగియుండుట భగవన్మత మగుటయు, పరలోకసౌఖ్యమునకు నీతి మార్గము తప్ప నుఱియొకదారి లేకపోవుటయు, మొదలగునసంగతు లను మనసునకు నాటువిధమున వ్రాయవలయును

సాధారణజనుల యభివృద్ధికయి మనము చేయవలసినపను లనేకము లున్నను వారిలో విద్యాభివృద్ధిని జేసినమేని తక్కినవన్నియు తమంతటనే నివారణము కాఁగలవు మనవారిలో మూఢులును తెలిసినవారునుగూడ కొన్ని విషయములలో సమానులుగానే యగ పడుచున్నారు మనవారు సాధారణముగా తమశక్తికిమించినవ్యయ మును జేయుచున్నారు ముఖ్యముగా తమయింట నొకవివాహము తటస్థించినపుడు దేహము తెలియక ఋణములుచేసి వందలకొలఁది ధనమును వ్యర్థముగా వ్యయము చేయుచున్నారు. అదేమన్నఁదాము చేయఁబోయెడుసంతోషకార్యములలో నెల్ల నదియే గొప్పది గనుక ధన మప్పుడు వ్యయముచేయక పోయినయెడల మఱియెప్పుడు వ్యయము చేయవలె నని యడుగుదురు వివాహము శుభకార్యము లలో నెల్ల మే లగునదగుట వాస్తవమే యయినను, అంతధనమును వృథావ్యయముచేసిననేకాని సంతోషజనకము కాకపోదు. వేడుకకు విలువలేదుగనుక, వారు వారు స్వశక్త్యానుసారముగానే సొమ్ము వెచ్చ పెట్టవలయును వివాహములలో భూరిదక్షిణలక్రిందను సంతర్పణముల

క్రిందను తమ కున్న సొమ్మంతయు పాడు చేసికొని ఋణములు చేసియు మాన్యముల నమ్ముకొని జోగు లయినవారి నెందఱినో మనము చూచుచున్నాము అట్టివధూవరులును తరువాత దారిద్ర్యము ననుభవించుచు బహుకష్టములకు లోనగుచున్నారు. అంతధన మట్లు వ్యయపడకపోయినపక్షమున దానితో ఆదంపతులు యావజ్జీవమును సుఖజీవనము చేయవచ్చునుగదా ?

మూడవది మంచిస్థితియం దుండువారు సాధారణులను నీచముగా చూడక వారియెడల తగినంతగౌరవమును గనఁబఱుచు చుండవలెను. కొందఱు కొంచెము రాజ్యాధికార మొదవినమాత్రమున నెక్కన్నులు మీఁదికివచ్చి తక్కువ జాతులవారితోను దరిద్రులతోను మాటాడుటయే పరువుతక్కువ యనుకొని వారిని మృగములనుజూచునట్లు చూతురు అట్టిది అల్పవిద్యాగర్వమువలనఁ గలిగినదే కాఁబట్టి తిన్నఁగా చదువుకొన్నవా రట్టిస్వాతిశయమును పెట్టుకొనకుండి రేని వారిని జూచి యితరులు బుద్ధి తెచ్చుకొందురు ప్రతిదేశమునందును బీదవారును ధనవంతులును కొద్దివారును గొప్పవారును ఉండక తప్పదు గనుక, గౌరవతారతమ్యముసహిత ముండకతప్పదు. అయినను గొప్పవారు తక్కినవారిని బుద్ధిపూర్వకముగా లాఘవపఱుచుట మాత్రము న్యాయముకాదు మఱియు గొప్పయధికారమునం దున్నవారు తమక్రిందియుద్యోగస్థులు సాధారణులను బాధ పెట్టకుండునట్లును, ఘనుల కెట్లో నీచులకు నట్లే యన్నివిషయములయందును న్యాయము కలుగుచుండునట్లును చూచుచుండుట పరమధర్మము.

---

## విద్యాభ్యాసోద్దేశము. [1880 వ సం॥ జూలై నెల.]



విద్య నేర్చుకొనుటవలనఁ గలుగవలసినఫల మెల్లను ఐహిక లాభమేయని యీ దేశములో సాధారణముగా మహాజనులయభిప్రాయ మయియున్నది చదువులేక మూఢులయి యున్నవారికంటె చదువుకొని జ్ఞానవంతులయినవారి కనేకలాభములు కలిగియుండుటచేతను, చదువుకొన్నవా రెందును గౌరవముతో జీవనము చేయుటకు సమర్థులగుటచేతను, రాజకీయోద్యోగములన్నియు విద్యావంతులకే యియ్యబడుచుండుటచేతను, వారియభిప్రాయము కొంతవఱకు సరియయినదే యయినను విద్యయొక్క ముఖ్యోద్దేశముమాత్ర మెప్పుడును ఇహలోకమునందలియల్పలాభమును గూర్చినదిగా నుండఁగూడదు. విద్యవలన సంపాదించవలసిన లాభములు గణనాతీతము లున్నవి. వానిలో నెల్లను ముఖ్యములైనవిజ్ఞానాభివృద్ధిని జెందుట అందువలన యుక్తాయుక్తముల నెఱిగి సన్మార్గప్రవర్తనమును నేర్చుకొనుట, భగవంతునివిషయమయి యథార్థజ్ఞానమును సంపాదించి పరలోకసాధనమును జూచుకొనుట కాఁబట్టి విద్యవలన మనకిప్పుడు సాధారణముగా లభించుచుండెడి మనస్సంతోషముగాని, ప్రసంగములయందలి జయముగాని ధనలాభముగాని, లౌకికాధికారముగాని, గౌరవముగాని యంతగా ముఖ్యములయినవిగావు నిజముగా విద్యాభ్యాసము చేయువలెనను వారు జ్ఞానాభివృద్ధికొఱకే చదువుకొనవలయునుగాని యిప్పుడు చెప్పిన లాభములలోఁ గొన్నిటినిగాని యన్నిటినిగాని మనసునం దుంచుకొని వానికొఱకయినచో చదువఁగూడదు మనముఖ్యోద్దేశము మాత్రము జ్ఞానాభివృద్ధికొఱకే యయి యున్నయెడల, ఈపయిని జెప్పిన వన్నియు

మనప్రయత్న మక్కఱలేకయే వానియంతనె లభించును. సామాన్యముగా స్వదేశపారశాలలయందు పుస్తకమును జూచి చదువుటకు, వ్రాయుటకు, కొంతవఱకు లెక్కలు చేయుటకుమాత్రము నేర్పుదురు అక్కడ బాలురు చదివినదాని కర్థము చెప్పఁబడదు గనుక, అట్టిచదువువలన విశేషప్రయోజనము కలుగక కొన్నిలౌకికకార్యములకుమాత్రమది యుపయోగపడుచున్నది. తఱచుగా బడిచదువు చెప్పెడియుపాధ్యాయులకే యర్థజ్ఞాన ముండకపోవుట మనము చూచుచునే యున్నాము కాఁబట్టి వారు బాలురకర్థబోధ చేయుదు రని యెదురు చూచుట గ్రుడ్డివాఁడు తెలియనివారికి మార్గముచూపుదు రని నిరీక్షించుటయే కాని వేఱుకాదు. ఏమి కాలకర్మదోషముననో కాని మనదేశములో కొంతకాలమునుండి చదువు నేరని వారిచేతనే బాలురకు చదువు చెప్పింపఁ బూనెడివెఱ్ఱి ప్రబలుచున్నది పిల్లలకు విద్యనేర్పి వారిని వివేకులుగాఁజేయుభారమును పైని వేసికొనువాఁడెంతటిపండితుఁడై యుండవలెను? పూర్వకాలమునం దీదేశములో బాలురకు విద్యగఱపువారు పండితులే యయి యుండిరనుటకు లేశముగాని సందేహము లేదు. చదువు చెప్పువారు వహించెడుపంతులను నామము పండితశబ్దభవమే అయినను వారి కిప్పు డాపేరు నేతిబీరకాయవలె సార్థక మగుచున్నది నిరక్షరకుక్షు లుపాధ్యాయత్వమునకు పూనుకొనుటచేత క్రమక్రమముగా నట్టివారి కుండవలసిన గౌరవ మంతయు నడుగంటె, యిప్పుడు చదువులపంతులయుద్యోగమన్న మిక్కిలినీచ మయినదిగా నెంచబడుచు, ఆవ్యాపారమునందుఁ బ్రవేశించి చదువు చెప్పువా రెల్లనుతిరస్కారభావముతోఁ జూడఁబడుచున్నారు అందుచేతనే విద్వాంసు లెవ్వరును విద్య చెప్పువృత్తిని జీవనోపాయముగా నేర్పఱుచుకొన సాహసింపకున్నారు. మనవా రట్టి

లోపమును శీఘ్రకాలములోనే నివర్తింపఁ జేయుటకు బ్రయత్నింతురని నమ్ముచున్నాము

ఇప్పుడు దొరతనమువారిచే స్థాపింపఁబడిన పాఠశాలలయందు చదివెడివారెల్ల నర్థయుక్తముగానే నేర్పఁబడుచున్నను, అచ్చటసహితము కొన్నిలోపములు కానఁబడుచున్నవి. రాజకీయపాఠశాలలయందు తెలివిని వృద్ధిపఱుచుటకై యు విశేషశ్రద్ధ పుచ్చుకొనఁబడుచున్నదే కాని దేహదార్ఢ్యమును స్థిరపఱుచుటకును నీతివర్తనమును పెంపుచెందించుటకును లేశమైనను శ్రద్ధ పుచ్చుకొనఁబడుచుండలేదు. అందుచేత విద్యార్థులేలాగైనను బరీక్షలం గృతార్థతఁ జెందవలయునను నభిలాషతో నతికాయకష్టపడి రాత్రియుఁ బగలును జదివి దేహములు దుర్బలములు కావించుకొని చివరకు ఫలకాలము వచ్చునప్పటికే కొందఱు కాలధర్మము నొందుచున్నారు, కొందఱు తాము పొందిన విద్యాఫలమును చిరకాల మనుభవింపకయే యకాలమున లోకాంతరగతు లగుచున్నారు ఇట్టిదుర్దశను నివారింపవలెనన్నచో మనోబలాభ్యాసముతోఁగూడ ప్రతిదినమును దేహబలాభ్యాసమును సహితము చేయించుచు రావలెను ఇప్పుడిప్పుడు కొన్ని పాఠశాలలలో మాత్రము దేహారోగ్యప్రదములయిన యాటలు మొదలయినవి కొన్ని యభ్యాసము చేయింపఁబడుచున్నవి అట్టియాటలక్రింద వినియోగింపఁబడిన కాలమంతయు వ్యర్థముగా పోఁగొట్టఁబడుచున్నదని మనవారు పలువురు దురభిప్రాయమును గొనియున్నారు గాని. 'శరీరమాద్యంఖలు ధర్మసాధనం' మనుసంగతిని వారు గుర్తెఱిఁగి యుందు రేని యట్టియభిప్రాయమును విడిచిపెట్టుదురని విశ్వసించుచున్నాము.

దేహబల మంతగలిగియున్నను తెలివి యెంతగలిగియున్నను నీతి యొక్కటి లేకపోయెనేని లోకమున మనుష్యు డెందుకును బనికి

రాఁడు. మనము చదువుకొనెడు చదువులెల్లను మనప్రవర్తనమును సరిపఱుచుకొనుటకే కావలసియుండును విద్యవలన నట్టిప్రయోజనము కలుగక దుష్ప్రవర్తనమే వృద్ధి యగునేని, అట్టివిద్య లేకపోవుటయే మిక్కిలి శ్రేయోదాయకము కాఁబట్టి దొరతనమువారు పాఠశాలల యందు నీతివిద్యను పెంపు చెందించుటకయి సకలవిధముల ప్రయత్నములు చేయవలయును.

ఒకమనుష్యుని దుర్మార్గమునుండి మళ్ళించి సన్మార్గమునకు త్రిప్పునది భగవంతునియెడల ప్రీతియు పాపభీతియు తప్ప వేఱొక్కటి కానరాదు. అది కలిగించుటకయి మతబోధ యావశ్యకముగాఁ గావలసి యుండును. దొరతనమువారి మతము జనులమతమునకంటె భిన్నమయిన దగుటచేత రాజకీయపాఠశాలలయందు మతబోధ లేక పోవుట పయికి యుక్తముగానే కనఁబడునుగాని, యందువలన సాధారణముగా పాఠశాలలయందుఁ జదువుకొనుబాలురు నాస్తికు లయి పాపభయము లేక యకార్యకరణమునకు వెనుకతియక చెడిపోవుచున్నారు. ఈలోపమును నివారించుటకయి జనులమతపుస్తకములను బోధింపఁ బూనుకొన్నను, జనులయందు మతభేదము లనేకము లయినందున నదియు సరిపడదు. కాఁబట్టి ప్రత్యేకముగా నేమతము యొక్కయు సిద్ధాంతముల నుపదేశింపఁ బూనక సర్వమతములకును సామాన్య మయి యుండు స్వాభావికమతవిషయములను మాత్రము నేర్పవలయును

## సత్కార్యాచరణధైర్యము [1880 వ సం॥ ఆగష్టు నెల,]

చిరకాలాచరణమును బట్టియు కుత్సితగ్రంథపఠనశ్రవణములను బట్టియుఁ గొన్నివిషయములందు మంచిని చెడ్డగాను చెడ్డను మంచిగాను గ్రహించెడువిపరీతబుద్ధిమంతులు కొందఱున్నను, ఈకాలములో సద్గ్రంథపఠనాదులవలన సత్యాసత్యములను చక్కఁగా గ్రహించి యిం[illegible]చుగా ప్రతివిషయమునందును సత్య మయిన జ్ఞానముగలిగి తాము చేయవలసిన కృత్యముల స్వభావమును గౌరవమును గుర్తెఱిఁగినవారు పలువు రున్నారనుటకు సందేహము లేదు. కాని యట్టివారిలో రూఢిగా తమకు కర్తవ్య మని తెలిసినకార్యములను మూఢజనులకు వెఱవక నిశ్శంకముగా చేయ సాహసించువారు మాత్ర మెక్కడనో లక్షకొక్కరు మాత్రము కనఁబడుచున్నారు. తాము విద్యావంతు లయి యుక్తాయుక్తముల నెఱిఁగి మూర్ఖులకంటె నధికుల మనుకొనుచున్నందునకు ఫలము తమకు యుక్తమని తెలిసిన దాని ననుష్ఠించుటయేకాని మాటలయందు దేవతలవలెను కార్యములయందు రాక్షసులవలెను నుండుట కాదు. మూఢశిరోమణు లయి యుక్తాయుక్తముల గ్రహింపనేరని సామాన్యమానవు లెట్లు ప్రవర్తించినను నేకవిధముల క్షమింపఁదగి యుండునుగాని కర్తవ్యమును దెలిసియున్న ప్రాజ్ఞులమాత్రము తా మెఱిఁగియుండియుఁ జేయక విడిచిపెట్టిన ప్రతికార్యమునకును ధర్మస్వరూపుఁ డయిన యీశ్వరుని కుత్తరవాదులు కాక తప్పగు. కాఁబట్టి జ్ఞానవంతుఁ డయిన ప్రతిపురుషునకును తనకు న్యాయ మని తెలిసినప్రతికార్యమును లోకులకు వెఱచి యూరకుండక నిర్వహింప యావచ్ఛక్తిని వినియోగించి ప్రయత్నించుటయే ముఖ్యధర్మము, అట్లు నిర్వహింప సాహ

సిలమతముగనే నిజమైన వీరుసుము ఇట్టి సాహసము యువకులలోఁ జదువుకొన్నవారియందుసహితము మృగ్యముగానున్నందున దేశమున కంతగా క్షేమాభివృద్ధులు కలుగకున్నవి. తాము చేయఁబోవు కార్యము నిజముగా మంచిదగునని తెలిసియు దానిని జేయుటకుఁ దన కెంతమాత్రము నిష్టము లేకుండియు సత్కార్యాచరణమునందు సాహసము లేకపోవుటవలనఁ బరు లేమనుకొందురో యను భయమున దమయిష్టమునకు వ్యతిరిక్తము లయినపనులనే చేయుచుండువారిని ప్రతిదినమును మన మెందఱినో చూచుచున్నాము. మనలో జరుగుచుండెడు వివాహములయం దిచ్చుచుండు భూరిసంభావన యంతయు దుర్వ్యయ మనియు, అట్టివ్యయమును జేయుటకుఁ దాము నర్హులము కా మనియు నెఱిఁగినవా రయ్యును పలువురు జనులు తమ్ము మెలఁ చేసెద రనుభీతిచేతఁ దమకు న్యాయ మని తెలిసినదారిని ప్రవర్తించుటకు వెనుకతీయక యప్పులను జేసియు మాన్యములను విక్రయించియు భూదిదక్షిణలక్రింద తమశక్తికమించిన ధనమును వెచ్చపెట్టి పలుకష్టములకు లోనగుచున్నారు. సకలచరాచరాత్మక మయిన ప్రపంచమునంతను సృజించి కాపాడుచున్న యీశ్వరుఁ డొక్కఁడే యనియు, విగ్రహాదులను చిల్లర దైవతములను నారాధించుట వ్యర్థప్రయాస మనియు నెఱిఁగియున్నవా రయ్యును, చదువుకొన్నవారే మూఢశిరోమణులకు భయపడి రాళ్ళకును రప్పలకును మ్రొక్కుచు నిరర్థకము లయినకర్మలను జేయుచు వేలకొలఁది మానవులు చెడిపోవుచున్నారు. ఈప్రకారముగానే మనకును మన దేశమునకును, లాభకరము లయిన కార్యములని స్పష్టముగాఁ గనఁబడుచున్న సంఖ్యాతీతము లయిన కార్యముల గౌరవనీయతను దెలిసి యుండియు పామరులకు భయమొంది వాని నవలంబించుట మానివేసి స్వప్రయోజనపరు

లయిన మతాచార్యులచేఁ గల్పింపఁబడినట్టిగాని మూఢభక్తిచే నుత్పన్నము లయినట్టిగాని కొందఱి యజ్ఞానమువలన బ్రబలినట్టిగాని దురాచారముల ననుసరించుచుఁ దమకు వచ్చిన విద్యవలని ప్రయోజనమెంతమాత్రమును బొందక [illegible]సినవారే పాపురగ్రేస్యులయి లెక్కకెక్కుచుగా వాడఁగుచున్నారు మాకొంకలు విద్యావంతు లయ్యును మూర్ఖజనులకంటెను దమము మూఢభక్తి మొదలయినవానియందగ్రు లయి దురాచారపిశాచగ్రస్తు లయి చదువుకొన్నవానికంటె చాకలివాఁడు మేలన్న సామెతను యథార్థమని నిరూపించుచున్నారు. ఇట్టి మహానుభావులపాలను బడినట్టి విద్యయొక్క నుపకారము యొక్క గౌరవము కొంత చెడిపోవు చున్నది ఇట్టివారి వలన తాన దేశమున కెన్నటికిని క్షేమాభివృద్ధులు కలుగనేరవు, ఇట్టి వంటివారి వలన భూమికి భారమె మొదవుటతప్ప వేఱుప్రయోజనము కలుగనేరదు. తానురూఢిగా సత్యమని నమ్మియున్న దానిని మూఢులెవ్వ రేమనుకొన్నను లక్ష్యము చేయక యనుసరించుటకుఁ దగిన ధైర్యము లేకపోయెనేని చదువరులైన పురుషవేషధారులయాధిక్య మేమియుఁ గనఁబడదు నిజముగా నీతిమంతుఁడయినవాఁడు తన మనస్సాక్షి సన్మార్గ మనియు శుభదాయకమనియు దేనిని బోధించునో దానినే యనుసరించుచు, చాలిన దూషణోక్తులను బలుకుచుండలయు అవులకు చెవియియ్యక తనమనస్సాక్షి దేనిని దోషమూలమనియు దుర్మార్గ మనియు బోధించునో దానిని జనులు లక్షమంది యవలంబించియున్నను విడిచిపెట్టవలయును అప్పుడు మనము పడ్డప్రయాసమునకు సత్యైకస్వరూపుఁ డగు భగవంతుఁడు తగినఫలమును దయచేయక పోఁడు మనమనస్సాక్షి చెప్పునది యంతయు భగవంతునియాజ్ఞాస్వరూప మనుటకు లేశము గాని సందేహము లేదు. ప్రభువుల కెల్లను బ్రభువును శాశ్వతసుఖము

నిచ్చువాఁడు నయిన పరమాత్ముఁడు మనలను ప్రోత్సాహపఱిచి కాపాడుటకు సిద్ధమయియుండఁగా, ఈలోకములోని తుచ్ఛములయినసుఖముల కాశపడియు నల్పాధికారము గలదుష్టప్రభువులకు వెఱచియు పామరులమెప్పున కాశపడియు మన మేల సత్యమని తెలిసినదాని ననుసరింపక వెనుకతీయవలయును? ఓ ప్రాజ్ఞులారా! మన ప్రవర్తనమును దిద్దుకొనుటయే కాక మనకు సోదరతుల్యులయినజనులయొక్క స్థితినికూడ మంచిదశకుఁ దెచ్చుటకయి ప్రయత్నించుటకూడ విధి గనుక, మీరందఱును మీ విధాయకకృత్యమును తెలిసికొని, మూఢభక్తిని దేశమునుండి పాఱఁదోలుటకయి సకల ప్రయత్నములను జేయుచు, నిమిషభంగురములైన యిహలోకసుఖములనే యాశింపక సమస్తమునకును సర్వేశ్వరునే నమ్ముకొని యెన్ని కష్టములు వచ్చినను ఆయనయాజ్ఞను మాత్రము మీఱక ప్రవర్తింపుఁడు అట్లు ప్రవర్తించినపక్షమునఁ గడపట పరమాత్ముఁడు మనకు భూలోకసుఖములను మాత్రమే కాక మోక్ష సామ్రాజ్యమునుగూడ కొల్లపెట్టును. అందఱికిని సన్మార్గావలంబనమునందలిబుద్ధి పుట్టునుగాక!

---

## శవవహనసాహాయ్యము. [1880 వ సం॥ నవంబరు నెల.]

ఈలోకములో మనుష్యేతరజంతువులకుఁ బరస్పరసాహాయ్యమంతగా నక్కఱయుండదు వానికి కాపుర ముండుట కిండ్లు కట్టుకోవలసిన యావశ్యకము లేదు. భోజనమునిమిత్త మాహారపదార్థములు పచనము చేసికోవలసిన యావశ్యకము లేదు, ఇతరసాహాయ్యముచేత నే కావలసిన పని మఱియేదియు లేదు. మనుష్యస్థితి యటువంటిది కాదు.

మహారాజు మొదలుకొని మహాదరిద్రునివఱకు పరస్పరసాహాయ్యము లేక యొకదిన మయినను తిన్నఁగా జరగదు మనముభుజించెడు భోజనపదార్థములను పాకముచేయుటమాట యటుండఁగా, అవి మొట్టమొదట పండించుటకే పలువురసాయము లేక యనుకూలపడదు. ఈప్రకారముగానే మనము నివసించెడియిండ్లు నిర్మించుటకుఁగాని ధరించుకొనుబట్టలు నేయుటకుఁగాని మనకుఁ గావలసిన యేయితర పదార్థమును జేయుటకుఁగాని యన్యులసాహాయ్యము ముఖ్యముగాఁ గావలసియుండును మనము నాగరికతయందు వృద్ధిపొందినకొలఁదిని మన మితరులవలనఁ బొందవలసినతోడ్పాటును అధిక మగుచుండును. మనుష్యుఁడే కేవలపశుప్రాయుఁడయియుండి కందమూలాదుల వలననే జీవనము చేసెడి స్థితియందుసహితము, దుంపలు మొదలయిన వానిని దవ్వుకొనుటకయి యన్యోన్యసాహాయ్యమువలనఁ జేయఁబడెడు నొకయుపనిముట్లయిన నుండకతప్పవు. కాఁబట్టి చక్కఁగా విమర్శించి చూడఁగా మనుష్యు లన్యోన్యసాహాయ్యమువలననే చక్కఁగా జీవనముచేయుచు సుఖపడవలసిన జంతువులుగానుండ భగవంతుఁ డుద్దేశించినట్టు కరతలామలకముగా తెలియవచ్చుచున్నది మనము పరస్పరసాహాయ్యమును జేసికొనుచు సుఖపడవలయుట భగవదాజ్ఞానుసార మయిధర్మముగా నున్నది అట్లు అన్యోన్యసాహాయ్యము చేసికొనక స్వప్రయోజనపరులయి యుండుట మానుషస్వభావమునకుఁ దగనిదియు భగవదాజ్ఞోల్లంఘనము చేయుటయు నయియున్నది. అవసరము వచ్చినప్పుడే సాహాయ్య మావశ్యకముగాని యవసరము రానప్పు డావశ్యకము కాదు ముఖ్యముగాసాహాయ్యము చేయవలసిన యవశ్యకత యొకరి కాపద వచ్చినప్పుడు సంఘటించును కాఁబట్టి మనము తప్పక యాపదవచ్చినప్పుడితరులకు సాహాయ్యము

చేయుటవిధిగానున్నది అన్నియాపదలలోను మరణమును మించిన యాపద మఱియొకటి లేదు కాబట్టి యట్టియాపది వచ్చినప్పుడు సాహాయ్యము చేయుటకంటె ముఖ్యకర్తవ్యము మఱియొకటి యుండదు ఏదయిన నొక ఋణానుబంధముకలిగిననేగాని పరస్పరసాహాయ్యము చేసికొనకపోవుట మనుష్యులకు కొంచెము కూడ నైసర్గికము గనుక, మనవారు భార్యయని భర్తయని బంధువులని కులమువారని మతమువారని నిర్ణయమేర్పఱుచుట ప్రేమానుబంధమును బట్టి పరస్పరసాహాయ్యమును బొందుటకొఱకే యనుటకు లేశమును సందేహము లేదు ఈ ఋణానుబంధముననే వారి తరువాత బంధువులును వారి తరువాత కులమువారును వారిపిమ్మట మతమువారును అభిమానమునందు తారతమ్యము గలవారుగా నుందురు గనుక, ఎవ్వరికైన నొక యాపదవచ్చిన మొట్టమొదట కుటుంబములోనివారును పిమ్మట బంధువులు మొదలగువారును సాహాయ్యముచేయుట విధిగా నేర్పడుచున్నది. ఎవరయినను మరణముపొందినప్పుడా యాపద ముఖ్యమైనది గాక యాతని కుటుంబమునకు నివారదగినదియు నగును గనుక, అప్పుడు చేయవలసిన సాహాయ్యము మొట్టమొదట దగ్గఱబంధువులమీఁదను తరువాత దూరబంధువులమీఁదను అటుపిమ్మట కులమువారిమీఁదను కడపట మతమువారిమీఁదను పడుచున్నది దీనినంతయు నాలోచించియే మనధర్మశాస్త్రము శవవహనకృత్యమును మొదట సపిండులమీఁదను పిమ్మట సమానోదకులమీఁదను కడపట సవర్ణులమీఁదను పెట్టుచున్నది దీనిబట్టి విచారింపఁగా నెవ్వరియింటనైన మరణము సంభవించునప్పుడు బంధువులు మొదలయినవారు వెళ్ళి సర్వవిధములఁ దోడుపడి శవవహనాదికృత్యములను నిర్వహింపుట యనివార్యకార్యముగా నున్నది ఇట్లయ్యును మనవారికొందఱు తమవిధాయకకృత్యమును

మఱచి యిట్టిఘోర మయినయాపద సంభవించినప్పుడు బొత్తిగా సాహాయ్యమును జేయకయున్నారు ఈదినమున మఱియొకరిక వచ్చిన యాపదయే ఱేపటిదినము మనకును దటస్థించును. ఈ దినము మనము వెళ్ళి సాహాయ్యము చేయకపోవుటచే ఱేపటిదినము వారువచ్చి సాహాయ్యము చేయరు అందుచేత పరస్పర క్షేమమునకును ఐకమత్యమునకును భంగముకలిగి మనుష్యులు మానుషస్వభావమునకు విరుద్ధముగా నడచినవా రగుచున్నారు. కాఁబట్టి మనలో విప్రముఖ్యులందఱును ఇప్పుడు మనలో-ముఖ్యముగా బ్రాహ్మణులలో వాడుకగా వచ్చుచున్న యీదురాచారమును తొలఁగించుటకయి సాధ్యమయినంత ప్రయత్నము చేసి, అటువంటి సమయములయందు తాము ముందుగా వెళ్ళి సాహాయ్యముచేసి తమనడతవలన నితరులు నేర్చుకొనులాగునఁ జేసి, అప్పటికిని బుద్ధి తెచ్చుకొని యీకార్యమునందు తిన్నఁగా నడుచుకొనివారిని మతభ్రష్టప్రాయుల నుగనెంచి శిక్షించుచు, శక్తి వంచనలేక పాటుపడి మా కేర్పడియున్న మనుష్యులలోని యీకొఱఁతను నివారింపఁ బ్రార్థించుచున్నాను మఱియెప్పుడు వెళ్ళకపోయినను మరణము సంభవించినప్పుడు తప్పక వెళ్ళి మనమువారికందఱును సాహాయ్యము చేయుచుండుట క్రైస్తవులలోను మహమ్మదీయులలోను శ్లాఘనీయమగు మన యాచారముగానున్నది వారినిజూచియైన మనలో నున్న లోపములను దిద్దుకొనుట కేల ప్రయత్నింపరాదు ? మనలోని వైష్ణవులందును ఈగొప్ప యాచారము సాహాయ్యము చేసెడు శ్రేష్ఠ గుణము మెచ్చఁదగియున్నది ఆమతమువారిలో నెవ్వరైనను కాలము చేసినపక్షమున, వైష్ణవులన్నవా రెల్లరును ఇతరమతస్థుల శవము చెంతకయినను చేరనియ్యక సమస్తకార్యములకు నక్కఱకు వచ్చుచున్నారు. వారి సదాచారమును మన మవలంబింపరాదా ? అట్టి

సమయములయందు సాహాయ్యము చేయుట బంధువుల కవశ్యకర్తవ్య మయినను, ఇతరులు చేయుట స్తోత్రార్హ మయినపని కాకపోదు. ఎవ్వఁడు తనకు విధాయకము కాకపోయినను లోకోపకారముగా నొక పనిని చేయుచున్నాఁడో వాఁడే లోకములో సత్పురుషశిఖామణి యని ఖ్యాతిఁబొంది దయాపరుఁడని ప్రఖ్యాతిగాంచును. అందుచేతనే,

శ్లో. అనాథం బ్రాహ్మణం ప్రేతం యే వహంతి ద్విజాతయః
పదేపదే యజ్ఞఫల మానుపూర్వ్యా ల్లభంతి తే
న తేషా మశుభం కించి త్పాపంవా శుభకర్మణాం
జలావగాహనా త్తేషాం సద్య శ్శౌచం విధీయతే''

అని పరాశరస్మృతి యనాథప్రేతమును వహించినవానికి ప్రతి పదమునందును యజ్ఞఫలము లభించుననియు, స్నానమాత్రముచేతనే వారికి శుద్ధి యగుననియుఁ జెప్పుచున్నది శవమును మోసినవాఁ డశుచిగా నుండి నక్షత్రదర్శన మైనతరువాతనే స్నానముచేసి భోజనము చేయవలయునని మనధర్మశాస్త్రములు శవమును మోచుట నీచకార్యమునుగా నెంచుచున్నవని కొందఱు భ్రమపొందుదురు. మనశాస్త్రముయొక్కయుద్దేశ మెన్నఁడును అట్టిదై యుండదు. సాధారణముగా సాంక్రామికరోగములు మొదలయిన వానివలన జనులు మృతులగుచుందురు గనుక, అట్టిశవములను ముట్టుకొన్న వారు స్నానము చేయవలయుననియు, లోపలికిరాక బయల శుద్ధ వాయువులోఁ జరింపవలయుననియుఁ జెప్పుట వాహకులయొక్కయు వారికుటుంబములయొక్కయు దేహారోగ్యము నపేక్షించియేగాని మఱి యొకహేతువుచేతఁగాదు అశుచిగా నుండవలయునని విధించుట మృతునివిషయమయి బంధువులతోడిపాటుగా వ్యసనాక్రాంతుఁడయి యుండి కనికరము గలవాఁడయి యుండునట్లు ప్రోత్సాహపఱుచుట

కయి యుండును. ఇట్లుశుచిగా నుండవలయు నన్నవిధి మనయొక్క మతము నందుమాత్ర మున్నదికాదు. క్రైస్తవులలో సహితము బంధువులుమాత్రమే కాక యెవ్వరయినను మృతిబొందినప్పుడట్టివారిమిత్రులు సహితము కొన్నిమాసములవఱకును విచారమును తెలియపఱుచు నల్లగుడ్డ కట్టుకొని యుందురు డబ్బు పుచ్చుకొని శవములను మోచువాఁడు సాధారణముగా కఠినచిత్తుఁడయి యుండును గనుక, అట్టివాని చిత్తమును కరఁగించి కరుణ పుట్టించుటకయి మనశాస్త్ర మట్టివాని కాశౌచమును హెచ్చుగా విధించుచున్నది అంతేకాని మనశాస్త్రము శవవహనము నిషిద్ధకార్యమునుగా నెంచున ట్లింతమాత్రమును నూహింప వలనుపడదు ఎవ్వరియింటనైనను మరణోపద్రవము సంభవించినప్పుడు వెళ్ళుటయు శవవాహనాది కార్యములయందు సాహాయ్యపడుటయు నిప్పటిస్థితినిబట్టి నీచకార్యముగా మొట్టమొదట గొప్పవార మనుకొను కొందఱికి గనబడవచ్చును. కాని నాలుగయిదుసారులు వెళ్ళినతరువాత నలవాటుపడి మంచిదని తోఁచి కాలక్రమమున నట్టిపని చేయుట మనకు విధియనికూడ తోఁచవచ్చును. ఒక్కపట్టణములోనివారు సాహసించి మొట్టమొదట నీ కార్యనిర్వాహమునకుఁ బూనుకొని కొంతవఱకు సాగించిరేని, క్రమక్రమముగా నితరపట్టణములలోనివారుకూడ మొదటివారు ప్రదర్శించినమార్గముననే యవలంబించి యీసత్కృత్యము నంతటను వెలయింపఁ జేయుదు రనుటకు సందేహము లేదు అందువలన జనులలో నైకమత్య మెక్కువయయి దేశమునకు విశేషక్షేమము కలుగవచ్చును. ఇట్టిపనికి మొట్టమొదట సాహసించినవారే లోకమునకు పరమోపకారము చేసినవారగుదురు. కాఁబట్టి యీపనికిఁ బూనుకొనుటలోను దానిని వ్యాపింపఁ జేయుటలోను మనపట్టణములోని

వారే మొదటివారుగా నుండ ప్రయత్నింతురని నమ్ముచున్నాము. ఇందువిషయమై యీపట్టణమునందలి ప్రముఖులందఱును సాధ్యమయినంతశీఘ్రముగా కొన్నిసభలు చేసి కొన్నిపాఠశాలల నేర్పఱుతురని కోరుచున్నాము. యీప్రయత్నమునకుఁ బరమదయాకరుఁడైనపరమేశ్వరుఁడు సహాయుఁడై యందఱిమనస్సులను ఈసత్కార్యనిర్వాహణమునం దాసక్తులై యుండునట్లు చేయునుగాక!

## స్త్రీవిద్య 2. [1880 వ సం॥ నవంబరు నెల ]

విద్యవలన వినయవివేకాదిసద్గుణములు గలుగు నన్నవిషయము ఎల్లవారలకుఁ దెలిసియున్నదే కదా? విద్య నేర్వనివారు మనుష్యులే కారని మన పెద్దలయభిప్రాయ మగుటచేత వారు "విద్యావిహీనః పశుః" అని వ్రాసియున్నారు. ఒక్కపురుషులకుమాత్రమే కాక స్త్రీలకుసహితము విద్య యావశ్యక మనుట, స్త్రీలకుకూడ వినయవివేకాదిసద్గుణములు కలుగవలయు నని కోరువారి కెల్లను గరతలామలకమైయుండును. పురుషుఁడు సమస్తశాస్త్రములను జదివినరసికశిరోమణియై యుండి భార్య పశుప్రాయురాలైన మూఢశిరోమణిగా నుండిన యెడల, వారిద్దఱకును మన స్సెట్లుకలియును? సౌఖ్య మెట్లుసంభవించును? ముందొకహయరత్నమును వెనుక నొకదున్నపోతునుగట్టిన బండి యట్లుగాక కుటుంబచక్ర మెట్లు చక్కఁగా నడచును? విద్యవలన స్త్రీలకును బెక్కుప్రయోజనములు గలవు. మొట్టమొదట విద్యవలనఁ దెలివి గలుగును. గృహకృత్యనిర్వాహణమునందును తెలివి ముఖ్యముగాఁ గావలసియే యుండునుగాన స్త్రీలు చదివినవారగుదురేని యింటిపనులను వారు మిక్కిలి పొదుపుగాను జాగ్ర

త్రితోను నిర్వహింపరు పెనిమిటి గలుగుచునే గాని యుక్తము, ఇది యయుక్తము. [illegible] సదా దుష్కార్యములనే చేయుచుండుటయు దుష్కార్యములను మానకుండుటయు సంభవించును. [illegible] గన్నులు లేక వైకుంఠ్యమును గలిగియుండరు. స్త్రీలు [illegible] బూర్వపు పుణ్యసంగల పరిశ్రమములను [illegible] వారికైతే నగుటకు పరియున్నపుడును. ఇప్పటి స్త్రీలు గొంది కూడ నొప్పక పరుల మీఁది [illegible] వృద్ధుల, ముఖ్యముగ ధనములను నిరువుకొనుచుండి [illegible] యిచ్చుకొనుట చేతఁ గాని కాలక్షేపము చేయుచుండు భర్త [illegible] బోవ దలఁచినప్పుడు గృహకృత్యములయందు రహస్యముగా భర్త యాలోచనను బొందిన చక్కఁగా నిర్వర్తింప సమర్థురాండ్రగుదురు. తమబిడ్డలకు విద్యాబుద్ధులను నేర్పి సచ్చరిత్రులను గలవారినిగాఁ జేయుటయే కాక వారు పాఠశాలయందు చదువుకొన్నదానిని పరీక్షించి శిక్షించుచుందురు. విద్యవలనఁ గలిగెడు యిట్టి ప్రయోజనములు స్త్రీలకును లెక్కకుమిక్కిలి యున్నవి యున్నను, ఇప్పటి మన వారుకొందఱు స్త్రీలకు విద్యగూడదనియు, వారు చదివినచో చెడిపోవుదురనియు, వారు చదివి యుద్యోగములు చేయఁబోయెదరా యనియు వాదమును చేయుట చూడ మిక్కిలి యాశ్చర్యకరముగా నున్నది. కొందఱు చదివిన స్త్రీలు చెడిపోయియు నుందురు, చదువును వారిదుశ్చేష్టలకు తోడుపడియు నుండవచ్చును. కాని వారు చెడిపోవుటకు విద్యమాత్రమెన్నడును కారణము కానేరదు. కూరలు తెఱుగవలసిన కత్తిపీటతోనే కానొకఁడు గొంతుకలు తెఱుగు లాగుననే, విద్యనుగూడ దుష్కార్యమునకు నుపయోగించ వచ్చును.

అట్లని సర్వశ్రేయములకును మూల మగు విద్య నుపేక్షింపవలయు నని గాని, మిక్కిలి యుపయుక్తమైన కత్రిపీలను చేయించుకొనరా దనిగాని నిశ్చయము చేసికోవచ్చునా? చేసికొనరాదు. విద్యలేకున్నను జీవనము చేయుటకు పెక్కుమార్గము లున్నవి కాబట్టి ఏవనోపాధినిమిత్తమే విద్య కావలయు ననుట బాలవాక్యమువంటిది కాని వేఱు కాదు. పూర్వకాలమునందు మన దేశములో స్త్రీవిద్య వ్యాపించి యున్న దనుటకు భోజరాజుప్రభుత్వకాలమునందును, కృష్ణదేవరాయలప్రభుత్వకాలమునందును స్త్రీలు చెప్పినశ్లోకములును పద్యములును చాలినంత నిదర్శనములుగా నున్నవి మొల్ల యనునామె రామాయణమును సహితము రచియించి యున్నది అంతియ కాక పూర్వకాలమునందు పురుషులవలెనే స్త్రీలును ఎల్లరచేతను గౌరవింపఁబడుచుండిరి సీత మొదలగువారు తమభర్తలతో సభలకువచ్చి సింహాసనముమీఁద కూర్చుండుట మొదలగుసంగతుల పెక్కింటి నిందుకు దృష్టాంతముగా జెప్పవచ్చును స్త్రీలు స్వతంత్రురాండ్రు కారన్నమాత్రమున వారు గౌరవింప నర్హురాండ్రు కారని యెంచుట కేవలము పొరపాటు స్త్రీలను పురుషులతో సమానముగా గౌరవించుచున్నంతకాలమును మన దేశ మెంతో యున్నతస్థితియందే యుండినది. అట్లు గౌరవించుట మాని, విద్య చెప్పించుట వదలివేసి, వారిని దాసీజనులవలెఁ జూడ మొదలు పెట్టినతరువాత నే మన దేశమున కిట్టి దౌర్భాగ్యదశ యారంభమయినది.

"శ్లో పితృభి ర్భ్రాతృభిశ్చైతాః పతిభి ర్దేవరై స్తథా
పూజ్యా భూషయితవ్యాశ్చ బహుకల్యాణ మీప్సుభిః"

అని మనుస్మృతియందును శుభమును గోరుజనకులును సోదరులును పెనిమిటియు మఱఁదులును స్త్రీలను గౌరవింపవలయు నని విధింపఁబడి యున్నది. స్త్రీలు తమపురుషుల కాలోచన [illegible]

యందు మంత్రులవంటివా రయి యుండవలయు నని స్మృతులు ఘోషించుచుండుటచేత వారియెడల గౌరవ ముంచి వారియాలోచనలను గణ్యతలోనికిఁ దెచ్చుట పురుషులవిధియని వేఱుగఁ జెప్పనక్కఱ యుండదు అయినను వారు విద్యావతు లయినంగాని మంచి యాలోచనము జెప్పుటకు శక్తురాండ్రు కారనుట తెల్లమే కనుక, వారు విద్యావతు లయినంగాని వారు మహోన్నతవిషయములయందు మంచియాలోచన చెప్పుటకుఁగాని హితబోధను జేయుటకుఁగాని తగినవారుగా నుండరు విద్యాగంధమే యెఱుఁగనిమూఢవనితలు చెప్పెడి యాలోచనయు నంతగా గౌరవింపఁదగినదిగా నుండదు మన దేశమునందు స్త్రీవిద్య నశింప మొదలుపెట్టినతోడనే వారియెడఁగలగౌరవమును క్షీణింప మొదలు పెట్టిన దని యూహింపఁదగియున్నది. మన స్మృతులు స్త్రీలను పూజ్యురాండ్రని బోధించుచుండఁగా, స్మృతికర్తల కన్నను బుద్ధిమంతుల మనుకొన్న పౌరాణికులును మఱికొందఱును స్త్రీలను నమ్మఁగూడ దనియు, వారు సహజముగా దుర్మార్గురాండ్రనియు, వారు గౌరవమునకుఁ దగనివా రనియు, మనసువచ్చినట్లెల్లను వ్రాసి యున్నారు. ఆపిచ్చివ్రాఁతల నేమియు పాటిగాఁబట్టక, మనవారు స్త్రీలకు మంచివిద్యను జెప్పించి వివేకవతురాండ్రనుగాఁ జేసి, పిమ్మట వారియాలోచనను సహితము తగినవిషయములం దంగీకరించి వారిని గౌరవించుచు మనపూర్వులు పొందియుండినమహోన్నతదశను మరల పొందుట కయి ప్రయత్నింతు రని మఱిమఱి కోరుచున్నాము

## సంఘ విద్యాభ్యాసము. [ 181 వ సం॥ ఒకవు నెల ]

జనసంఘమునందు విద్యాభివృద్ధి కలిగిననేకాని యెప్పుడును నే దేశమును మంచిదశయందున్నదని చెప్పవలనుగాదు. దేశములో నెవ్వరో కొందఱు విద్యాభ్యాసము చేసి తక్కినవారందఱును మూఢులుగానే యుండుటవలన దేశమునకు పలువిధములు [illegible] యుమంది మూఢులలో నొక్క [illegible] తమున, [illegible] వానిమాట యంతగాని గక యక్కను [illegible] మార్గమునే యవల [illegible] వారును, అట్టివారు పూర్వాచారమునకు విరుద్ధముగా [illegible] యను నొక్క [illegible] గలిగి [illegible] వల సన్నటో [illegible] వ్యక్తి మగుటచేనే [illegible] బాధలు సంభవించును [illegible] దాను లయినే యు [illegible] దాని దాస్యమునుండి [illegible] బ్రియు [illegible] యను భటునిచే [illegible] యాజ్ఞను జను [illegible] విద్యాబుద్ధులయందభివృద్ధి చెందవలయును [illegible] చెప్పుచున్ననేకాని జను లెప్పుడును [illegible] శక్తులు [illegible] యున్న [illegible] నాగరికత వారిని [illegible] సమిపించును [illegible] పొందోలు [illegible] విద్యయే యుపాయము. కాబట్టి దేశమును మంచి దశకుఁ దీసుకొనిరావలె నన్నచో [illegible] విద్యను వ్యాపింపఁజేసి

మూర్ఖత్వమును వదలించుటకు మొట్టమొదట ప్రయత్నింపవలయును దేశములో నెంత విద్యాభివృద్ధియైనను సకలజనులును పండితులే యగుట యెప్పటికిని సంభవింపదు సాధారణముగా యుక్తాయుక్తము లనుగ్రహించి తామున్నక్రమముగా ప్రవర్తించుటకును నభివృద్ధినొందఁ గోరుటకును దగినంత తెలివినిగలిగించువిద్య యుండినంజాలును, అంత పాటివిద్యను గ్రహించుటకునసహితము తీఱికలేనివారును సాధనములు లేనివారును కొందఱుండక తప్పదు కాఁబట్టి యందఱను విద్యావంతు లనుగాఁ జేయుట కెవ్వరికిని సాధ్యము కాదు జనులలో విశేష భాగమునకుఁ జదువు గఱపినంజాలును మనమందఱమును సాధ్యమైనంతమందికి సాధారణజనులలో విద్య నేర్పించుటకు ప్రయత్నము చేయవలయును. ఇట్టిప్రయత్నము లితర దేశములలో సులభముగా ఫలింపవచ్చినను, మన దేశములో సఫలములు కావించుటకు విశేషశ్రమపడవలయును. స్వప్రయోజనపరులైన మనపూర్వులు కొందఱు కొన్ని జాతులవారు విద్యాభ్యాసము చేయఁగూడదని విధించియున్నారు. చిరకాలమునుండి యాచారముగావచ్చుచుండుటవలనపూర్వులవాక్యమునందే మిక్కిలి విశ్వాసము కలవారయి జనులలోసహితము తాము చదువఁ గూడదనునమ్మకము కలవారును చదువవచ్చునా కూడదా యను సంశయముచేత బాధింపఁబడువారును పలువురున్నారు. కాఁబట్టి మనకు సామాన్యజనులవిద్యాభివృద్ధి కయి సాధనముల నాలోచించు టకుతోడుగా వారి మనసులలో నాటుకొనియున్న నమ్మకమును తొలఁగించుటకయి చేయవలసినప్రయత్నము మొదలె యధికముగా కావలసియుండును. జనులలో విద్యాభివృద్ధి చేయుటకయి దొర తనమువారిప్పుడు విశేషశ్రద్ధను పుచ్చుకొని బహు గ్రామముల యందు పాఠశాలలను స్థాపించుచున్నారు కాని జనులను దగ్గఱనుండి

ప్రోత్సాహపఱచి పిల్లలను పాఠశాలలకు పంపునట్లుచేయుట కయి విశేషశ్రద్ధను పుచ్చుకొనువారు లేక బహుస్థలములయందు పాఠశాలలు ప్రయోజనకరములుగా నుండను చుండ లేదు. జనులలోని తెలివిగలవారి తోడ్పాటులేక ప్రభుత్వమువా రేకార్యమునుగాని చక్కఁగా నిర్వహించుట శక్తులు కాఁజాలరు కాఁబట్టి యీవిద్యాభివృద్ధివిషయమునఁగూడ మనవారు విశేషప్రయత్నము చేయుట యావశ్యకము ఇప్పుడు మనలో బాలుర చదువుకొనుట కనుకూలములగుపుస్తకములు సహితము దేశభాషలయందు కావలసినన్ని లేవు. ఆయున్నవన్నియు నించుమించుగా శృంగారప్రబంధములును మూఢత్వమును వృద్ధిపఱుపఁ దగినపుస్తకములు నయియున్నందున, అవి నిష్ప్రయోజనకరములుగా లున్నవి కాఁబట్టి నీతిబోధకములగుపుస్తకములను, చరిత్రములను, ప్రకృతిశాస్త్రములను కృషిశాస్త్రాదులను, దేశభాషలలో సులభశైలిని వచనరూపమున వ్రాయించుట ముఖ్యకర్తవ్యము. ఇట్టిపని యొక్కనివలన నెఱవేఱఁ దగినదికాదు. పలువురు సంఘీభవించి చేయవలసి యుండును. మనలోనిధనికులును సంస్థానాధిపతులును పనిపూని యాయావిషయములనుగూర్చి పుస్తకములను వ్రాసినవారి కింతింతధనమును బహుమానముగా నిచ్చెదమని ప్రకటించి యాప్రకారముగా జరిగినచో, శీఘ్రకాలములోనే యుపయుక్త పుస్తకములు పెక్కులు పుట్టవచ్చును కాఁబట్టి ధనముగలవా రట్టిపనికిపూనుకొందురనియు, తక్కినవారు జనులనుప్రోత్సాహపఱచి బాలురను పాఠశాలకుఁ బంపునట్లు జేసి విద్యావ్యాపనము చేయఁ బూనుకొందు రనియు, తలఁచుచున్నాము.

---

## వైద్యులు [1881 వ సం॥ ఫిబ్రవరి నెల.]

ఈకాలమునందు మన దేశమందలి వైద్యులస్థితి యేప్రకారముగా నున్నదో యెల్లవారును నెఱింగియే యున్నారు. ఈశ్వరుఁడు మనకు జ్ఞాన దేహమును వలెనే పంచభూతవికార మయిన స్థూల దేహమును కూడ బ్రసాదించి, వాని నారోగ్యదశయం దుంచుకొన్నంత వఱకును సుఖము కలుగునట్లును, ఆరోగ్యదశ తప్పినమాత్రమున బాధ కలుగునట్లును, ఏర్పఱిచి యున్నాఁడు. కాఁబట్టి జ్ఞాన దేహమును పాపకార్యము లనెడి వ్యాధులచేత బాధింపఁబడకుండ కాపాడుకొనుచుండుట మన కెట్లు విధి యగునో యాప్రకారముగానే స్థూల దేహమునకు రోగము రాకుండునట్లు కాపాడుకొనుటయు మనకు ధర్మ మగును. అయినను లోకములో మన మెంత జాగ్రత్తగా నడచుకొనుచున్నను, కొన్నిసమయములయందు మనలను వ్యాధు లాశ్రయింపక తప్పవు ఆత్మ మనోవ్యాధిచేత బాధపడుచుండునప్పుడు హృదయతాపమును వారించుటకు జ్ఞానాధికు లయినగురువులసాహాయ్య మేప్రకారముగా కావలసి యుండునో యదేప్రకారముగా దేహములు రోగముచేత పీడింపఁబడుచుండునప్పుడు సమర్థు లయిన వైద్యులతోడుపాటును కావలసి యుండును గురువులు జ్ఞానబోధ చేసి హృత్తాపమును పోఁగొట్టవలయునట్లే వైద్యులు మహౌషధప్రయోగమును జేసి దేహ పరితాపమును పోఁగొట్టవలయును. ఆత్మబోధచేయఁబూనుకొనువాఁడు సమస్త నీతిశాస్త్ర వేత్తయు బ్రహ్మజ్ఞాన సంపన్నుఁడును నయిన మహానుభావుఁడు కావలసియున్నట్లే వైద్యముచేయఁబూనుకొనువాఁడును శరీర తత్త్వమును నౌషధ శాస్త్రమును దెలిసిన యనుభవశాలి యయి యుండవచ్చును వాఁడు చేయఁబూనెడు కార్యముయొక్క

గౌరవ స్వభావమును విచారింపఁగా, పూర్వోక్తము లయిన ఘనకార్యములలో దేనినిగాని చక్కఁగా నిర్వహింపఁగలవాఁడు తత్తదుచిత శాస్త్రములయందు సమర్థుఁడును బుద్ధిమంతుఁడును నయియుండుట యత్యావశ్యకము. అట్లున్నప్పుడు మాత్రమే నిజమయిన ఫలము కలుగును, అట్లుగాక వారెవ్వరైన నసమర్థు లయినను వారు చేయుపని నిష్ఫలమగుటయే గాక యనర్థావహముఁ గూడ నగును. పూర్వకాలమునందు మన దేశములో బహుసమర్థులయినవారే వైద్యులుగాను గురువులుగాను నిర్ణయించుకొనఁబడుచుండి రనుటకు లేశముగాని సందేహము లేదు. కాలక్రమమున మన దేశముయొక్క యౌన్నత్యము క్షీణింపసాగిన కొలఁదిని వైద్యుల స్థితియు గురువులదశయు క్రమక్రమముగా క్షీణదశకు వచ్చి యిప్పుడు మిక్కిలి హీనదశను పొందియున్నది. సాధారణముగా నిరక్షరకుక్షులు గురువు లగుచున్నారు, అందుచేత వారు శిష్యహృత్తాపహారు లగుటకు చేతఁగాక శిష్యవిత్తాపహారులుమాత్రమే యగుచున్నారు ఎక్కడను నేవృత్తికిని పనికిరానివారే బాలురకు విద్యోపదేశము చేయుటకు వీథిబడులను పెట్టుకొనుచున్నారు. ఆలాగుననే యెక్కడను నెందునకును బనికిరానివారే వైద్యమునకుఁ బూనుకొనుచున్నారు ఇట్లు చెప్పుటచేత మన యాచార్యులును వైద్యులును నందఱును నిట్టివారే యని మాయభిప్రాయము కాదు. సమర్థులయిన వారందందు కొందఱగపడుదురుగాని వారు మిక్కిలి యరుదుగా నున్నారు ఇంగ్లీషువారి ప్రభుత్వము మన దేశమున బలపడ నారంభించిన తోడనే యీరెండు లోపములను నివారించుటకయి వారు బహుస్థలములయందు పాఠశాలలను వైద్యశాలలను నేర్పఱిచి వానితో సంబంధించిన పనులను నిర్వహించుటకు సమర్థులైన వారిని నియమించి యున్నారు. ఎంతమంచి కార్యమునుగాని

పూర్వ మనుసరింపఁ బడుచున్న దానికి వ్యతిరిక్తముగా నున్నదానిని జను లొకపట్టున నవలంబింప సాహసింపరు, అందుచేతనే పూర్వ మింగ్లీషుపాఠశాలలు స్థాపింపఁబడినప్పు డెవ్వరో బుద్ధిమంతులు కొందఱుతప్ప తక్కినవారు బాలురను పాఠశాలలకుఁ బంపకుండిరి ఇప్పుడిప్పుడు విద్యాభిరుచి గలిగి విద్యవలని లాభములు చక్కఁగా దెలిసినతరువాత నెల్లవారును గొప్పగొప్ప పాఠశాలలకు పంపుచున్నను, ఇప్పటికిసహితము తమపిల్లలను పాఠశాలలకు పంపలేదని గొప్ప చెప్పుకొనువారును తా మంతటి ఘనకార్యములు చేసితి మని గర్వపడువారును ఛాందసులు కొందఱుండి యున్నారనుట యందఱకును దెలియును, తమబిడ్డలకు విద్య యక్కఱ లేదనుకొనువారు పల్లెలయందు లెక్క కెక్కువగ నే యున్నారు అట్లున్నను దొరతనమువారి ప్రయత్నమువలనను, లోకోపకారధురీణులైన స్వదేశీయులప్రయత్నములవలనను విద్యాభివృద్ధి చక్కఁగా నగుచునే యున్నది, ఇఁక ముందును నగుటకు సందేహములేదు

ఇఁక వైద్యశాలలమాట కొంత విచారింతము పాఠశాలలవలె వైద్యశాల లెల్లచోటులను నెలకొల్పఁబడి యుండ లేదు నెలకొల్పఁబడి యున్నస్థలములలో సహితము వానివలనిలాభము లంతగాఁ గలుగుచుండ లేదు దేశములో పాఠశాల లెంతయావశ్యకములో వైద్యశాలలు నంత యావశ్యకములే. ఒకపక్షమున వైద్యశాలలే యధికాపేక్షణీయము లని చెప్పవచ్చును లోకములో నందఱును చదువుకొని పండితు లగుట యెన్నడును సంభవింపదు, జనులలో ముప్పాతిక మూడువీసములు విద్య యెఱుఁగకయే వివిధవృత్తులవలనఁ జీవనము చేయుచున్నారు. విద్యలేకయే సుఖజీవనము చేసినను చేయవచ్చును గాని వ్యాధి సంభవించినప్పుడు వైద్యునివలన తగుచికిత్స చేయించు

కొనక సుఖజీవనము చేయుట సంభవింపనేరదు ఎవ్వరుగాని ఎల్లకాలము ను వ్యాధిబాధ లేక తప్పించుకొని బ్రిదుకఁగలుగుటయు సంభవింప నేరదు. కాఁబట్టి ప్రతిగ్రామమునందును ప్రతిమనుష్యునకును వైద్యుని సాహాయ్యము కావలసియుండక తప్పదు అందుచేత విద్యకంటె వైద్యమే యెప్పుడున్నత్యావశ్యకముగా నున్న దని చెప్పనోప్పును. ప్రతిశరీరిని వైద్యునితోడ్పాటు లేక సాగదుగనుక, ప్రతిగ్రామము నందు నెవ్వరో యొకరుగాని పలువురుగాని వైద్యులుండవలసి వచ్చు చున్నది. పయి ని జెప్పినరీతిని సాధారణముగా నట్టివైద్యమునకు పూనుకొనువా రసమర్థులుగా నుండుటయే తటస్థించుచున్నది, వారు వైద్యశాస్త్రము నభ్యసించినవారుగాను నుండరు, అనుభవమువలన లాభమును పొందఁదగినంత తెలివి గలవారుగాను నుండరు కొందఱు వాడఁకగ వచ్చు కొన్నిశ్లోకములను కంఠపాఠముగా వచ్చినవారుగాను కొంద ఱదియు లేక వాడుకగావచ్చు కొన్నిమందులనుమాత్రము చేయఁ గలిగి రోగస్వభావము తెలియకయే వానిని మనసువచ్చినట్లు ప్రయోగించువారుగాను ఉన్నారు వారు వైద్యశాస్త్రము నభ్యసించి యుండకపోవుటచేత నౌషధములను జేయుటకు దెలియనివారయి, యనేక బహువిధము లయిన పలురంగుల కుప్పెలు చేసి వానికి తాముపిన్న వాతరాక్షసాది మహానామములనుబెట్టి వానితోనే వైద్యము చేసి పొట్ట పోసికోవలసినవా రగుచున్నారు అట్టివైద్యుల గౌరవమునుబట్టియే వారికి జనులిచ్చెడియీవియు నామమాత్రము గానే యుండుచు వచ్చుచున్నందున, ఆమహావైద్యులు తమజీవనార్థమై యార్జింపవలసిన విత్తమును పనికిమాలినకుప్పెలను దివ్యౌషధములని చెప్పి మోసముచేసి వాని వెలల నెపమున నాకర్షించుచున్నారు అందు చేత రోగులకు వైద్య నామధారకులవలన ప్రయోజనము కలఁగక

పోవుటయేకాక కొన్నిసమయములయందు మహానర్థమును పొసఁగుచున్నది. వారు తమయొద్ద తిన్ననిమందులు లేకపోవుటవలన ప్రతిరోగమునకును లంఘనములుకట్టి పెక్కుచోట్ల రోగులకు ప్రాణాంతోపద్రవమునుసహితము తెచ్చిపెట్టుచున్నారు ఈవైద్యులు దైవవశమున రోగము శాంతించెనా, అది తమమహత్త్వమేయని దంభములు కొట్టుదురు, తమలోపమువలన రోగి కాలముచేసెనా, ఆయువులేనప్పుడు మందులు వేయఁగలఁగుకాని వైద్యుఁ డాయువు పోయఁగలఁడా, యనియు, ఆదినముతో నారోగికి కాలము సరిపోయిన దనియు, తమ లోపమును గప్పిపుచ్చుటకు వేదాంతివాక్యములను చెప్పుదురు. ఒక రిద్దఱిని చంపినఁగాని వైద్యుఁడుకాఁ డనుసామెత ననుసరించి వైద్యులని పేరుపొందినవారు, నిత్యకృత్యమగుటచే పాపభీతి లేనివారయి రోగి చెల్లిపోయినను మనబహుమానము మాత్రము మనకు వచ్చునని నిశ్శంకముగా పనిచేయుచుందురు. ఈకారణములను బట్టి విచారింపఁగా మనయీకాలపు వైద్యులలో పలువురు భూభారమును తొలగించుటకయి యవతరించిన మహాపురుషులుగా నెన్నఁదగియున్నారు. అయినను వారిని మనము నిందింపవలసిన యావశ్యకము నంతగాఁ గనఁబడదు. చదువుకో నిచ్ఛగలవారికిని, సులభముగాఁ తెలిసికోఁదగిన పుస్తకములు లేకయు నుపయుక్తవిషయములను సమర్థకముగా బోధింపఁగల గురువులు దొరకకయు వారికోరిక సఫలమగుట కవకాశము కలుగకున్నది. కాఁబట్టి దేశముయొక్క క్షేమము నపేక్షించువారి కందఱికిని దేశభాషలలో మంచివైద్యగ్రంథములను వ్రాయించుటయు నేర్చుకో నిచ్ఛగలవారికి వానిని నేర్పించుటయు నవశ్యకర్తవ్యము. ఆపని చేయుటకయి ముందుగా గొప్పపట్టణములయందు వైద్యశాలలను స్థాపింపఁజేసి యక్కడ నింగ్లీషువైద్యగ్రంథ

ములను మాత్రమేకాక హిందూవైద్యగ్రంథములనుకూడ బోధించుటకు తగినయవకాశము నేర్పఱిచి, అక్కడ చదువుకొని కృతార్థులయినవారిని వైద్యులనుగా నిలస్థలములకుఁ బంపుచుండవలయును లోకములో నన్నిపనులును ధనసాధ్యము లయినను యీకార్యముకొఱకును లోకోపకారబుద్ధిగల ధనికులు కొంతధనసాహాయ్యమును చేయవలయును ఇట్టివైద్యశాలలను స్థాపించి ఉపయుక్తగ్రంథములను దేశభాషకు భాషాంతరీకరింపించి బోధింపఁజేయుచుండినకొనుటకయి యీపట్టణవాసులు మొదటివారుగానుండి బ్రయత్నింతురనియు నెల్లచేయుదు రనియుఁ గోరుచున్నాము. ఈవిషయమయి నిన్నటిదిన మొక పెద్దమనుష్యుఁడు బహుదూరము ప్రస్తావింపఁగా వారిసదుద్దేశమున కెంతయు సంతసించితిమి. ఆకార్యము వారి యుద్యమము కొనసాగునుగాక! ఇప్పుడు స్థాపింపఁ బ్రస్తావించిన వైద్యశాలయందు ఉపకారవేతనము నొందియున్న రాజకీయవైద్యశాలాసహాయు నొకనిని శాస్త్రజ్ఞానము గలిగి యనుభవజ్ఞుఁడగు నొకహిందూవైద్యు నొకనిని ఉపాధ్యాయులనుగా నియమించి వారిచేతను సమర్థులయిన యితరులచేతను తెలుఁగున వైద్యగ్రంథములను రచియించుప్రయత్నమును జూడవలయును. ఒక్కయింగ్లీషు పుస్తకముల భాషాంతరముతోనే మన మెప్పుడును తృప్తి నొందియుండరాదు, సంస్కృతగ్రంథములును నవశ్యకముగా తెలిగింపఁబడవలయును ఇంగ్లీషువైద్యగ్రంథములు మిక్కిలి మంచివే యయినను, అవి శీతలదేశములనుండువారికి మిక్కిలి యుపయుక్తము లగుటవలన వానియౌషధములొకానొకప్పుడు ఉష్ణదేశములవారమైన మనతత్త్వములమీఁద నడపవు ఇంగ్లీషువైద్యమువలన కుదురనివ్యాధు లనేకములు మనయౌషధములవలనఁ బెక్కునొట్లు కుదురుచున్నవి. కాలభేదములవలన మన

వైద్యశాస్త్రము కొంతమార్పు చెందవలయుట యావశ్యకమే యయి నను, మనలోనిప్పుడు శాస్త్రలోపముకంటె వైద్యలోపమే విస్తారముగా పొడకట్టుచున్నది మనలో శారీరశాస్త్ర మంతగా మంచిది లేదు. కాఁబట్టి యీవిషయమును నేర్చుకొనుట కయి హూణభాషాగ్రంథములసాహాయ్య మనివార్యముగా నున్నది అట్టిగ్రంథములను బోధించుచు రాజకీయ వైద్యశాలలం బనిచేసినవారిచేతఁగాని మఱియొకరిచేత గానేరదు. శరీరతత్వమును తెలియక శరీరజములగు రోగములకు చికిత్స చేయఁబూనుకొనుట, అక్షరజ్ఞానము లేనివాఁడు గ్రంథరచన చేయఁబూనుకొనుటవంటిదే కాఁబట్టి వైద్యము చేయఁబూనుకొనువారి కందఱకని శారీరశాస్త్ర మభ్యసనీయమే యగును. ఈసంగతిని విచారించి మేముచెప్పినరీతి పాఠశాలలనుస్థాపించుచు స్థలములయం దెల్లను తప్పక యింగ్లీషువైద్యపుస్తకముల నభ్యసించిన వైద్యశాలాసహాయుల నుపాధ్యాయులనుగా నియమించి వారిచేత శారీరశాస్త్రమును బోధించుటముఖ్యము అట్లు చేసినచో జనులు వైద్యవేషధారులవలన మోసపోయి వ్యర్థముగా ధనవ్యయమును చేసికొనక యీక్రొత్తవైద్యులయందు విశ్వాసము కలవారయి నిజమయిన లాభమును పొందుదురు. అందుచేత నట్టిబహుజనోపయుక్తమయినకార్యమునకు కారకులుగా నున్నవారును ప్రేరకులుగా నున్నవారును లోకమునకు మహోపకారమును జేసినవార గుదురు. కాఁబట్టి ధనికులును విద్యావంతులును నగువారెల్ల నిట్టిపనికి పూనుకొందురని నమ్ముచున్నాము.

భోగస్త్రీ పుత్రికా స్వీకారము [1881 వ సం॥ ఫిబ్రవరి నెల.]

లోకములో మనుష్యునకుఁ గలిగెడి యింద్రియసుఖములలో స్త్రీసంభోగమువలనఁ గలిగెడిసుఖ మొకటిగా నున్నది. ఈసుఖము సమస్తజంతువులకును సామాన్యమయినదేగాని దానియనుభవము నందుమాత్రము జ్ఞానవంతుఁ డగుటచే మనుష్యుఁడు మృగాదుల కంటె భిన్నుఁ డయి యుండవలసియున్నది. మృగముల సుఖజీవనమున కయి పరస్పరసంబంధ మక్కఱలేదు, ఒకజంతువు మఱియొకజంతువును పోషింపవలసిన యావశ్యకముగాని ఒకజంతువు మఱియొకజంతువుచేత పోషింపఁబడవలసిన యావశ్యకముగాని యెప్పుడును తటస్థింపదు, అందుచేత వానిలో వానికి భార్యయని భర్తయని బంధువు లని సంబంధము లేమియు లేవు, కామోద్రేకము కలిగినసుఖమునకును వానిలో నవి స్వేచ్ఛముగా సంగమించును. అయినను మృగములు ఋతుకాలమునందు తప్ప మఱియెప్పుడును సంభోగింపవుగనుక, వానిలో భార్య లని భర్తలని నియమము లేకపోవుటవలనఁ గలిగెడు నష్టము లేవియు లేవు. ఇఁక మనుష్యుఁ డన్ననో మృగాదులవలె నజ్ఞానశూన్యుఁడుగాక యుక్తాయుక్తవివేకము గలవాఁడయి యున్నాఁడు, పరస్పరసాహాయ్యము లేక మనుష్యున కెప్పుడును సుఖము కలుగ నేరదు. అందుచేత మనుష్యులలో పరస్పరసంబంధము లనేకము లేర్పడ వలసి వచ్చినవి. అట్టి వివిధసంబంధములలో భార్యాభర్తలకుఁ గలసంబంధము మిక్కిలి ప్రబలమయినది. మృగములవలెఁగాక మనుష్యుఁడు తనకొఱకుఁ గావలసిన భోజనపదార్థములసహితము బయట పాటుపడి సంపాదించుకొనవలసినవాఁడుగానే యున్నాఁడు, అట్లింతకష్టపడి సంపాదించు ద్రవ్యము మొదలగువస్తువులు తనతో నొక

నుండి పాకముచేయక భూరిష్ఠములుగావు. ఇందువలన నన్యోన్య సంబంధముగల యిరువురుండి యొకరొకరు వెలపల పాటుపడి తేవలసినవారుగాను వారియొక్కరు సంపాదించిన పదార్థములను వ్యర్థము గాపోనీక కాపాడుచు స్వేచ్ఛచేయువారుగాను నుండ వలయునని తేలుచున్నది. పురుషులు దృఢకాయులును ధైర్య శాలులును నయి బయలదిరిగి సంపాదించ సమర్థులుగాను స్త్రీలుదుర్బల శరీరలును ప్రసవాది కష్టభాజనలునై బయలదిరిగి కష్టపడుట కసమర్థురాండ్రుగాను ఉండుట వలన పురుషులు సంపాదించి తేవల యుటయు స్త్రీలు గృహమునుండి వదిలపఱుపవలయుటయు భగవ దుద్దేశ మయినట్లు స్పష్టమగుచున్నది. స్త్రీపురుషుల కట్టిబాధ్యత కలుగుట కొరకు ప్రబలమగు నయనుబంధమేదో యొకటి యుండవలసియున్నది. జీవితకాలమునందెల్లను విడువకుండెడు బాధ్యతను గలిగించునది వివాహబంధమును మించినది మఱి యొక్కటి లేదియు నుండదు. వివాహసంబంధమువలన భర్తపోషకుండును భార్య పోష్యురాలును నగుటయేకాక యందు వలనగలిగెడు సంభోగసుఖ మనుభవమునుబట్టి పరస్పరానురాగము గలవారుగాను నేకదేహము గలవారుగాను నగుచున్నారు. దంపతుల యందుగలయన్యోన్యానురాగము సంతాన బంధమువలన దృఢపడి చిరసౌఖ్యదాయక మగును. కాబట్టి వివాహబంధమువలనగలుగు ఫలములు ప్రజాభివృద్ధియు దంపతుల పరస్పరసుఖాభివృద్ధియు నని కొంచెము జ్ఞానముగలవారికెల్ల సులభముగానే తెలియును. ఈసౌఖ్య ము దంపతు లొకరి నొకరి మీఱి చరింపకున్నంతవఱకుమాత్రమే యుండును, వారన్యోన్యము మీఱి వ్యభిచరించువారయినచో వివాహబం ధమువలన నిరుపురకును సుఖమునకుమాఱుగా దుఃఖమే సంప్రాప్త

మగును. అందులో నొకరువ్యభిచరించినను రెండవవారికిమనస్తాపమును ద్వేషమును గలుగును. వివాహమువలన వధూవరులిద్దఱునుయావజ్జీవమును నొకరినొకరుమీఱి తిరుగకయొక దేహము వలెనుండుటకు బద్ధులగుచున్నారు. విభాగజ్ఞానముగలవారగుటచే మనము న్యాయముగా లభించెడుసుఖమునుమాత్రమేయనుభవింపవలసినవారము, నిమిషసుఖములకాశపడి యన్యాయమునఁ బ్రవర్తింతుమేని మనము నిజమయిన సుఖమును పొందలేక పోవుటయేకాక భగవదాజ్ఞోల్లంఘనమును చేసిన వారమయి యీలోకమున నిందయు పరలోకమున నరకబాధలును ననుభవింపవలసినవారమగుదుము. మనభోగమునిమిత్తమయి వస్త్రానులేపనాదులను గోరితిమేని, వానినిస్వకాయకష్టముచేత సంపాదించుకొనవలయునేకాని దొంగతనమువలనపొందరాదు. అదేప్రకారముగా మనము స్త్రీసంభోగమును వాంఛింతుమేని, ధర్మవిధిని పెండ్లియాడినభార్యయందాసుఖమునుపొందవలయునేకానిపరస్త్రీలయందు పొందరాదు. అట్లు చేసెడివారి కీలోకమునందే మాననష్టమును, ధననష్టమును, ఒకప్పుడు ప్రాణనష్టమునుకూడఁగలుగుచుండుట ప్రత్యక్షసిద్ధమేగనుక వ్యభిచార మనర్థదాయక మని ఘోరపాతక మని మేమిక్కడ వెంచి వ్రాయవలసిన యావశ్యకము లేదు. అట్లయ్యును పన్నీరును విడిచిపెట్టి బురదను మెచ్చుకొను పందులవలెనే కొందఱు మహానుభావులు నిజదారలను వదలి పరదారల నపేక్షించుచున్నారు. దొంగతనము మొదలగు దుర్గుణములు స్వభావముచేతనే దుష్టులయందు పుట్టుచుండును. ఏదేశమునందైన నట్టిదోషమునివారింపఁ బ్రయత్నించుటకుమాఱుగా నొకజాతివారు దొంగతనము చేయవచ్చునని యనుజ్ఞ నిచ్చినచో నాదేశప్రజల నెంతనీతిమాలినవారని యితరులెంతురో చెప్పుటకన్న వారువా రూహించుకొనుటయే యుచితము

గానుండును లోకములో నందఱు పుణ్యాత్ములే యుండుట యెన్నఁడును సంభవింపనేరదుగనుక, వ్యభిచారమునకు వెనుకదీయనివారు పురుషులలోను స్త్రీలలోను పలువు రుందురు. అట్లు చదివించువారిని గర్హ్యులనుగా నెంచి యవమానించి శిక్షించుచుండఁగా, ఏమి కాలకర్మదోషమునకో కాని మనదేశమునందు వ్యభిచారమునకై ప్రత్యేకముగా నొకజాతి యేర్పడి యాచారము ననుష్ఠింపఁబడి యున్నది. చిరకాలమునుండి యాచారముగ నడచుచుండుట వలన నొకవేళ మనవారి కది దూష్యముగాఁ గనఁబడక పోవచ్చునుగాని న్యాయదృష్టిగలిగి పరిశీలనము చేయువారికి నితరదేశీయులకును ఘోర పాతకముగాఁ గనఁబడి మనవిషయమై దురభిప్రాయము కలుగక పోదు. కాఁబట్టి దేశాభిమానముగలిగి దేశముయొక్క ప్రతిష్ఠను కాపాడ బూనుకొని యత్నించు మహాత్ముల కెల్లను మనదేశమున కీయపఖ్యాతిని తొలఁగించుట ముఖ్యకర్తవ్యము. అందుచేత నుచితానుచిత వివేకము గల ప్రతిపురుషుఁడును భోగస్త్రీల మనుపేరు లేకుండఁ జేయుటకయి పాటుపడవలయును. కొంతకాలమునకైనను మొత్తము మీఁద భగవంతుఁడు పాపము నభివృద్ధి నొందనీయఁడు. యౌవన మానములు విడిచి వ్యభిచరించువారికి భయంకరములగు సుఖవ్యాధులను కలిగించి బాధ కలిగించుచు నధర్మనివారకుఁడైన పరమేశ్వరుఁడు పాపమును నశింపఁ జేయుచునే యున్నాఁడు. ఈపట్టణములోనే కొన్నిసంవత్సరములక్రిందట మంచివయస్సులోనుండి బాగుమనుష్యులనిపించుకొనుచుండిన ధనాదాయము గలయుద్యోగస్థులయాభరణము పాత్రురాండ్రయి వయస్సులో నున్నజారపురుషులమనస్సుల కాశ గొల్పుచుండిన భోగస్త్రీ లిప్పు డెంతమంది నడివయస్సులోనున్నవారే సుఖరోగములచేత నెందునకుం బనికిరానివారై చచ్చినవారి కెల్లను

నెంత పుట్టించుచున్నారో తెలిసికొని వారిస్థితి నించుక మనస్సునఁ దలఁచుకొన్న దేహము పులకరింపక మానదు అట్లున్నవారిని జూచియు నితరులకు బుద్ధి రాకుండుట మాకెంతయు వింతగా నున్నది. భోగముజాతి వృద్ధి పొందుటకు వేఱుప్రయత్నము చేయక యూర కున్నచోఁ గొంతకాలమున కాజాతి నశించు ననుటకు లేశముగాని సందేహము లేదు పలువురు సుఖవ్యాధులచేత దేహములు చెడఁగొట్టు కొని చిన్నవయసుననే యీలోకమును విడతురు, పలువురు బహు పురుషసంభోగముచేత సంతానము లేనివారై వృద్ధి లేక నశింతురు. ఈప్రకారముగా నీజాతి యెప్పుడో వెనుకనే నశించిపోవలసి యుండి నను, బహుకుటుంబములను కూలఁద్రోయ కంకణము కట్టుకొన్న వేశ్యాంగనలు తమకు సంతానము లేకపోయినను పతివ్రతా శిరోమణు లును కులాంగనలును కాఁ దగిన బీదకుటుంబపుపిల్లలను ధన మిచ్చికొని బాల్యమునుండియు వారికి వ్యభిచారవిద్యయందలి పాండిత్యము కలిగించి అంకుటాండ్రనుగాఁ జేసి స్వోపకారార్థము వంశక్షయము కాకుండ నిలుపుకొనుచున్నారు. అట్టిదుర్మార్గకార్యము నివారించుట యుక్త మని తలఁచి మన యిప్పటిదొరతనమువారు వ్యభిచారనిమిత్తమయి బాలికలను కొని పెంచుట నేరముగా నేర్పఱిచి యట్లు చేసినవారికి శిక్షను విధించియున్నారు "దేవుఁడొప్పుకొన్నను పూజారి యొప్పు కోలే"దనుసామెతప్రకారముగా మనప్రభుత్వమువారు పరత్వమునకై పిల్లలను పెంచుట శిక్షార్హమైనపనిగా విధించినను, ఆరక్షకశాఖ వారును దండవిధాయులును మాత్రము తగినంతశ్రద్ధను వహింపక యీ దురాచారమును మాన్పింప యత్నింపకున్నారు. ఈపట్టణములో నించుమించుగా ప్రతివేశ్యయు నొకరిద్దఱుపిల్లలను కొని వ్యభిచార మునకయి పెంచుచున్నది ఈప్రకారముగానే యితరస్థలములం

సహితము జరుగుచున్న దనుటకు సందేహము లేదు వ్యభిచారార్థము బాలికలను గొని పెంచెడుదురాచారమును మాన్పించుటకయి దండ విధాయకులను ఆరక్షకశాఖవారిని గోరుటగాక యీవిషయమున గట్టియుత్తరువును పుట్టించి దండవిధాయకులకందఱికిని శ్రద్ధచేసి కనుం గొని యట్టిపిల్లలను గొని పెంచువారిని విక్రయించువారిని శిక్షించు నట్లు ఆజ్ఞాపించగని ప్రభుత్వమువారి నిండుమూలమున మిక్కిలి వేడుచున్నాము

---

## కృష్యాదివ్యాపారము [1881 వ సం॥ మార్చి నెల]

ఈకాలములో మనదేశమునం దంతకంతకు విద్యాభివృద్ధి యగుచున్నదిగాని అట్టివిద్యాభివృద్ధివలన దేశమునకు మాత్రము కలుగ వలసినంతలాభము కలుగకున్నది. ప్రతిసంవత్సరమునందును మన దేశములో పలువురు పట్టపరీక్షయందుం గృతార్థులగుచు వచ్చు చున్నను, జనోపయోగార్థముగా ప్రకృతిశాస్త్రములను దేశభాషల యందు సులభశైలిని భాషాంతరీకరించిగాని తాము కృష్యాదివ్యాపా రములయందుం బ్రవేశించి యావృత్తుల నవలంబించుటవలన గౌరవ మున కింతమాత్రమును గొఱంత కలుగదని చూపిగాని జనులకు క్షేమాభివృద్ధిని జేయువారు వారిలో వెదకిననుమందున కయినను గానరాకున్నారు విద్యాభివృద్ధివలన మనదేశమున కప్పుడనేకవిధ మయినస్టముసహితము కలుగుచున్నది వివిధవృత్తులచేత సుఖ జీవనము చేయుచుండెడువారిపుత్రులు పాఠశాలలం జదివి యేనో యొకచిన్నపరీక్షలం దేతేనమాత్రమునం దాము మరల తమపూర్వుల వృత్తియందుం బ్రవేశించుట లాఘవమనియు, చదువుకొన్నవా రంద

యును రాజకీయసేవాపరులు కొందఱే జీవనము చేయుచుందురనియు, భ్రాంతిని పొంది తమవృత్తులను వదలివేసి పలువురు మందమతులును బనికి రానివారయి చెడిపోవుచున్నారు. పూర్వకాలమునందు రాజకీయోద్యోగములకన్నఁ బరీక్షలం దేఱువారిసంఖ్యయే యల్పముగా నుండుచువచ్చినందున, అప్పుడు పరీక్షలం దేఱినవారి కందఱికిని వెంటనే మంచియుద్యోగములు లభించుచు వచ్చుచుండెను. కనుక పరీక్షలం గృతార్థులు పెక్కుపేరులును దమవృత్తికొన్నవారి కందఱికి సేవయే యొకపని యనుచు వచ్చిరి. కాలక్రమమున విద్యాభివృద్ధి యగుచువచ్చి యిప్పుడు రాజకీయోద్యోగములకంటె పరీక్షల నిచ్చి యొప్పువడసెడు వారిసంఖ్యయే యత్యధికమగుచున్నందున, పరీక్షలం దేఱినవారి కందఱికిని రాజకీయకార్యస్థానములందు కొలువులు దొరకకుండుట యగుటచేత కొందఱు పనులుదొరకక యింటనున్నను దొరకు ననునాశచే జీత బత్తెములు లేక పనిచేయుచు సంవత్సరములకొలంది కార్యస్థానములను గనిపెట్టి యుండియు నత్యల్పజీతముల విద్యావిహీనులుసహిత మంగీకరింపనొల్లని దుర్భరవృత్తులకు లోఁబడియు, కష్టపడుచున్నారు. ఒకమండలమునకుఁ గొంత సివిలు పట్టపరీక్ష గృతార్థుఁ డయినయొకఁడు ముచ్చిపనికి సమ్మతించె నని వార్తాపత్రికలవలన నెఱిఁగి యున్నాము. అన్నిసంవత్సరములు కష్టపడి చదివి యాసాధనమును వ్యయపోయి పరీక్షలిచ్చి కడపట నిట్లుగా పూటకూడికయినను జరగని పనులలోఁ బ్రవేశించుట యేమి గౌరవాస్పదము? గౌరవము లేక పోయినను, అంతపనులవలన ధనలాభ మయిన నున్నదా? అదియును లేదు. లక్ష్మీ వాణిజ్యమున నివసించునదియు ననియు, అందులో సగము కృషికర్మమునం దుండుననియు, అందులో సగము రాజసేవ యందుండుననియు, ఆర్యులు చెప్పియున్నారు. నిదానముగా నాలోచింపఁగా

నట్టిదేశాని వేఱు కాదు. లోకమునందును కృషివాణిజ్యాదుల వలననే ధనలాభము విశేషముగాఁ గలుగుననుగాని న్యాయమార్గమునఁ బ్రవర్తించువానికి రాజకీయసేవవలన విశేషవిత్త మెన్నఁడును లభింప నేరదు. అంతేకాక యీజగత్తున మనస్వేచ్ఛ కెప్పుడు భంగము కలుగునో మన కప్పుడు నిజమయిన సౌఖ్యము కలుగదు. ఇప్పటికారాగృహములయందుండు నపరాధు లనుభవించెడి శిక్ష స్వేచ్ఛా భంగమునకంటె వేఱేదియు లేదు. ఏవృత్తియందు స్వేచ్ఛకు లోపము రాకుండ జీవనము నడచునో యదియే నిజముగా గౌరవావహమును సుఖప్రదమును నయిన వృత్తి. కావుననే బుద్ధిమంతు లగువారు ధననష్టమున కయిన నొప్పుకొందురు గాని స్వేచ్ఛాభంగమున కెంతమాత్రము నొప్పుకొనరు. రాజకీయ సేవకు కుదిరినవాఁడు తన శరీరము నితరుల కమ్ముకొన్నవాఁ డగును. మనస్వాతంత్ర్యమును గోలుపోయినవారమయి యితరుల మనసు వచ్చినట్లు ప్రవర్తింప వలసిన వారమగుదుము. కృషివాణిజ్యాదుల యందో మనస్వాతంత్ర్యమున కణుమాత్రమును భంగము కలుగక పోవుటయే కాక ధనలాభముసహితము కావలసినంత కలుగుచున్నది. కాబట్టి సర్వదేశములయందును రాజకీయ సేవకన్న కృషి వాణిజ్యాదులే సర్వవిధముల గౌరవప్రదములని యెన్నఁబడియున్నవి. అయినను ప్రస్తుత కాలమునందు కృషివాణిజ్యములందుకంటె రాజకీయోద్యోగములయందే యధికగౌరవము కలుగుటకు కారణము మే మవి వివరముగా నిందు మొదటఁ జెప్పిన కృష్యాదివ్యాపారములయందు విద్యావంతులు ప్రవేశింపక పోవుటయే యని కరతలామలకముగాఁ దెలియుచున్నది. చదువుకొన్నవారు పలువు రేవృత్తియందు ప్రవేశించిన నావృత్తికే గౌరవము కలుగును. మనలో కృషివాణిజ్యములవలన జీవనము చేయువా రంద

లును సాధారణముగా నిరక్షరకుక్షులే యగుటవలన వారియందు జనులకుఁ గొంతవఱకు గౌరవము తగ్గిపోయినది. ఇప్పుడు మనలోని చదువుకొన్నవా రావృత్తులయందుఁ బ్రవేశించి పోయినగౌరవమును మఱల నిలువఁబెట్టుటకై ప్రయత్నింపవలయును నాగరికత గల యూరపు ఖండవాసులు మనదేశమునకుసహితము వచ్చి చదువుకొన్న వారే యెట్లువాణిజ్యమువలన లాభముఁ బొందుచున్నారో యెల్లరును జూచుచుండలేదా? అవృత్తియందుఁ బ్రవేశించుటవలన వారిగౌరవ మేమయిన కొఱవపడినదా? ఎప్పుడు నేదేశమును కృషివాణిజ్యాదుల వలననే మంచిదశకు వచ్చునుగాని సేవకవృత్తివలనఁ గాదు ఇప్పుడు మనకు ప్రభువులుగా నున్న యింగ్లీషువా రిట్టిమహోన్నతదశను పొందుట వాణిజ్యమువలననే చదువుకొన్నవారి కందఱికిని ఉద్యోగములు దొరకనికాల మీవఱకే వచ్చినది ఎల్లవారును రాజసేవకొఱకే కనిపెట్టుకొని యుండుటవలన నిఁకఁ గార్యములేదు కాఁబట్టి మనలోని చదువుకొన్నవా రుద్యోగములపిచ్చను విడిచిపెట్టి కృష్యాదులకుఁ జొచ్చి వానిని వృద్ధిచేసి సుఖజీవనమును పొందవలయును. పూర్వ కాలములయందు యుద్ధములు మొదలగువానివలన మనదేశమునందు జనసంఖ్య తక్కువగుచుండెను ఇప్పుడు సత్పరిపాలనమువలన దేశము నెమ్మదిపడి జనులసంఖ్య దినదినాభివృద్ధి నొందుచున్నది. మనదేశము నందలిపంటభూములస్థితి వృద్ధి నొందినంగాని వారి కందఱికిని జాలి నన్ని యాహారపదార్థములు ప్రతి సంవత్సరమును లభింపనేరవు చదువుకొన్నవారు వ్యవసాయమునకుఁ బూనుకొన్నఁగాని పంటభూముల స్థితి బాగుపడనేరదు. ఇప్పటి పంట చాలక యీవఱకే దేశమునకు క్షామములు తఱుచుగా రా నారంభించినవి ఇఁక నయిన వెంటనే మేలుకొని చదువుకొన్నవారు కృషివృత్తియందుఁ బ్రవేశించి కఱవులు

మొదలయినవి రాకుండ దేశముయొక్క స్థితిని చక్కఁబఱచుటయే కాక తాము లాభమును పొందుట సముచితకార్యము. చదువుకొన్న వారు కృషికిం దిగిరేని వ్యవసాయశాస్త్రము నభ్యసించి క్రొత్తపద్ధతి నిప్పుడున్న పంటభూముల నధికసారవంతములనుగాఁ జేయుటయే కాక యిప్పుడు బీడుపడియున్న పసికిరాని నేలలనుసహితము కొంత కాలములో పంటభూములనుగాఁ జేయవచ్చును. మనలోని జమీందారులు మొదలగువారు చదువుకొన్నవారిని కొందఱిని దొరతనము వారు చెన్నపురిలో స్థాపించియున్న వ్యవసాయపాఠశాలకుఁ బంపి కృషిశాస్త్రమునందు ప్రవీణులగునవారిచేత స్వసంస్థానములయందు వ్యవసాయక్రమమును బాగుపఱుపవలయును. దొరతనపు కొలువునకే యాసపడియుండక కృషివాణిజ్యాదులయందుఁ బ్రవేశించి పని చేయవలయునని చదువుకొన్నవారిని మరల హెచ్చరించుచు నీవిషయము నిప్పటి కింతటితో విరమించుచున్నాము.

---

## రాజకీయపాఠశాలలు [1881 వ సం॥ మార్చి నెల.]

లోకములో విద్యాభ్యాసమువలన నిజముగాఁ గలుగవలసిన ఫలము సృష్టిలోని పదార్థధర్మములను దెలిసికొనుటయే కాక వానిని చక్కఁగా ప్రయోజనపఱుచుకొనుట యయికూడనుండవలసియున్నది. జగత్తులోని యితరపదార్థధర్మములను తెలిసికొనుట యత్యంతావశ్యకము. తనసంగతియే తనకు తెలియక పోయినపక్షమున, ఇతర వస్తుధర్మముల నేకలక్ష తెలిసికొన్నను ప్రయోజనములేదు. కాఁబట్టి పాఠశాలలలో బాలురకు ప్రకృతిశాస్త్రజ్ఞానములతోడిపాటుగా మనుష్యుఁ డెట్టివాఁడో, అతఁ డాచరింపవలసినధర్మము లెట్టివో,

అధర్మములను మాని [illegible] యమువలనఁ గలిగెడునష్టము లెట్టివో తప్పక నేర్పవలయును. ఇప్పటి మనపాఠశాలలలో దేహారోగ్యాదుల విషయము కొంతవఱకు నేర్పఁబడుచున్నను ముఖ్యమైనయొకవిషయము బొత్తిగా ననాదరింపఁబడు చున్నది. దేహారోగ్యమునకుఁ గావలసినధర్మములను బోధించుటకన్న నాత్మారోగ్యమునకు వలయుధర్మములను బోధించుట పెక్కుమడుంగు లధికప్రయోజనకర మనియు సమస్తపురుషార్థసాధక మనియు బుద్ధిమంతు లగువారెల్లరును నైకకంఠ్యముగాఁ బలుకుదురు. అట్టియాత్మను మనపాఠశాలలయందు ఆత్మోజ్జీవనమున కయి ప్రయోజనపడెడు ధర్మము లంతగా నేర్పఁబడ కున్నవి. మన శరీరములు శాశ్వతములుగాక క్షణభంగురములైనవిగా నున్నవి, కాఁబట్టి కేవల శరీరసుఖములును క్షణభంగురములుగానే యుండును శరీరము చెడినను చెడక యాత్మమాత్రము శాశ్వతముగా నుండునది, అందుచేత నాత్మానందసుఖమును శాశ్వత మయినదిగానే యుండును మలిమతోఁ డగువాఁడల్పసుఖములకు భంగము కలిగినను దాని కయిన నోర్చుకొని యధికసుఖములను పొందుటకును స్థిరసుఖమునకు భంగముకలిగించు చిల్లరసుఖములను విడుచుటకును ప్రయత్నించుచుండును. శరీరసుఖ మనిత్యమయినదిగనుకను, ఆత్మానందము నిత్య మయినదిగనుకను, ధీమంతులగువా రాత్మానందమునకు ప్రతిబంధకముగా నుండునంతవఱకు నింద్రియసుఖముల ననుభవింపవారయినను, ఆత్మానందసంపాదనమే పరమార్థముగా నెంచుకొని దానిని సంపాదించుట కనుకూలముగా నుండు రీతిని తాముప్రవర్తించి యితరులనాప్రకారముగా ప్రవర్తింపఁజేయవలసినవా రగుచున్నారు ఆత్మానందసంపాదనమునకు భగవద్భక్తితోఁ గూడిన యుక్తప్రవర్తనము తప్ప సాధనాంతరము లేదు, బాలురకు ముందుగా యుక్తప్రవ

ర్తనమును గడుపుటకు సాధనముగా నుండు సంగతులను బోధించి యూరపుదేశపు పరిశుద్ధ సహాయము గలిగిన పుస్తకములను జదివింప వలయును. మతపవిత్రమును విన్నవించునవి నీతిగ్రంథములు, అట్టి నీతి పుస్తకములు విశేషముగా నీదేశపు పాఠశాలలో నేర్పబడుటలేదు. ఇక్కడ ... లను బోధించెడు పుస్తకములు మాత్రము కొన్ని నేర్పబడుచున్నవి గాని వానివలన గలుగవలసిన ... కున్నది. అందుచేత విద్యార్థులు బహు ... శాస్త్రములను నేర్చినవారలయి యింద్రియసుఖములయందే తగిలినవారగుచున్నారు; చదువుకొని మూఢులకును పరీక్షలం గృతార్థులయి విద్యావంతులని పేరొందుచున్నవారికిని నీతివిషయమున నిప్పుడంతగా భేదము గనబడుచుండలేదు. నీతిమార్గమున బ్రవర్తించుటవలన నిహలోకమున బహులాభము లున్నను, అవి యెల్లవారిని సన్మార్గమున బ్రవర్తించునట్లు చేయుటకు జాలినవిగా నుండవు. ఒకనిని నీతిమార్గమును మీఱి చరింపకుండునట్లు వదలకుండునవి దైవభీతియు నీశ్వరానుగ్రహసంపాదనేచ్ఛయు. కాబట్టి మొట్టమొదట నెల్లవారికిని నిత్యానందాది కళ్యాణగుణపరిపూర్ణు డయిన యీశ్వరుడు లోకమునందున్నాడనియు, మనము యుక్తముగా బ్రవర్తించినయెడల పరలోకమున మన యాత్మలకు శాశ్వతానందమును దుర్మార్గమున సంచరించినయెడల దుఃఖమును కలుగుననియు విశ్వాసమును పుట్టించవలయును. అట్టినమ్మకమే లేనియెడల సదా సన్మార్గముననే ప్రవర్తించుట యెవ్వరికిని సాధ్యముకాదు. ఆవిషయమును బోధించునదియే మతము. మతమునువిడిచి నీతియు నీతినివిడిచి మతమును నెప్పుడును నిలువనేరవు గనుక నీతిమంతులనుగా జేయవలెనన్నచో విద్యార్థులకు భగవద్వి

షయముకూడ బోధించి పాపభీతియు నీశ్వరభక్తియుఁ బుట్టింపయత్నించుట యనివార్యకార్యము. అయినను మతవిషయములయందు జనులందఱును భిన్నాభిప్రాయము గలవారుగా నుందురనియు, మతమును బోధింపఁబూనిననో కలహములకును జనులకు దురభిప్రాయము కలుగుటకును కారణ మగుననియు, అందుచేత మతపుస్తకములను దొరతనమువారు పాఠశాలలయందు నేర్పింపఁ బూనుకొనకపోవుటయే యుచితముగా నున్నదనియు, కొందఱందురు. మతవైషమ్యాదికారణములచేతఁ గొన్నిమతముల ననావశ్యకముగాఁ జేర్పఁబడిన వాక్యములను బోధింపఁబూనినచో పరిజల కొకవేళ ద్వేషబుద్ధి జనించిన జనిఁచవచ్చునుగాని సర్వమతసారము లైనపారమార్థికసత్యములను బోధించిన నెవ్వరికిని వైషమ్యము కలుగదు. ముఖ్యములయిన విషయములలో నెల్లమతములును సాధారణముగా నేకీభావము చెందియే యుండును. దేవుఁ డొక్కఁ డనియు అతఁడు సమస్తకళ్యాణగుణపరిపూర్ణు డనియు నిత్యత్వసర్వశక్తత్వాది లక్షణములు గలవాఁ డనియు, మనయాత్మలు నిత్యము లనియు, మన మీలోకములోఁ జేసెడి పుణ్యపాపకార్యములకు ఫలముగా పరలోకమున మనకు సుఖదుఃఖములు కలుగు ననియు, లోకములో నున్నమతములన్నియు నేకవాక్యలగా ఘోషించును, అదేప్రకారముగా సత్యము, శమము, కరుణ, ఆర్జవము మొదలయినవి పుణ్యకార్యము లనియు, అసత్యము, ఆగ్రహము, హింస, కౌటల్యము మొదలయినవి పాపకార్యములనియుఁగూడ నన్నిమతములును రెండవమాట లేకుండ నొప్పుకొనుచున్నవి ఇట్టిధర్మములను వాని ననుసరింపక పోవుటవలనఁ గలిగెడినష్టములను దెలిపెడి స్వాభావికమతమును బోధించుటవలన నెవ్వరికిని పాఠశాలలమీఁద ననిష్టమును గలుగదు. బాలురకు ...

లాభమును గలుగును. బాలురకక్షరాభ్యాసకాలమునుండియుకొంచె ము కొంచెముగా నీతిమార్గమున వర్తింపవలసిన యావశ్యకమును భగవంతుని ప్రేమించురీతిని బోధించుచు వచ్చినచో వారు పెద్దవా రయినతరువాత మంచినడవడిక గలవారయి తమప్రవర్తనమువలనను వాక్యమువలనను పరులను సన్మార్గము నకుఁ ద్రిప్పుటయే కాక రాజద్రోహమునకు లోఁబడి లంచములు పుచ్చుకొనక తాము కొలు వున్న పనిలో నిష్పాక్షికముగా కార్యనిర్వాహణము చేయుచు ప్రభు భక్తికలవారై యుందురు మతములో క్రీస్తు, మహమ్మదు, విష్ణువు, శివుఁడు, మొదలయిననామములను రానియ్యక సర్వమతసమ్మతిము లైనసారాంశములను పాఠశాలలందు నేర్పించుటకుఁ దగినసదుపాయ ముల నేర్పచినయెడల దొరతనమువారు లోకమునకు మహోప కారమును జేసినవా రగుదురు. అట్లు చేయకపోవుటచే నిప్పుడు సాధారణముగా పాఠశాలలందుఁజదువుకొను బాలురు పలువురు నాస్తికులును పాపభీతిలేనివారును నగుచున్నారు ఈయనర్థమును వారించుటకయి ప్రభుత్వమువారు సాధ్యమయినంత శీఘ్రముగా పాఠశాలలో నీతిని భగవద్భక్తిని బోధించుపుస్తకములను నేర్పువిధుల నేర్పఱుతు రని కోరుచున్నాము.

---

## ఔషధదానము. [1881 వ సం॥ ఏప్రిల్ నెల.]

---

దానములని చెప్పబడునవి లోకములో ననేకము లున్నను, వానిలోనెల్ల విద్యాదానమును, ఔషధదానమును, అన్నదాన మును ముఖ్యములనబడునవి సమస్తదానములలోను విద్యాదా నము మిగులశ్రేష్ఠమయినది గాను, అటుతరువాత నౌషధ

దానమును, దానికిపస్త్రాన్నదానమును శ్రేష్ఠమయినవిగాను, ఉన్నవి విద్యవలన జ్ఞానమును, కీర్తియు, గౌరవమును, ఇహపరసుఖములుసుగూడఁ గలుగును గనుక విద్యాదానమును మించినదానము మఱియొకటి లేదని యెల్లవారికిని స్పష్టముగాఁ దెలియవచ్చును. దేహమారోగ్యదశయందున్న నేకాని యీలోకమునం దెవ్వరికిని నేసౌఖ్యమును గలుగదుగనుక, ఇహలోక సౌఖ్యమునకు ముఖ్యముగా నుండు నౌషధదానము విద్యాదానమునకంటె మిక్కిలియు శ్రేష్ఠమయిన దని బుద్ధిమంతులకందఱకును సులభముగాఁ దెలియఁగలదు. అన్నదానము ప్రాణము నిలుపుటకు ముఖ్యమయినదిగనుక, అదియు మిక్కిలి శ్రేష్ఠమయినదేగాని యౌషధదానమును మించినది మాత్రము కాజాలదు. ఒకానొకరోగముతో నున్న నిష్టపమునుగాని మానసికములగు తీవ్రవ్యాధులచే బాధపడుచు తీసుకొను మనుజునకు క్షుధగ అన్నదానముకంటె విద్యాదానమును నౌషధదానమును సర్వోత్తమములయితే యగుచు, ఇంకాలకర్మలోపమునకో గాని మనదేశమునందిన్నిదినములనుండి మిక్కిలి గౌరవింపబడునట్టి గాని యన్నదానములను జేయువారంత గొప్పగా నెంచఁబడువా రుండుటేగాక మిక్కిలి విద్యాదానము చేయువారు మిక్కిలి యశములుగాఁగూడఁ బరిగణింపఁబడుచున్నారు. విద్యాదానమును నౌషధదానమును జేయుచుండువారే యన్నదానములను జేయుటకు పూనుకొన్నదా మనదేశము ఇట్టియర్థము పోనఁబోకకు గాంచనము మనసైన యింతయాత్రలకు సుఖముకలుగఁ జేయునది విద్యాదానము, దేహములకు సుఖము కలుగఁజేయునది యౌషధదానము గాబట్టి యీరెండుదానములే సర్వోత్కృష్టము లయినవి. కన్యాదానములయందుఁ గొన్నివిశేషములుగల విషయమును

పాత్రాపాత్రవిచారము చేయవలసి యుండునుగాని దానముచేయుట కందఱును నర్హులుగానే యుందురు ఇష్టమున్న కొంచెముగానో గొప్పగానో యెల్లవారును నన్నదానము చేయుటకుఁ జాలినవారుగానే యుందురు పయిరెండుదానములవిషయములో మాత్రము దానము చేయుటకెల్లవారును శక్తులుగానుండఁ జాలరు బహుకాలము కష్టపడి విద్యాభ్యాసము చేసి యితరులకు జ్ఞానబోధచేయుటకు సమర్థుఁడయినవాఁడుమాత్రమే విద్యాదానము చేయ నర్హుఁడగును, చిరకాలము శాస్త్రాభ్యాసము చేసి వస్తుగుణములను శరీరతత్వమును దెలిసినవాఁడుమాత్రమే వైద్యమునకుఁ దగినవాఁడగును. అందుచేతనే నాగరికత గలసమస్తదేశములయందును నుపాధ్యాయులును వైద్యులును మిగుల సన్మానింపఁబడుచున్నారు. మనదేశమునందు మాత్రమే యితరవృత్తికిని పనికిరానియసమర్థులే యుపాధ్యాయత్వమునకును వైద్యమునకును గుదిరియుండుటచేత నావృత్తులయందుఁ బ్రవేశించినవారియందు గౌరవ మేమాత్రమును లేకపోవుటయే కాక జనసామాన్యమునకు వారియెడ లాఘవబుద్ధియుండఁ గలిగియున్నది. పాఠశాలలును, వైద్యశాలలును ప్రబలనారంభించిన తరువాత జనుల యభిప్రాయ మీవిషయమున నిప్పుడిప్పుడు కొంత మాఱుచున్నది రోగము వచ్చినవారందఱును నౌషధదానమునకర్హులే యని స్థూలదృష్టితోఁ జూచువారికి పయికిఁ గనఁబడును గాని, విచారించిచూడఁగా తక్కినదానములయందువలెనే యీదానమునందును పాత్రాపాత్రవిచారము చేయుట యావశ్యకమే యగును. ఏదానముగాని యశక్తులకు సాహాయ్యము చేయుటకొఱకే యుద్దేశింపఁబడెనుగాని శక్తిమంతుల కిచ్చి ధనాదులను కేవలము వ్యయము చేసికొనుటకే యుద్దేశింపఁబడలేదు. ఎవ్వఁడు మిక్కిలి బీదవాఁడయి

వ్యాధులచేతఁ బీడింపఁబడుచుండునో వారికిమాత్రమే యౌషధదానమునకు పాత్రులు. డబ్బుగాని తదితరులు కారు. ధనవంతులకు వ్యాధి సంప్రాప్తమయినప్పు డౌషధము నియ్యఁగూడదా యని యెవ్వరైన శంక చేయవచ్చును అట్టివారికి మందియ్యవలసిన దేగాని దానము చేయుటమాత్ర మావశ్యకము కాదు. దాన మనఁగా ప్రతిఫలము నొందక యుపకారార్థముగా నితరుల కిచ్చునది గాని ప్రతిఫలమును పొందియిచ్చినది కాదు. ధనికులు తమకు గావలసినమందులను కొనుటకు సమర్థులయి యుందురుగనుక అట్టివారికి మందులను విక్రయింపవలయును. ఈయౌషధదానముచేయుటకుసహితము మెల్లవారును సర్హులుగారని యీవలకే చెప్పియున్నాము. ఔషధదానము చేయఁబూనువాఁడు ముందు పుచ్చుకొనుపదార్థములయొక్కయు మూలికలు మొదలగునవానియొక్కయు గుణములను చక్కఁగాఁ దెలిసినవాఁ డగుటయేకాక శరీరతత్త్వమును రోగతత్త్వమును బాగుగ గ్రహించి రోగకారణమును దానికి తగినచికిత్సలును తెలిసి ప్రయోగించు నేర్పుగలవాఁడయి యనుభవశాలియై యుండవలెను, ఒకరీతి రోగమునకే యొకప్పుడు పనికివచ్చినమందు మఱియొకప్పుడు పనికిరాదు, పైత్యపు తలనొప్పికి పనికివచ్చెడు మందు శైత్యపు తలనొప్పికి పనికిరాదు, శైత్యపు శిరోవేదనకు పనికివచ్చెడు మందు ఉష్ణపు శిరోవేదనకు పనికిరాదు. రోగముయొక్కమూలమును తెలిసికొనక ప్రయోగించినమందు వ్యర్థమగుటయేకాక యొకానొకప్పు డనర్థదాయకమును నగును కాబట్టి వైద్యుఁడగువాఁ డిట్టి సూక్ష్మాంశములనన్నిటిని తెలిసినయత్యంతసమర్థుఁడుగా నుండవలెను ఇట్టిసామర్థ్యముగలవా రూర నెవ్వరో యొకరిద్ద ఱుందురుగాని పలువు రుండఁజాలరు, అందుచేత నట్టివైద్యులవలనఁ బొందవల

సినలాభ మందఱికి నన్నివిషయములయందును లభింపనేరదు ఏదో గొప్పవ్యాధి సంభవించునప్పుడు బైటివారిసాహాయ్య మవశ్యముగాఁ గావలసియుండును. తక్కిన స్వల్పవిషయములయందుఁ గొంతవఱకు వైద్యము తెలిసినవా రెవ్వరైనను పని చేయవచ్చును. అట్టివారు సదా యింట నుండువారుగా నుండవలెను. పురుషులు పయిపనుల యందుఁ దిరుగవలసినవారు గనుక స్త్రీలకుఁ గొంతవఱకు వైద్యమును నేర్పుట మంచిది ఎప్పుడు ఏవేళనో యింట నొకపిల్లవానికి కడుపో కాలో నొప్పిన, అట్టిసమయమునందు పురుషులెవ్వరు నింట లేకపోవుటయు సంభవింపవచ్చును అప్పుడాఁడువాండ్రు పిల్ల నింట దిగవిడిచి వైద్యుని వెదకుకొనుచు నూరివెంట బయలుదేఱుటకంటె వారు సాధారణమైన వ్యాధులకుఁ దగినచికిత్సలు తెలిసినవారైన నెంతయు క్షేమముగా నుండును ఈసంగతులను చక్కఁగా నాలోచించి మనవారు స్త్రీలకు • వైద్యశాస్త్రవిషయములను, పారిశుద్ధ్యవిషయమును, ఆహారశుద్ధివిషయమును, గొంతవఱకు నేర్పింపఁ బ్రయత్నింతురని నమ్ముచున్నాము.

---

## సుజ్ఞానము [1881 వ సం॥ ఏప్రిలు నెల]

లోకములో నిజ మయినసౌఖ్యమును పొందఁగోరువా రందఱును ముందుగా సుజ్ఞానము సంపాదించుకొనఁ బ్రయత్నపడవలయును. మంచిజ్ఞానము లేనివారి కెన్నటికిని నిక్కమయినసౌఖ్యానందములు కలుగనేరవు. కేవల జ్ఞానమువలననే సమస్తసుఖములును గలుగునని కొంద ఱభిప్రాయపడుదురుగాని యది సరికాదు సుజ్ఞాన మున్నందునకు ఫలము సుచరితను కలిగి యుండుటయే జ్ఞానమువలన కార్యా

కార్యవివేకము కలుగును గనుకను, కార్యాకార్యవివేకముదుష్కర్మ లను త్యజించి సత్కర్మల ననుష్ఠించుటకు తోడుపడును గనుకను, సత్కర్మాచరణము సకలసుఖప్రద మగును గనుకను, సుఖానుభవ మున కయి జ్ఞాన మావశ్యకముగా కావలయునే కాని వట్టిజ్ఞానము వలన నేమియు ప్రయోజనము లేదు. ప్రవర్తనము తిన్నఁగా లేక పోవునేని జ్ఞాన మెంత కలిగి యున్నను, అది యంతయు బూడిదఁగో పోసినపన్నీరే యగును. మనుష్యుఁడు సంపాదింపవలసినజ్ఞాన మెప్పు డును క్రమ మయినదిగా నుండవలెను. దుర్జ్ఞానము కలిగియుండుట కంటె నజ్ఞానమే చాల మేలయినది జ్ఞానము లేకపోయినంతమాత్ర మున నెవ్వఁడును పర్వతము లాకాశమున గంతులువైచు ననికాని నదులు మాటాడుననికాని తలఁపఁడు. మనలో కొన్నిగ్రంథములు చదివినంతమాత్రమున నదులును పర్వతములును సంసారము చేసి బిడ్డలను గను ననువిపరీతజ్ఞానముసహితము కలుగును అట్టివ్యత్య స్త మయిన తెలివి కలుగుటకంటెఁ దెలివి లేమియే వేయిమడుఁగులు శ్రేయోదాయక మని చెప్పవలసి యున్నది అందుచేత మనము పుస్తకములయం దున్నదంతయు మంచిదే యని భ్రమపడక యుక్తా యుక్తవిచారము చేసి విపరీతాంశములనుబోధించుదుష్టగ్రంథములను విడిచి సదంశములను బోధించెడి యుత్తమగ్రంథములనుమాత్రమె యభ్యసించుచు రావలయును. కేవల పుస్తకములను జదివి యలవ రించుకొనుదానికంటె ననుభవమువలన సంపాదించుజ్ఞానమే బహువిధ ముల మేలయినదిగా నుండును. కాఁబట్టి బహువిషయములయందు తనబుద్ధిని వ్యాపింపఁ జేసి తత్త్వవిచారముచేసి సత్యమును గనుఁ గొనుచుండుట యత్యంతావశ్యకము. ఎంత విమర్శచేసి జ్ఞానము సంపాదించుకొన్నను, తనకుటుంబమువారిని తాను కలిసిమెలఁగెడు

జనులనుగూడ జ్ఞానవంతులనుగాఁ జేయక సుఖము ననుభవింపఁ జాలఁడు. అట్టివారు మూర్ఖులుగా నుందురేని, తెలివిగలవారి సుచరితలకుఁ బ్రతిబంధకారు లయి వారు మనోవేదనముకలిగింతురు. కాఁబట్టి బుద్ధిమంతు లయినవా రందఱును తాము సత్ప్రవర్తనమును కలిగి బాగుపడఁ దలఁచెదుపక్షమున, ముందుగాఁ దమకుటుంబములోని స్త్రీలు మొదలగువారిని పిమ్మట తమచుట్టు నుండుజనులను విద్యావంతులనుగాను ఉచితానుచితవివేకము గలవారినిగాను జేయవలయును. పురుషుఁ డెంత విద్యావంతుఁ డయి నాగరికుఁ డయి క్రూరము లయినయాచారముల నెన్నిటిని మాన్పఁ దలఁచుకొన్నవాఁ డయ్యును, ఇంట స్త్రీలు విద్యాగంధము లేమిచే మంచిచెడ్డలు తెలియక మూర్ఖాచారమునే యెన్ని చెప్పినను మానక యాచరించుచు వచ్చుటవలన నాతఁడు చేయుసత్ప్రయత్నము లేమియు సాగక లోపల నెంత యాలోచన యున్నను పయికి మూర్ఖులతో సమానముగానే ప్రవర్తింపవలసినవాఁ డగు చున్నాఁడు. బయల నున్నంతసేపును మంచి మార్పులవిషయ మయి యుపన్యాసములు చేయుచు తాము నాప్రకారముగానే ప్రవర్తించుటకుత్సాహము గలవారయి యింటికిఁబోయి సద్విషయములను బోధించుట కయి నిశ్చయించుకొని సంతోషించుచు మూఢురాండ్రయినయాడువాండ్ర ముందఱ తమమాట లన్నియు చెవిటివారిముందఱ చేసినశంఖధ్వనులు కాఁగా వారిని సన్మార్గమునకు మరలింపలేక యెంతమంది తాముకూడ నిష్టము లేకపోయినను వారి మార్గమునే యనుసరింపవలసినవారయి యిల్లొకయడవిగాఁ దలఁచి నిరుత్సాహు లయి యూరకుండు చున్నవారు కారు? ఎంతమంది భార్యలు మూర్ఖపిశాచావేశముచేత దురాచారములం దగులుకొని యుప్పునపిండిము ప్రతిదినమును కడిగి పాడుచేయుచు నాచార మని

చెప్పి వెలుపల తిరిగితిరిగి యలసి యిల్లుచేరిన మగలపయి పేడనీళ్ళను ద్రిమ్మరించువారు లేరు? ఇట్టివన్నియు స్త్రీలను విద్యావతులను జేసినఁగాని మాన నేరవు. అప్పుడుగాని పురుషుఁ డేమార్పు చేయుటకును సమర్థుఁడు కాఁడు అట్టిమార్పులను జేసినఁగాని కుటుంబమునకు నిజ మయినసుఖసంతోషాదులు గలుగవు స్త్రీలు మంచివిద్య నేర్చినవా రయి రేని సమస్తసత్కార్యములయందును పురుషులకు తోడుపడి మంచియాలోచన చెప్పుచు సహాయురాండ్రగుటయే కాక, బిడ్డలనుసహి తము మొదటినుండియు సన్మార్గమునకుఁ ద్రిప్పి వారి దేహారోగ్యాదులవిషయ మయి మంచిశ్రద్ధను పుచ్చుకొనుచు గృహకృత్యనిర్వహణమునందు పురుషుల కేమియు శ్రమనీయక కలహములు మాని యిల్లొకస్వర్గముగా నుండునట్లు చేయుదురు అట్టివిద్యావతులును గుణవతులు నగుభార్యలను తోడ బుట్టినపడుచులను తల్లులను కూఁతులను గలవారిభాగ్యమే భాగ్యము, అట్టివారే యీలోకమున సుఖులని చెప్పఁదగినవారు కాఁబట్టి యెల్లవారును స్త్రీవిద్యాభివృద్ధి చేయుట కయి తమశక్తి నంతను వినియోగింపవలయును. ఒక్క కుటుంబములోనివారుమాత్ర మిట్లున్నను, ఇరుగుపొరుగుల నుండెడు వారు మూర్ఖశిరోమణులే యయి యున్నయెడల ఆకుటుంబమునకు కలుగవలసినంతసుఖసంతోషమును కలుగవు జనులు మూర్ఖులుగా నున్నచో నెవ్వరయినను తెలిసినవా రున్నను వారిప్రయత్నములను సాగనియ్యక వారిసదుద్దేశములను విపరీతముగా గ్రహించుచు వారిని పరిహాసించుచు వచ్చుటయే కాక వారి కేవిధముగా నయినకీడు చేయుటకుసహితము చూచు చుందురు, అట్టివారు తమ కెంతకీడు కలుగుచున్నను, పూర్వాచారము నే పట్టుకొని కుందుచుండుచు నెంతమేలు గలిగించునది యయినను నూతనాచారమును తా మవలంబింపని క

యితరులను నవలంబింపనీయక సర్వవిధముల దేశాభివృద్ధికి విఘాతము చేయువారుగా నుందురు. ఇట్టియనర్థములు మూడుటకెల్లను ముఖ్య కారణము వారి గాశ్రయించి యున్నమూర్ఖతయొక్క ప్రభావమే. సువిద్యాప్రయోగముచేఁగాని వారి నవహించి యున్న మూర్ఖత్వాంధకారమును వదలించుటకు శక్యము కాదు గాని వదలించిన గాని ఏ యందఱును దేశముయొక్క యోగక్షేమములకయి యైకమత్యము గలిగి పాటుపడుచు దానిని మంచిదశకు తీసికొనివచ్చుటకయి సమర్థులు కాఁజాలరు ఇప్పుడు జనులలో మూర్ఖత్వము బలిసి యుండుటచేత వారిక్షేమమునిమిత్తమయియే యెంతమంది మహానుభావులు వారిలోని నష్టకరము లయినదురాచారములను మాన్పుటకయి విశ్వప్రయత్నములు చేసియు విఫలమనోరథులు కావలసినవారగుచున్నారు? కాబట్టి జనసామాన్యములో నేసదాచారమును ప్రతిష్ఠింపవలయునన్నను ముందుగా జనులలో విద్యాభివృద్ధి కలిగించు ప్రయత్నము చేయవలయును.

---

## దేశాభివృద్ధి ప్రయత్నము. [ 1881 వ సం॥ మెయి నెల ]

లోకములో దేశాభివృద్ధివిషయమయి ప్రయత్నము చేయువారితరు లందఱును తమపక్షమునకు వత్తురని నమ్మికొని వారికొఱకెప్పుడును వేచి యుండరాదు. జగత్తులోనివా రందఱు నేకాభిప్రాయముకలిగి యుండుట యెప్పుడును సంభవింపనేరదు, అట్లుసంభవించు నదేని సాధ్య మయ్యేనేని లోకములో నిప్పు డిన్నిమతములును జాతులును నుండకపోయియే యుండును అందుచేతను దేశముయొక్క లాభమునకయి పూర్వాచారమునకు విరుద్ధముగా నున్నపనిక పూనుకొన్నపక్షమున, తలపెట్టినపని యెంత సర్వోత్తమ మయినదయినను దాని కించుమించుగా నందఱును ప్రతిపక్షులుగానే యుందురు ఎవ్వరో

తెలిసినవారు కొందఱనుకూలురుగా నున్నను వారుసహితము లోకమునకు వెఱచి పయికి రాకయే యుందురు అట్లున్నప్పుడు తమపూనికను వదలివేయక పని చేయుటయే నిజమయినపౌరుషము అందఱు నేకీభవించి యున్నపని చేయుటలో ధైర్యసాహసములును లోకోపకారపరాయణత్వమును నెక్కడ వెల్లడి యగును? పలువురుప్రతిపక్షులుగా నున్నను జడియక దైవముఖమునుజూచి పని చేయువారు మాత్రమే లోకోపకారమును జేయుట కర్హులు. వారికి కోపము వచ్చునో వీరి కత్రుప్తికలుగునోయని భయపడువారేమియుఁ జేయుటకు సమర్థులుకారు అట్టివారు జను లాడించిన ట్లెల్లను నాడుచుండెడి బొమ్మలవంటవారే కానిసత్యమైన యిశ్వర్యమును స్థిర మయిన యుచితానుచితవివేకమును న్యాయమార్గానుసరణమును గలస్వతంత్రమానవులు గారు, అట్టివారు మనుష్యునికోపమును క్షణభంగురము లయినయల్పసుఖవైకల్యమునకును భయపడువారేకాని లోకాధిపతుల కెల్లను నధిపతి యగుపరమేశ్వరునియాజ్ఞ నతిక్రమించుటకయి భయపడి యామహామహుని యనుగ్రహ సంపాదనమునకయి పనిచేయువారు కారు జనసామాన్యముయొక్క యభిప్రాయమును గొనియే ప్రవర్తింపఁ జూచువారు వేయిమంది చేరినను వారొకఘనకార్యమును చేయఁజాలరు, ప్రజలకు భయపడక పరమేశ్వరునకొక్కనికే భయపడుచు తనకువిధి యయినకార్యమును నిశ్శంకముగా జేయువాఁడొక్కఁడయినను వారు వేయిమంది చేసెడికార్యమునకన్నను గొప్పకార్యమును చేయవచ్చును సత్కార్యమని తనమనస్సునకు దృఢముగా తోఁచినదానిని లోకోపకారార్థముగాఁ జేయఁదలంపుకొన్నవాఁడు తనయుద్దేశము నెఱిఁగి చేసినపనిని మెచ్చి

శాశ్వతఫలము నిచ్చుసర్వలోకాంతర్యామి యగునపరమేశ్వరుఁడు ప్రాపయి యుండి సదా ప్రోత్సాహపఱచుచు చుండఁగా నేమియుఁ జేయుటకు శక్తులుగాని సామాన్యమానవులు తనకు తోడు లేరని సందేహింప నేల? ఎవరితోడ్పాటు లేకపోయినను సర్వశక్తుఁడయిన భగవంతునితోడ్పాటొక్కటి చాలదా? మనహిందూదేశ మిప్పు డాచారపిశాచమునకు లోఁబడి పూర్వపు మహోన్నతదశను పోఁగొట్టుకొని సర్వవిధములచేతను మిక్కిలి హీనదశయం దున్నది. అట్టి దేశము నీదుర్దశనుండ యుద్ధరించి పూర్వస్థితికిని యుత్కృష్టస్థితికి తీసికొని వచ్చుటకయి యనాచారపిశాచముచేత యుక్తాయుక్తవివేకము చెడి యున్న జనులమాట పాటింపక యొక్క భగవంతునిప్రాపును మాత్రమే నమ్ముకొని యాతని దివ్యాధికారమును స్థాపించుటకయి సాహసముతో నాచారమనెడి ద్రోహిని జనులహృదయపీఠముల నుండి పడఁద్రోచి పాఱఁదోలుటకయి ధ్వజమెత్తుటకు దేశాభిమానులు కావలెను. మొట్టమొదట నాచారమునకు దాసులగువా రెంతమంది యెన్నివిధములచేత నెదిరించినను, ఆనపాయుఁడయిన నున్న భగవంతుని బలముచేత నట్టివారి నందఱిని క్రమక్రమముగా సూర్యకిరణములు చీఁకటిని పాఱఁదోలునట్లు సందులకును గొందులకును తోలివేసి కడపట భగవంతుని నిర్మలాధిపత్యమును స్థాపించుటకు శక్తుఁడగును. యుక్తాయుక్తవివేకము గలిగి సత్యమును ప్రవర్తింపఁ జేయుటకు వెనుకతీయని ధైర్యవంతులారా! నిరంతరము సృష్టిపదార్థము సహితము విడువక ప్రవహించుచు స్థిరముగా నాటుకొనియుండు మహావృక్షములను సహితము వేళ్ళతో పెల్లగించుచుండఁగా, మీరు విడువక పనిచేయుచున్నచో మానవహృదయములు కరఁగకపోవునా? ప్రస్తుత దుర్వారమునను నిరాశనొందక వర్తింతురా యని నా యాశ, మీకు

విధియైనకార్యమును మీరు మానక చేయుచుండుఁడు మిమ్ము మొదట దూషించినవారే కొంతకాలములో మిమ్ముఁజేరి మిమ్ము భూషించెడివారగుదురు ఏకాలమున నైఁగాని పూర్వాచారమునకు విరుద్ధముగా మార్పులను గలుగఁజేయఁబూనినవారిని జను లందఱును దూషింపకుండలేదు వారు తమయుద్యమమును మానక కొనసాగించుటచే వారిప్పుడు మహానుభావులుగా నేర్పడిరి. ఆరంభములో మీప్రయత్నము లొకవేళ కొనసాగక పోయినను మీపూనికను విడువకుఁడు. మీరు గ్రంథములను వ్రాసియు ఉపన్యాసములను జేసియు, జనులకు బోధించియు, మీరు ప్రవర్తించి చూపియు, విడువక మీప్రయత్నముయొక్క యుపయోగమును లోకమునకుఁ జూపుఁడు తరువాత మీప్రయత్నముల నీశ్వరుఁడే సఫలముచేయును.

---

## అతిబాల్యవివాహము. [1881 వ సం॥ జూన్ నెల]

పదిదినములక్రిందట భానువారమునాఁడు అతిబాల్యవివాహములు మాన్పుట కయి యీపట్టణములోనే సభ జరిగిన దనియు, ఆసభలో నున్నవా రందఱును కన్యల కెనిమిది సంవత్సరములు రాక మునుపు వివాహము చేయకుండవలయు నని నిశ్చయించి రనియు, గతవారపత్రికయందు వ్రాసియున్నాముగదా? ఈరీతిగానే పూనా నగరములోకూడ నొకసభ జరగి యచ్చటివారు పదిసంవత్సరముల యీడు రాకమునుపు కన్యలకు వివాహము చేయకుందునట్లు సమాఖ్య పత్రికను వ్రాసికొని తత్క్షణము రెండువందలమంది గొప్పవా రందులో సంతకములు చేసిరి. అందులో పట్టణములోనివారును తదితరులను సంతకములు జేసి తామాప్రకారముగా నడుచుకొనుటయే కాక

యితరులనుకూడ నడిపింప బ్రయత్నింతు రని వినుచున్నాము వారు నిర్ణయించుకొన్నవయస్సు మిక్కిలి యుక్తముగా నున్నదని భావించుచున్నాము మనపట్టణములోనివారుకూడ మరల నీసంగతి చక్కఁగా నాలోచించి మొదట నిర్ణయించుకొనట్టుగా చిన్నదానికెనిమిదిసంవత్సరములవయస్సు వచ్చినతరువాతనే వివాహము చేసెదమనుటకు మాఱుగా పదిసంవత్సరములవయస్సు రాకమునుపు వివాహముచేయ గూడ దని మార్చుకొన్న నెంతయుచితముగా నుండును. అక్కడివారు పురుషులకు పదియాఱుసంవత్సరములు కూడ రాకమునుపు వివాహముచేయ గూడదని నిర్ణయించుకొన్నారు ఆవిషయమున నిక్కడివారుకూడ నదేప్రకారముగా నియమముచేసికొ వచ్చును.

సర్వత్ర స్త్రీపునర్వివాహము వ్యాపింపని యీకాలములో కన్యలకు సాధ్యమైనంత యాలస్యముగా వివాహము చేయుట యుక్తతమము. అదిగాక అతిబాల్యవివాహమువలన వధూవరుల కిద్దఱకును మితిమీఱిననష్టము లున్నవి చిన్నతనములోనే వివాహము చేయుటచేత వరులకు విద్య నశించును చదువుకోఁదగిన కాలములోనే సంసారముమీఁదపడుటచేత పెద్దపరీక్షలకు చదువుకొనుటకు వీలులేక యల్పము లైనయుద్యోగముల కాశపడి చదువు మానుకోవలసినవా రగుచున్నారు, చిన్నతనములో నే భార్యాపుత్రాదులను పోషింపవలసినభారము మీఁదపడుటచేత పలువురు బాలురు నిరుత్సాహులై వారిపోషణార్థమయి యక్రమములకు లోఁబడి యేరీతినైనను ధనార్జనము చేయవలసివా రగుచున్నారు. అందుచేత పలువురు నీతిమార్గము విడిచి తిరుగుట సంభవించుచున్నది. తగినంతవయస్సు రాకమునుపే భార్య లెదిగి కూర్చుండుటచేత వారితో సంసారము

చేయువారు బలహీనులయి ఘనకార్యములకు పనికిరానివారుగాను దీర్ఘాయుష్మంతులు కానివారుగాను నగుచున్నారు బుద్ధిబలము దేహబలము ననుసరించియే యుండును గనుక, అట్టివారు మనోదార్ఢ్యము గలిగి గొప్పసంగతుల నాలోచించుటకు సహితము పనికిరానివా రగుచున్నారు. స్త్రీలకు పిన్నవయసులోనే సంతానము కలుగుచుండుటచేత, అకాలమునందు కాచినకాయలవలె పిల్లలును బలహీనులుగాను రోగపీడితులుగాను నుందురు, కొందఱుపురిటిలోనను మఱి కొందఱు కొంతకాలము పెరిగియు చచ్చి పిన్నవయసులో నున్న తల్లిదండ్రులకు వృధా దుఃఖమును తెచ్చిపెట్టుదురు అట్టివంటి సంతానమువలనపిన్నయీడులో నున్నతల్లులకును దేహదౌర్బల్యము కలుగుటయు వయసులోనే ముసలితనము వచ్చుటయు నల్పాయుష్మంతురాండ్రగుటయు సంభవించుచున్నది. మిక్కిలి చిన్నతనములో వివాహమగుటచే వధూవరులలో నెవ్వరికైన నంగవైకల్యముగాని తీఱనివ్యాధిగాని సంభవించినయెడల వారన్యాయముగా కష్టపడవలసినవారగుదురు కాలవశముచేత వారిలో నెవరికైనను మరణము సంభవించినయెడల వివాహము నిమిత్తమయిన సొమ్మంతయు వ్యర్థ మగుటయేకాక వారు తీఱనిదుఃఖములపాలు కావలసినవారగుదురు ఈరీతిగా బాల్యవివాహములవలని నష్టముల నాలోచింపబూనినయెడల మితిమీఱియుండును. కాబట్టి మనవారందఱును చక్కఁగా నాలోచించుకొని పదియేండ్లు రాకమునుపు కన్యలకు వివాహము చేయకుండ కట్టుదిట్టములు చేసికొని యాప్రకారముగా నడపవలయును. అప్పుడు పదిసంవత్సరములలోపలనె రజస్వలగువారిగతి యేమికావలయునని కొంద ఱడుగవచ్చును పదియేండ్లు దాటినదానికేగాని రజస్వల యనుమానము లేదని మనశాస్త్రమే స్పష్టముగాఁ

చెప్పుచున్నదిగనుక, ఆయిబ్బంది యేమియు సంభవింపదు. యుక్తవయస్సువచ్చినతరువాతనే కన్యలకు వివాహము చేసెడిసదాచారముపూర్వము బ్రాహ్మణేతరులయం దంతటను వ్యాపించియుండెను ఇప్పుడు తక్కినవర్ణములవారుసహితము బ్రాహ్మణులు చేయుచున్నందున నది యేమో సదాచారమనుకొని యుక్తాయుక్తవిచారము లేక మిక్కిలి పసిపిల్లలకే వివాహములు చేయుచున్నారు బహునష్టకర మయిన యీయనుచితాచారమును [illegible] బ్రాహ్మణేతరులనిందు మూలమునఁ గోరుచున్నాను.

ఇప్పుడు కన్యలకుఁగాని బాలురకుఁగాని మిక్కిలి పసితనములో వివాహము చేయువారు తమకు వచ్చు మంచిసంబంధములు ముందు మించిపోవుననియో, చిన్నతనములోనే వివాహము జరిగిన వేడుకలు చక్కఁగా నుండుననియో, పెద్దవారివివాహముతోనో మఱియేశుభకార్యముతోనో చిన్నవాండ్ర పెండ్లికూడ చేసిన కర్చు తగ్గుననియో, వృద్ధు లయినతల్లిదండ్రులో మఱియెవ్వరో చూడవలెననియో సాధారణముగా నాలోచించుకొందురుగాని యన్నిఁటికంటెను ముఖ్యమయిన వధూవరుల సౌఖ్యమునుగూర్చి సరిగా నాలోచింపరు. వివాహము వట్టివినోదము కాదు, వధూవరులు యావజ్జీవము పొందవలసిన సుఖదుఃఖములు వివాహముమీఁదనే యాధారము గొనియుండును కాఁబట్టి కార్యగౌరవమునుబట్టి చక్కఁగా యోచించి తమ కప్పుడు కలిగెడి యల్పసదుపాయములను పాటింపక కన్యావరుల సౌఖ్యస్థితినే మనసునం దుంచుకొని బాలికలకు పదిసంవత్సరములవయస్సు రాకముందును బాలురకు పదియాఱు సంవత్సరములయీడు రాకముందును వివాహము చేయకుండుట కయి నిశ్చయము చేసికోవలయును. దీనితోనేసంబంధించినకన్యాశుల్కమును మాన్పించుటయేక ముసలి

వారును పసిపిల్లలను వివాహమాడుచుండుదురాచారమును మాన్పుటకయి కూడఁ బ్రయత్నింపవలయును ఈపత్రిక చదువువా రందఱును నిట్టిసభలను ప్రతిగ్రామమునందును స్థాపింపయత్నముచేయుదురని కోరుచున్నాము.

---

## వివాహవ్యయము. [1881 వ సం॥ జూన్ నెల.]

వివాహముయొక్క యుద్దేశము కన్యావరులు యావజ్జీవమును సర్వవిధముల సుఖింపవలయు ననియే కాని యాకాలపువినోదము మాత్రము కాదు లోకములోని యొడంబడిక లన్నియు నందుఁ జేరినవారిని కొంతకాలమువఱకు బద్ధులనుజేయునవియే కాని యెల్లకాలమును వారిని బద్ధులనుచేయునవి కావు, వివాహబంధము మాత్ర మట్టిది గాక వధూవరులను యావజ్జీవమును సమస్తవిషయములయందు నన్యోన్యసహకారులుగా నుండునట్లు బద్ధులనుజేయును. కాఁబట్టి వివాహబంధము నేర్పఱుచునప్పుడు చక్కఁగా నాలోచించి కన్యావరుల సౌఖ్యమును మనసునం దుంచుకొని మిక్కిలి జాగ్రత్తతో పని చేయవలయును. ఆచారమహిమచేత మనవారు సర్వసాధారణముగా దంపతులయొక్క భవిష్యత్సుఖమును గూర్చి యించుకయు విచారింపక తాత్కాలికపువేడుకనుమాత్రమే ముఖ్యముగాఁ జూచుకొనుచు తమవేడుకలకొఱకును పామరుల మెప్పుకొఱకును విశేషధనమును వ్యయ పెట్టుచున్నారు మిక్కిలి విత్తవంతు లయినను తమ ధనము నంతను నొకపెండ్లికార్యమునకు వ్యయపెట్టుట యంతమంచి కార్యముగాఁ గనుపట్టదు ధన మధికముగా నున్నచో మంచినీళ్ళు లేనిగ్రామాదులలో చెఱువులు మొదలగునవి త్రవ్వించియు, ఇఁక ను

తైనధర్మకార్యములను చేయుచియు, తమధనమును లోకోపకార కృత్యములకయి సద్వినియోగముచేసి యావివాహకార్యముయొక్క సూచనార్థముగా వానికి కన్యాప్రదాతలయొక్క గాని వరులయొక్క గాని వారిపితరులయొక్క గాని నామము నుంచవచ్చును. ఒకవిధమున ధనికు లయినవారు తమధనము నేవిధమున వెచ్చపెట్టినను గొంత బాగుండునుగాని, వారినిజూచి బీదవారుసహాతము తాము ను ధనికుల వలె పేరుపొందవలెనని ఋణములుచేసియు మాన్యములును మళ్ళను తాకట్టుపెట్టియు దుర్వ్యయముచేయుట యెంతమాత్రము నర్హాకార్య ముగాఁ గనఁబడదు. ఆధనముతో పెండ్లికూఁతులున కాభరణములు చేయించి పెట్టినను, పెండ్లికుమారున కరణమునిచ్చినను, వధూవరుల పేర భూములు కొనియిచ్చినను, వారు చిరకాలము సుఖపడుచుం దురు. అట్లుగాక వ్యర్థడంభమునకయి ధనమును పాడుచేయుటచేత దంపతులు బీదలయి తిన్నఁగా నన్నవస్త్రములకు లేకయు, ఋణబాధ లకు లోనయియు, బహువిధకష్టములకు లోనుగావలసినవా రగుదురు. కులమువారు తృప్తికయి పెండ్లిదినములలో విచ్చలవిడిగా ధనవినియో గముచేసి తలయెత్తుకొనక తిరిగి మఱునాఁటినుండియు నప్పులలోముఁగి తేలలేక యెల్లకాలమును గలవంచుకొని మెలఁగుటకంటె నానాలుగు దినములు నెట్లయిన నొదిగియుండి లోభియని కులమువారు దూషిం చుమాటలను పాటింపక తరువాత కలకాలమును తలయెత్తుకొని సుఖ ముగా బ్రతుకుట యెంతయుత్తమకార్యము? తరువాత కష్టములకైన నోర్చుకొని ధనమును పోఁగొట్టుకొనుటకు చేసెడిపనియైన నుత్తమ మైనది కావలెను అదియును లేదు మనము చేసెడుధనవ్యయము విస్తారముగా నన్నదానముక్రిందను భూరిదానముక్రిందను నగును అట్టిభోజనములకు వచ్చువారిలో ముప్పాతికమూఁడువీసము లన్నాతు

రులుగా నుండుబిసవారుగా నుండక ధనము కలిగియు పరాన్నము చేతనే శరీరమును పెంచుకొనుట కలవాండ్రుపాడి తిండికయియూరూరం దిరుగుచుపోవురులుగా నుందురు అట్టివారికి జేసినయన్నప్రదానమంతయు బూడిదలో పోసినపన్నీరువంటిదే కాని యంతకంటె మేలైనది కాదు వేడుకనిమిత్తమయిన భోజనములు పెట్టుపక్షమున ముఖ్య బంధువులకును మిత్రులకును సంతోషకార్యముగనుక విందులు చేయ వచ్చును పరమార్థికముగా కలిగనపక్షమున, తిండికి గడవక నిరుపేదలుగా నుండువారు యోగ్యుల కన్నము పెట్టవచ్చును అంతే కాని యీరెండు తెగలలోం జేరనియల్లరిమూకం కెల్లను వీధులు గట్టించి యన్నసత్రములు వేయించుట నిష్ఫల మగుటయేకాక యొకానొకప్పుడనర్థదాయకముకూడ నగును.

భూరిసంభావన యిచ్చుట పయిని జెప్పిన దానములకంటెనుహీనమైనది అందువలన దాతకును ప్రతిగ్రహీతకునుగూడ సంతోషము కలుగదు. విద్వాంసులనువారు సాధారణముగా నిట్టిసంభావనకురారు. సత్రములయందు తినియూరూరం దిరుగుచుండెడిమూకలే బహుదూరమునుండి స్వల్పధనమునకాశపడి వత్తురు ఎంతడబ్బిచ్చినను మఱింత యియ్య లేదని దాతను తిట్టుదురు. నిజముచేత తలయొకటికి రూపాయచొప్పున నిచ్చినను పుచ్చుకొనువారిబీదతనము తీఱదు అందువలన వారి కంతగా ప్రయోజనమును గలుగదు దాతకుమాత్రము మందువలనవిశేషధనము వ్యయమగుటయు నొకానొకప్పుడు బీదవాండ్రగుటయు ఋణములపాలగుటయు గూడ తటస్థించుచున్నది అనేక సంస్థానాధిపతులును వివాహసమయములయందుం జేసెడియీ భూరిసంభావన చేతనే తమ హస్తసంపత్తును పోంగొట్టుకొని కూటికిపేద లయినవారున్నారు. ఇదిచాలవఱకు కపటప్రదానము నగుటచే నిందువలన పరలోకసుఖము

కలుగు నన్నమాటసున్న ఇహలోకమునందు మొదలే సుఖములేదు. సంభావననిచ్చి బ్రాహ్మణోత్తములచేత తిట్లు తిననివాని నెందును గానము. అట్టివారు చేసెడియాశీర్వాదములు తొమ్మిదవయట్టము తోడనే దాత వారిచేత దెబ్బలు తినకుండ బయలకు వచ్చెనా యాతఁడు మిక్కిలి యదృష్టవంతుఁడు. కొన్నిసమయములయందు వారు పెండ్లివారితోరణములు తెంపియు తలుపులు బద్దలుకొట్టియు నానామాంగళ్యములును జేయుదురు ఈనడుమ నమలాపురములో జరగినవివాహమునకు వెళ్ళినవారికందఱికి నీసంగతి చక్కఁగా తెలిసి యుండును. ఇప్పుడు మాపట్టణములో గొప్పవివాహ మొక్కటియగు చున్నది గనుక, ఇంకేమి జరగునో చూడవలసి యున్నది ఇహపర దూర మైనయీదానమును జేసి ధనమును వ్యర్థపుచ్చుటకంటె నిజ మయినవిద్వాంసులకును బహుజనోపయుక్తము లయినసత్కార్యముల నిమిత్తమును నీధనములోఁ గొంత యైనను వినియోగపఱిచిన నెన్ని రెట్లు బాగుగ నుండును ?

మూఁడవ విధమయినవ్యయము పెండ్లికివచ్చినబంధుల కెల్లను బట్టలు కట్టఁబెట్టుట ఇదియు శోకవిధ మైనదుర్వ్యయమే ఈకార్యము నిమిత్త మయి కట్నపు గుడ్డ లని యొకవిధ మయినచౌకబట్టలు విక్రయింపఁబడును కొనువారికి ధనము వ్యయ మయినను కట్టుకొనువారి కాబట్ట లెందుకును పనికిరావు. బట్టలిచ్చెడి యీదురాచారముమానిన యెడల కొంతకర్చు కూడివచ్చును ఈయాచారముతోడనేవివాహ సమయములయందు బంధువులు కట్నములు తెచ్చెడియాచారము నుండి పోవలయును. కలిగినవా రెవ్వరైన మిక్కిలి దగ్గఱబంధువు లకును మిత్రులకును మంచిబట్టలు పెట్టవచ్చును మనలోని చదువు కొన్నవా రంచఱును జేరి వివాహాది శుభకార్యములయందు సాధ్య

మయినంతవఱ కర్తవ్యములను త్గ్గించుట కయి ప్రయత్నించి ముందుగా లో [illegible] పిం [illegible] గులచేత చేయింపవలయును

---

## దేశాభివృద్ధి [illegible] [1881 వ సం॥ జూన్ నెల.]

ఎంతకాలమునకు [illegible] లేక సదా యేకరీతిగా నుండునవి తిర్యగ్జంతువులు [illegible] గులవలెగాక యంతకంతకు [illegible] నాభివృద్ధిని [illegible] యము పొందుచుండుట మానుష ధర్మము. అభివృ [illegible] లేక యెప్పుడును నొక్కవిధము గానే యుండు నేని, [illegible] పశ్వా [illegible] లకన్నను నికృష్టుం డనియు [illegible] దు ఖవంతుం డనియు [illegible] యున్నది. కాబట్టి మానవజన్మ మెత్తినవాం [illegible] నమును పొందు చెందించుకొనుట కయి ప్రయ [illegible] వలయును తా నొక్కండు యాంత్రిము [illegible] చుట్టినుండువాడు మూర్ఖ శిరోమణులుగా [illegible] మయి సౌఖ్యము కలుగ నేరదు. మనసౌఖ్య [illegible] ధుమితా మల ననుసరించియే యుండును. కాబట్టి [illegible] సౌఖ్యము ననుభవింపం దలంపుకొన్న వాండు సాధ్యమైన [illegible] నందఱిని జ్ఞాన వంతులనుగాం జేయ [illegible] లయును అట్లు లేకపోయెనేని తాను విద్యావంతుండై [illegible] జేయం బూనుకొన్నను, తోడివారు [illegible] గౌరవమును [illegible] సకలోపాలి నంత యుక్తము [illegible] రగుటచేత వారూరకుండ నయిన నూరకుం [illegible] చెడంగొట్టుటకుసహి తము తమయాంప [illegible] అట్టివారి కొచార మే

పరమధర్మము, [illegible] లేదు. అట్టి
వంటిసమయములయందు [illegible] చేయు
మంచికార్యములకు [illegible] ప్రయ
త్నము చేసినను కొన్నిసమయములయందు [illegible] ప్రతిబంధము
వలన కార్యములు కొనసాగవు [illegible] ఏమి
చేయఁగలుగును? [illegible] యుండి
పరులకన్న [illegible] దేశాభివృద్ధి
చేయుట మనుష్యునకు పరమధర్మము [illegible] యనఁగా దేశము
నందలి జనులయభివృద్ధియే [illegible] యైన దేశాభి
మానము గలవారి కందఱికిని [illegible] చేయుటకై
ప్రయత్నము చేయుట విధి దేశాభివృద్ధిని [illegible]
వాఁడు ముందుగా తనగృహమునందలి [illegible] నితరులను
వివేకులనుగాఁ జేయ [illegible] గలవారిలో స్త్రీలు
ముఖ్యలు, వారిస్థితి [illegible] నేరదు.
పురుషుఁ డెంత చదువుకొన్నవాఁ [illegible] గౌరవము
పడయువాఁడయినను, [illegible] మూఢస్త్రీ
యయ్యెనేని పరస్పరము మనస్సు [illegible] నిజమైనసౌఖ్య
మేమియుఁ గలుగదు. [illegible] భిప్రాయము
గలవార [illegible] తీయువా
రును [illegible] సంసారచక్రము [illegible] సకలసౌఖ్యములకును
నిదానము [illegible] యొక్క వైపున వృషభమును [illegible] యొక వైపున
దున్నపోతును గట్టి యీడ్చునట్లుగా [illegible] మూఢవనితలకు
మగనిని నగలు పెట్టుమని [illegible] లుండవు,
పరులమీఁది దోషములు [illegible] ఉండవు, పొరుగు

వారలతోడికలహములు తప్ప వేఱుప్రసంగము లుండవు. అట్టివారు
సాధారణముగా మూర్ఖపుపట్టుపట్టి వినువనివా రగుటచేత నింట
స్త్రీలమాటలే సాగును, ఒకవేళ విసుగుపుట్టి పురుషుఁడు స్త్రీని కొట్టి
నను ప్రయోజన ముండదు అందుచేతనే వీధులలో సింహములవలె
నుండి యందఱికిని భయము కలుగఁ జేయువారుసహితము పలువు
రింటికి రాఁగానే పిల్లులవలె నొదిగ యుందురు భార్యలువిద్యావిహీను
రాం డ్రగుటచేతనే పాఠశాలలయందుఁ జదువుకొని గొప్ప పరీక్షల
యందుఁ గృతార్థులయి యెన్నియో మంచిమార్పులను జేయవలెనని
కోరిక గలిగి పని చేయువారుసహితము తమయింటనే యొక్కమార్పు
నయినను జేయలేక నిరుత్సాహు లగుచున్నారు. కాఁబట్టి యెల్లవా
రును స్త్రీవిద్యాభివృద్ధికయి చేత నయినంతపనిచేయవలెను స్త్రీలకు
విద్యాభివృద్ధి కలిగించుటముఖ్యకర్తవ్యమేయయినను, ఒక్కయాపనిని
తోనే తృప్తిఁబొంది యుండరాదు, జనసామాన్యమునకుఁగూడ విద్యా
బుద్ధులు చెప్పించి వారిని మంచిదశకు తీసికొని వచ్చుటకయి తగినంత
కృషి చేయుచుండవలయును. కుటుంబములో నందఱును తెలివి గల
వారే యయి గృహమునందలి సౌఖ్యమున కేమియు కొఱఁతలేకపోయి
నను, బంధువులును మనతోడిసంబంధము లయితరులునుగూడ తెలివి
గలవారు కాకపోయినయెడల మనసౌఖ్యము పూర్తి కానేరదు.
మూర్ఖు లయినచుట్టములు మొదలయినవారు తెలివిగలవారు చేయు
పనులను జూచి యాక్షేపించుచు పరిహసింతురు, తమవలె వారు
నడుచుకొనిపక్షమున, వారికి బహువిధము లయినతొందరలను కలి
గింతురు, ఆపత్సమయములయందు తోడుపడరు. అందుచేత కులము
నకు వెఱచి యొకానొకప్పుడు తెలిసినవారు సహితము మూర్ఖులు నడి
చెడుమార్గముననే నడువవలసివచ్చును. కాఁబట్టి యేకకాలముననే

మనము స్త్రీలకుమాత్రమేకాక సర్వజనులకును సద్విద్యను జెప్పింప ప్రయాసపడవలయును అట్టివారికి చెప్పించెడిచదువు జ్ఞానాభివృద్ధిని జేయునదిగా నుండవలెనేగాని మూఢత్వమును పెంపు చెందించునట్టియు దుర్నీతిని గఱపునట్టియు చదువువలన నేమియు ప్రయోజనము లేదు. అట్టిపాడుచదువు చెప్పించుటకంటె బొత్తిగా చదివింపకుండుటయే కొంత మేలు. మనము చెప్పించెడిచదువుతోడిపాటుగా మంచి మార్పులనుగూడ మనము చేసి చూపుచు నితరులలోఁగూడ వానిని ప్రవేశపెట్టుచు రావలెను. మొదల నెప్పుడో యారంభించి క్రమముగా పని చేయుచున్ననేకాని యేమంచికార్యమును వ్యాపించి స్థిరపడ నేరదు మూర్ఖజనులదూషణమునకు వెఱచి యూరకుంటిమేని మన మేకార్యమును సాధింప నేరము పామరవాక్యములను పాటిగాఁగొనక ధైర్యస్థైర్యములు గలిగి పూనిక విడువక పని చేయుదుమేని కాలక్రమమున నెంతటి కార్యమునైనను సాధింపవచ్చును కాఁబట్టి మహానుభావు లగువారు సత్కార్యాచరణమునందు తమపూనికను విడువక యీశ్వరతృప్తికయి పని చేయుచు మొదట నెన్నికష్టములు వచ్చినను వాని నన్నిటిని గెలిచి కడపట లబ్ధమనోరథు లగుదురు. ధైర్యసాహసములు లేనిసామాన్యమానవులు లోకోపకారకార్యములయందుఁ బ్రవేశింపకయు మొదట నొకవేళ ప్రవేశించినను తమపూనికను తుదముట్టింపక లోకమునకు వెఱచి భగవంతుని మఱచి యొక్క కష్టము రాఁగానే నడుమను విడిచిపెట్టుదురు పౌరుషము గలవాఁడట్టిమార్గము ననుసరింపక భగవంతునిప్రాపును నమ్మి తనకు విధియైనకృత్యము నెన్నియాపదలు వచ్చినను విడువక ధైర్యముతో నిర్వహింపవలయును. అట్టిధైర్యవంతుని మనుష్యు లెందఱు చేయివిడిచినను పరమేశ్వరుఁడుమాత్రము చేయివిడువక కాపాడును. శాశ్వతసుఖమున

ప్రసాదింప సంసిద్ధుఁడుగా నున్న పరమేశ్వరుఁ డట్టిప్రియుఁడుండఁగా సాధారణమానవులకోపమునకు భయపడనేల? ఓవిద్యావివేకసంపన్నులారా! మీ రొక్క భగవంతునిప్రియమే నమ్ముకొని మీకు విధియైనకార్యములను నిశ్శంకముగా చేయుఁడు.

---

## శిశుపోషణము. [1881 వ సం॥ జూలై నెల.]



మనలో శిశువులను పెంచు పద్ధతి మిక్కిలి హీనదశయం దున్నది. అందుచేత మనబాలురు పలువురు బలహీనులును వ్యాధి బాధితులును నగుచున్నారు. కాఁబట్టి శిశువుల క్షేమమును గోరిన యెడల మనలో నిప్పుడు జరుగుచున్న కొన్నిపద్ధతుల నవశ్యముగ మార్చుకొనవలసియున్నది. మొట్టమొదట ప్రసవదినములలోనే తగిన శ్రద్ధ పుచ్చుకొనుచుండ లేదు. ఎక్కడనో పట్టణములలో కొన్ని యిండ్లలో తప్ప సాధారణముగా ప్రసవమునిమిత్తమయి యేర్పఱిచినయిండ్లు గాలివచ్చుటకు వీలులేక పూర్వకాలపు కారాగృహములవలె చీకటి గదులుగా నుండును. కుంపట్లపొగచేతను, ఉల్లిపాయలు మొదలయిన వానిదుర్గంధముచేతను, అట్టిగదులలో నున్నవాయువంతయు చెడి పోవును. సాధారణముగా వీధినిబడి నడుచువారికిసహితము పలుగజ ముల దూరమున నుండఁగానే దుర్గంధ మెదురుగా వెళ్ళి యీవీధిని పురుటిల్లు కలదని తెలుపుచుండును. అంతదూరమున నుండువారికే యట్లుండఁగా, సరిగా గదిలోవసించు వారి కావాసన యెంతదుస్సహముగా నుండునో దీనిం జదువువారే యూహించుకోవచ్చును. అప్పు డట్టిగదులు మనుష్యులకు వాసార్హములు గావనుట కప్పుడప్పుడు దుర్గంధమువలన నందుపుట్టు పేడపురుగులు మొదలయినవియే

మిచ్చుచుండును అటువంటి గదులలో ప్రసవము లయినతల్లులు గాని శిశువులుగాని స్వర్గస్థు లగుట యేమియాశ్చర్యము? తల్లియు బిడ్డయు నేమియు నాపద పొందకుండ నాపదదినములును బ్రతికి యీవలఁబడిరా యది దైవయత్నమే కాని మనుష్యయత్న మేమియుఁ గాదు అట్టిపురుడులు పుట్టుటకుఁ గలకారణమును దెలిసికొని గదుల లోనికి గాలి మొదలగునవి వచ్చుటకుఁ దగినవీళ్ళ నేర్పఱచుటకు మాఱుగా మనవా రట్టిపురుడుల కెన్నెమ్మ లని పేరుపెట్టి దేవత లని వాని నారాధించుచు, అప్పుడు పోయినపిల్లలకు సందుగొట్టె నని యేవేవో యక్కఱకు మాలినపనులను గొన్నిటిని చేయుచున్నారు. ఈయనర్థము చాలవఱకు మనలో స్త్రీలమూఢత్వమువలన పొసఁగు చున్నది.

పిల్లలు బిదిరిపోవుదు రని మనవారు పసిబిడ్డలకు మిక్కిలివేఁడి నీళ్ళను బోయుదురు అందుచేత వారిదేహములు చెడి కొందఱకు చిడుము మొదలయిన చర్మరోగములు పుట్టును కాఁబట్టి బిడ్డల కుడుకునీళ్ళు పోయుటయాచారమును మానిపించి గోరువెచ్చనీళ్ళు పోయునట్లు చేయవలయును. అంతేకాక శిశువులపయిని శుభ్రము లయినబట్టలు వేయుటకు బదులుగా వాండ్రు చెఱుపుదు రని మురికి గుడ్డలను గప్పుచుందురు పసిబాలురను విశాలము లయిన తొట్లలో పరుండఁబెట్టుటకు మాఱుగా కాలును జేయియు నాడించుటకు వీలు గాకుండ ఇఱుకుతొట్లలో నుంచుదురు అన్నమును జీర్ణము చేసికొన గలశక్తి లేకుండ నాఱవ నెలను పండ్లు మొలవకమునుపే యన్నప్రాశన మను పేరు పెట్టి బలవంతముగా నన్నము తినిపింప నారంభింతురు ఈహేతువుల చేత మనలో సామాన్యముగా బాలురు కొన్ని సంవత్స రములు వచ్చువఱకును పలురోగములచేత పీడనొందువారుగాను

దుర్బలులుగాను నగుదురు. కొంచె మన్నము తిననారంభించినతరు వాతసహితము నియమితకాలములో యుక్తాహారమును బెట్టుచుండక యింట నెవ్వరుభోజన చేయుచుండిన వారితో నెల్ల తిండిపెట్టుచు, మధ్యమధ్య మధురాహారములను పెట్టుచుందురు. అందుచేత బిడ్డలు పొట్టలుపెరిగి చూచుట కసహ్యముగానుందురు. బుద్ధిమంతు లగువారీదురాచారముల నన్నిటిని సాధ్యమయినంతవఱకు మాన్పుట కయి ప్రయత్నము చేయవలయును. మనలో బాల్యదశలో వివాహము లగుటచేతనే పిల్లలు పేలవారును దుర్బలులు నగుచున్నారు. అందులోను తామూడుకోఁదగినదశలో నున్నపదుమూడు పదునాలుగేండ్ల పిల్లలే తల్లులు కావలసివచ్చుచుండుటచేత మాటలయందు మరిగియు చేతఁగాకయు పిల్లలను తిన్నఁగా పెంచలేక పోవుటవలన వారు మరింతబలహీను లగుచున్నారు.

ఈగండము లన్నియుఁ గడచి కొంచెము తిరుగుటకు తగిన వయస్సు వచ్చినతరువాతసహితము మనవారు దేహసాధనమున కనుకూలము లయినయాటలకు వారి కవకాశ మియ్యక భోజనకాలములయందు తప్పక సూర్యోదయము మొదలుకొని సూర్యాస్తమయము వఱకును వాండ్రను బడులలోనే యుంచి చదువెడి దేమియు లేకపోయినను నిర్బంధముమాత్ర మధికముచేసి వారిదేహములను మనస్సులనుగూడఁ జెడఁగొట్టుచున్నారు. ప్రతిదినమును కొంతసేపు బయలఁ దిరిగ యాటలాడుచుండుటకూడ బాలుర దేహారోగ్యమున కావశ్యకము కాఁబట్టి యాటలకు విడిచిన కాలము వ్యర్థమైన దని యెంచక కొంతసేపనుదినమును దేహము కదలెడియాటల కయి బాలురను తప్పక విడుచుచుండవలయును.

## దేశాభిమానము. [౧881 వ సం॥ జూలై నెల.]

మనపూర్వులలోని కొందఱి మహానుభావుల యనుగ్రహము వలన మన దేశములో లెక్కలేనిజాతిభేదము లేర్పడి నానాఁటికి జనులలో పరస్పర ద్వేషము ప్రబలుచుండుట వలన హిందూదేశమున నిప్పుడు దేశాభిమానమే బొత్తిగా చచ్చిపోయినది. దేశాభిమాన మన్నమాట యప్పు డప్పుడు కొందఱినోళ్ళలోనుండి వినఁబడు చున్నను, ఆపదమున కిప్పుడు క్రియమైనయర్థమే లేదు. మనవారిలో పలువురు మనపూర్వులు చేసినది మంచిదైనను చెడ్డదైనను దానిని కాపాడుచుండుటయే దేశాభిమాన మని భ్రమించి యన్యోన్య ద్వేషము పుట్టించి జనుల యైకమత్యమునకు భంగము కలిగించెడి యనావశ్యకములగు తొల్లింటియేర్పాటులను కొన్నిటిని తమశక్తి నంతను వినియోగించి నిలుపుచు నిజముగా తాము దేశమునకు నష్టమునే కలుగఁజేయుచున్నను తామే గొప్ప దేశాభిమానుల మని సంతోషించుచున్నారు. ఒకరియందొకరి కభిమాన ముండుటకు ఫలము వానిని బాగుచేయుట కాని వానిలోపముల నెల్లను సద్గుణము లని వాదించి పోరాడుచు వానికి చెఱుపుచేయుట కాదు. ఆప్రకారముగానే దేశాభిమాన మనఁగా దేశమునందలి దురాచారములను తొలగించి సదాచారములను ప్రతిష్ఠాపించి దేశమునకు క్షేమము కలిగించుటయే కాని యుక్తాయుక్తవివేచన లేక తొంటియాచారముల నెల్ల నంధప్రాయముగా బలపఱచుచుండుట కానేరదు. కాఁబట్టి దేశము యొక్క క్షేమలాభములయందు దృష్టి యుంచువాఁడు రోగిక్షేమమును గోరి యాతని కప్పటికింపుగా నుండక పోయినను చేఁదుమందులనుసహిత మిచ్చి యాతని నాశ్రయించియున్న వ్యాధులను పోగొట్టి దేహమున

కారోగ్యదశను కలిగించుచున్న వ్యాపారములనే చిరకాలమునుండి దేశము నాశ్రయించి బాధించుచున్న దురాచారములను వ్యాధులను హీనోపదేశరూప మయినదివ్యౌషధముచే యోగ్యులెల్లరును సర్వవిధముల ప్రయత్నము చేయవలయును. ఆహీనోపదేశము లప్పటివారి చెవులకు మొట్టమొదట వెగటుగా నేయుండవచ్చును, పలువురు వాని నాదరింపకయు నుండవచ్చును గాని దేశాభివృద్ధిని కోరువారికి తనకృత్యమును విడుచుట ధర్మము కాదు. జనులవిముఖమును జూచి శక్తివంచన లేక కర్తవ్యమును జేయుచునే యుండవలెను. ఒకవేళ దానివలన తాత్కాలికఫల మగపడకపోయినను దేశాభిమానులు విడువక ప్రయత్నము చేయుచుండవలెను. మొదట కొంచెము వెగటుగా తోచినవాక్యములే కాలక్రమమున పథ్యములుగా తోచి కడపట విశేషఫలము కలుగు ననుటకు లేశమును సందేహము లేదు. మొత్తముమీంద దేశమంతయు మంచిదశయందుండవలెనే కాని వారిలో కొందఱు మాత్రము మహోన్నతదశయందుండుట చాలదు. ఏదేశములోను కొందఱు బీదవారుగాను కొందఱు విశేషధనికులుగాను నుండుట సంభవింపక మానదు. అట్లగుట యనివార్యమే గనుక మనము సాధ్యమైనంతవఱకు విశేషభాగము దేశములోనివారు నడిమిస్థితికి వచ్చునట్లు చేయుటకు గట్టిగాను బ్రయత్నము చేయవలయును. ఒకతెగవారు మాత్రమే సర్వోత్కృష్టులుగా నుండి వారు స్వప్రయోజనమునకై తక్కిన తెగలవారిని ప్రబలనీయక హీనదశయందుంచుచున్నయెడల నెన్నడును దేశమునకు నిజమయిన యభివృద్ధి కలుగదు. కాబట్టి వివేకయుతులైనవారు సాధ్యమయినంతవఱకు జనులందఱును మంచిదశకు వచ్చుటకు తగినసదుపాయములను చింతింపవలయును. జనులలో నిప్పుడున్న భేదము లుండువఱకును జనులు

పరస్పరైకమత్యము గలవారై యన్యోన్యశ్రేయోభివృద్ధులు కోరుట సంభవింపనేరదు. అందుచేత స్వార్థపరులు కానివారు మొట్టమొదట చేయవలసినపని యనావశ్యకములును సమయము వచ్చినవియు నైన భేదములను తగ్గింపఁబూనుట. ఒకని గలనేలుట కయి యొక భగవంతుఁడే మనల నందఱిని సృష్టించి పోషించుచుండుటచేత మన మందఱమును సోదరతుల్యులమేయనియు, మనయందఱము పరస్పర ప్రేమానుబంధము గలవారమయి యొకరి నొకరు సోదరులనుగాఁ జూచుచుండుటయే భగవంతునికిష్టమనియు లక్ష్యముచేయక లేనిపోని దురభిమానములను పెట్టుకొని యొకవారి నొకరు ద్వేషించుచున్నచో మనము భగవదాగ్రహమునకు పాత్రుల మగుదుమనియు, జనుల మనసులలో నాటుకొనునట్లు చేయవలయును. దేవుఁడొక్కఁడే యనియు, పలుదైవతము లుండుట యసంగత మనియు జనుల కెప్పుడు దృఢముగాఁ దోఁచునో యప్పుడే వైష్ణవులనియు శైవులనియు శాక్తేయులనియు జెప్పుకొని పరస్పరాధిక్యము కయి పోరాడి యొకరి నొకరు దూషించుకొను మూఢకృత్యము నశించును. జనులలో మోసము మొదలగునవి తగ్గించుట కయి సాధ్యమయినంతవఱకు జనులలో విద్యాభివృద్ధి చేయవలెను. రాజ్యసేవకులు మొదలగు వారు ముగ్ధులను మోసముచేసియు బెదరించియు లంచములు మొదలగునవి పుచ్చుకొనునట్లుగా చదువుకొన్నవారివద్ద పుచ్చుకొనలేరు. జనులు చదువుకొన్నవారగుదు రేని తమకుఁ గల స్వాతంత్ర్యములను తెలిసికొని వానిని పొందుట కయి ప్రయత్నము చేయుదురు, నీచముగా నెల్లవారికిని బెదరి యొదిగియుండక వారు చేసెడుపని క్రమమయినదో యక్రమమయినదో యాలోచించుకొనుచుందురు. ఇప్పుడు దొరతనమువారు జనులవిద్యాభివృద్ధి కయి పల్లెలయందు

సహితము పాఠశాలలను పెట్టించినారుగాని జనులకు విద్యవలనిలాభములు చక్కఁగా తెలియకపోవుటవలన వారియుద్యమము తృప్తిగా నెఱవేఱుచుండలేదు. ఐనను గాని చదువుకొన్నవారందఱును దొరతనమువారి కీవిషయమున సహాయులుగానుండి పల్లెలలోనివారలు తమ బాలురను పాఠశాలలకుఁ బంపి చదివించునట్లు వారిని ప్రోత్సాహపఱచుచుండవలెను.

దేశాభివృద్ధి చేయుట కయి మనలో పలువురు సంఘములు కూడి యంత్రసాహాయ్యమున బట్టలు నేయుట మొదలయినవ్యాపారములను విరివిగా సాగించునదుపాయము నాలోచింపవలెను. అట్టి పనులు విశేషవిత్తసాధ్యము లగుటచే నొక్కఁడు పూనుకొనఁదగినవి కావు. మనలో విస్తారవుమంది చేరి యట్టిపనులను చేయుట కయినను సాధారణముగా జనులందఱును మిక్కిలి బీదస్థితియం దున్నారు. అట్టి బీదస్థితికి కారణ మే మని విచారింపఁగా మనలో పలువురు పాటుపడకుండుటయు తమ కున్నదానిని దుర్వ్యయము చేయుటయు తప్ప వేఱు కారణము కనఁబడదు మన దేశములో నంతకంతకు బిచ్చగాండ్ర సంఖ్య యధిక మగుచున్నది ఇతర దేశములలోవలె నట్టివా రంగహీనులును వృద్ధులును వ్యాధిబాధితులు నగుటకుమాఱుగా వారు లెఱుచుగా దృఢకాయులుగా నుందురు ఇటువంటివారికెల్లను భిక్షము పెట్టుచుండుటవలన సోమరితన మెక్కువయయి తక్కువజాతులలోని వారుసహితము పాటుపడుట మానివేయుచున్నారు. ఇట్టిమాత్రమేకాక మనలో కొన్ని తెగలవారు యాచనయే జీవనోపాధిగాఁ జేసికొని యున్నారు వారికి యాచ్ఞావృత్తి నీచముగాఁ గనఁబడకపోవుటయేకాక పాటుపడుటచే హీనకార్యముగాఁ గనఁబడు చున్నది. కొందఱు బైరాగు లనువారు బీదలనుసహితము బెదరించియు తిట్టియు

బిచ్చములనుగొనుచున్నారు. ఈదుర్వ్యయములను వివాహసమయము లయందు వ్యర్థదంభములకయి చేయువ్యయమును మానినచో మనదేశము చాలవఱకు మంచిదశకు రావచ్చును. అప్పుడు జనులు పాటుపడుటచేత దేశమిప్పటికంటె ధనసంపన్నము కావచ్చును. అందుచేత శిల్పములును కళలును వృద్ధిపొందవచ్చును. దేశాభిమాని యగువాఁడు చేయవలసినకర్తవ్యములు పెక్కు గలవు. వాని నన్నిటి నిక్కడ చెప్పుటకవకాశము చాలదు గనుక ముందుముం దీవిషయమునఁ గొంతకొంత వ్రాయుచుందుము.

---

## భర్తకు భార్యావిషయమున నడపవలసినధర్మములు

[1881 వ సం॥ సెప్టెంబరు నెల]

---

భార్యాభర్తలుపరస్పరానురాగము గలవారయి యొకరికవిషయమున నొకరు ద్రోహము చేయక సంచరించుట యావశ్యకము, ఒకరినొకరతిక్రమించి యన్యులతో తిరుగకుండుటయే వారికి ముఖ్య ధర్మము. ఇదియే యీవిషయమున పశువులకును మనకును గలముఖ్య భేదము. మనకు యుక్తాయుక్తవివేకము కలదు. కనుక పశువులవలె నియమము లేక కామనివారణమునకయి మనసువచ్చినవారితో నెల్ల సంభోగింపక వివాహబంధముచే నొకనియమమునకు లోఁబడి భార్యా భర్తలు యావజ్జీవమును ధర్మార్థకామములయం దొకరినొకరు మీఱి తిరుగకుండుట మానుషధర్మము. మనలో నీతిమాలినవారనేకు లట్టి మానుషధర్మమును విడిచి పశుధర్మము నవలంబించి వ్యభిచారాదుల యందుఁ బ్రవేశించి సిగ్గుపడకున్నారు. ఇప్పుడీదేశములో క్రమక్రమ

ముగా స్త్రీలు వ్యభిచరించిననే దోషముగాని పురుషులు వ్యభిచ
రించుట యంతగా దోషము కాదనునంతవఱకును నీతివిద్య యభివృద్ధి
నొందినది, ఇఁక నెంతవఱకు రానయి యున్నదో యూహింప శక్యము
కాదు. పూర్వకాలమునం దెవ్వఁడైన వ్యభిచరించినచో గ్రామము
మాటుమడఁగినతరువాత చీఁకటిలో నొంటిగా నెవ్వరును జూడకుండ
వేశ్యాగృహమునకు వెళ్ళుచు, మరల తెల్లవారుజామున కొంచెంత
చీఁకట యుండఁగానే యిల్లు చేరుచు, అపనిని మహారహస్యముగా
జరపుకొనుచువచ్చిరి అప్పుడు కులమువా రట్టివానిని మిక్కిలి నీచు
నిగా భావించి యగౌరవ పఱుచుచుండిరి అందుచేత నన్నిటికిని
తెగించి మానాభిమానములు విడిచినవాఁ డెవ్వఁడో తప్ప సాధారణ
ముగా నా దుర్వృత్తికి లోనగుటకు జడియు చుండిరి ఇప్పు డా భయ
మంతయుఁ దీఱినది. ఇప్పు డెవ్వరుగాని పట్టపగలు నిర్భయముగా
భోగముదానియింటికి వెళ్ళివచ్చి కులమువారిలో గౌరవము పొంద
వచ్చును. వ్యభిచారము దోషమన్నమాట కృతయుగపుమాట యయి
పోయినది ఈకాలమునందు జాఱుగోచి పెట్టుకొనుటయే దోషము
గాని వ్యభిచారము దోషముగాదు. అది యట్లుండనిమ్ము ఎప్పుడును
పురుషులను జూచియే స్త్రీలును సద్వర్తనమును నేర్చుకోవలసిన
వారుగా నుండురు భర్తలుదీపములు పెట్టినవెంటనే వేశ్యాసేవకయి
యిల్లువిడిచి బయలుదేఱుచు పగలుసహితము బహిరంగముగా వేశ్య
లను దమయిండ్లకు పిలిపించి యాటపాటలతో కాలము పుచ్చుచు
త్రోవ చూపుచున్నప్పుడు విద్యావివేకాదులు లేనిభార్యలు నీమా
ర్గము నెట్లు విడువకుండఁగలరు? వారిలో కొందఱు భర్త మెలఁగి
నట్లు మెలఁగు స్త్రీయే మహాపతివ్రత యనునీతి మనసునం దుంచు
కొని మగనితోడుపాటు తానును పరస్థలమును ద్రొక్కుచుం .

ఇట్టివారుగాక యుత్తమురాండ్రయిన యిల్లాండ్రుసహితము మగఁడు గృహమువిడిచి వెళ్లి వేశ్యాగృహమున తుచ్ఛసుఖ మనుభవించు చుండఁగా తా మిండ్లకడ చాపలమీఁదనో మంచములమీఁదనో దేహములుచేర్చి నిద్రపట్టక రాత్రియంతయు పరితపించు చుందురు. మనవారు సద్వర్తనమునందు దృష్టియుంచి యిట్టిదుశ్చేష్టల నెప్పుడు మాన్పఁ యత్నింతురో తెలియకున్నది ఇట్టిదుర్మార్గులసంగతి విడచి పెట్టి, క్రమముగా నుండువారు భార్యలవిషయమయి జరపవలసినముఖ్యధర్మములను గొన్నిటి నిందుఁ దెలుపుచున్నాము

భార్యభర్తలమన సొక్కటి యయినఁగాని వారికి పరస్పరానురాగమును నిజ మయినసుఖమును కలుగవు అట్లుగాక యొకరిమాట యొకరికి సరిపడక యిద్దఱును ప్రతివిషయమునందును భిన్నాభిప్రాయము గలవారయి పోరాడుచున్నచో నిల్లొక మహారణ్యముగా నుండును అందుచేత దంపతు లిద్దఱు నైకమత్యము కలిగి యుండుట కుటుంబసౌఖ్యమున కత్యంతావశ్యకము. అట్టియైకవాక్యత కలుగుటకయి చదువుకొన్నవారు సాధ్య మయినంతవఱకు చదువుకొన్నస్త్రీలనే వివాహమాడుచుండవలయును ఒకవేళఁ గొందఱికి చదువుకొన్నవారు లభింపక పోయినను, వివాహ మయినతరువాతనైనను విద్యాభ్యాసము చేయించి భర్తయే ప్రతిదినము భార్యకు గొంతసేపు చదువు చెప్పుచుండవలయును. ప్రతిదినమును విసువక గంటసేపు చదువు చెప్పుచువచ్చినచో కొన్నిసంవత్సరములలో నెంతవిద్యయైనను రావచ్చును. విద్య గలవారికిని తెలివి లేనివారికిని మైత్రి యెప్పుడును కలుగ నేరదు గనుక విద్యావంతులు తమభార్యలనుగూడ విద్యావతులనుగాఁ జేయుట కయి సర్వవిధముల పాటుపడవలయును

భార్యలు ప్రాణప్రియములుగాన భర్తలకు సహాయులై యుండి మంచియాలోచన చెప్పుచు కష్టకాలములయందు ధైర్యమును జెప్పి యుత్సాహము కలిగించుచు నేకదేహమువలె నుండవలెనుగాని పశువులవలె కేవల సంభోగమునకు మాత్రమే యుపయోగపడుటకుం గాదు. అట్టియాలోచన చెప్పుటకయి భార్యలకు విద్య యావశ్యకముగా కావలయును. కాబట్టి పెనిమిటులు తమభార్యలకు తీరుబడియైనప్పుడెల్లను నానావిషయములయందును జ్ఞానాభివృద్ధి కలుగునట్లు చేయవలయును. అట్లు చేయనిపక్షమున వారియాలోచన లెప్పుడును భోజనముమీదికిని బట్టలమీదికిని తప్ప మహావిషయములమీదికి వెళ్లవు. అందుకు నిదర్శనముగా నిప్పుడు మనలోని స్త్రీలెప్పుడు మాటాడుకొన్నను తిండివిషయమును బట్టలవిషయమును నగలవిషయమును పరులదోషములవిషయము నగుచుండుట యెల్లవారు నెరిగియే యుందురు. [illegible] భార్యలు బహువిషయములను తెలిసినవారయి నవకాలానుగుణములయిన నానావిషయములను ముచ్చటించుచు సరసోక్తులచేతను శాస్త్రవిషయసంభాషణముచేతను పగలెల్లను కష్టపడి వచ్చినభర్తలకు వినోదము కలిగించి శ్రమనివారణము చేయుదురు. కొన్నిసమయములలో భర్తలుసహా మిక్కిలి వినోదకరములయిన పుస్తకములను జదివి భార్యలకును వేడుక కలిగించుచుండవచ్చును. గృహకృత్యనిర్వహణము క్రమముగా జరుగుచున్న దంపతులకు వినోదగోష్ఠికి కొంచెము వేళ యుండుననుటకు సందేహము లేదు. ఇప్పుడు మనలోని స్త్రీలు మూఢులగుటచేత ముఖ్యముగా కడిగినదానినే పదిసార్లు కడుగుచు చేసినపనినే మరల చేయుచు మడి యాచారమని పేరుపెట్టి పదిస్నానములు చేయుచు తెల్లవారి లేచినది మొదలుకొని రాత్రి కాలమువచ్చువరకును పనిలో మునిగి తేలుచుందురు

తరువాత పురుషులు తమ స్త్రీలను నీతి నిష్ఠయందును దైవభక్తి యందును గూడ దిద్దవలయును. మన స్త్రీలు నీతియం దెంతయు హీన దశయం దున్నారు. అసత్య మాడుట పాపమనియే వారికి జ్ఞానము లేదు. అందుచేత నేదో శిక్షను తప్పించుకొనుటకయి ప్రతిసమయమునందును బొంకుచుందురు. తిట్లాడుట, పోట్లాడుట, పాపమని వారికి తెలియనే తెలియదు. అందుచేత వారు మాటికిమాటికిని దుర్భాషలాడుచు తమబిడ్డలు కొంచెము నేరము చేసినచో నోట బట్ట రాని తిట్లు తిట్టుచు కొట్టుచు నిమిషములో నిరర్థకముగ కలహించు చుందురు, మఱియు నొకరిమీఁద నొకరు చాటున కొండెములు చెప్పు చుందురు. కాబట్టి యీదురభ్యాసములను పోగొట్టి స్త్రీలను నీతి వృద్ధి నొందుటకుఁ దగిన ప్రయత్నము చేయుట పురుషుల కందఱికిని విధాయకకృత్యము. ఈశ్వరవిషయమయి కూడ స్త్రీలకు మంచిజ్ఞానము పుట్టించుట యావశ్యకము. మనలోని కొందఱు స్త్రీలు దైవభక్తి గల వారుగానే కనఁబడుచున్నను, వారిది మూఢభక్తియు నిరర్థకమైన యాచారమును తప్ప మఱియొకటి కాదు. వారి కీశ్వరుఁ డెట్టివాఁ డనియు, ఆయన నారాధించువిధ మెట్టిదనియు, ఇట్టి పనులు చేసిన భగవదనుగ్రహము కలుగుననియు, లేశమైనగాని తెలియదు. పంచితము మీఁద చల్లుకొన్నను తులసిచెట్టుకు నీళ్ళు పోసినను, దినమున కనిమిదిస్నానములు చేసినను మోక్షము వచ్చుననియే వారి యభిప్రాయము. అందుచేతనే వారు సదా నోములలోను వ్రతములలోను మునిగి యుండి, నేలములగచెట్లను కందపిలకలను సన్నెకండ్లను పూజించుటలోను నుపవాసములు చేయుటలోను జాగరము చేయుటలోను తమ కాలమునంతను గడపుచుందురేగాని యుక్తప్రవర్తనము కలిగియున్ననే భగవంతుని ప్రీతి కలుగు నన్నమాటను లేశ మయినను

గుర్తెఱుఁగగు. కాఁబట్టి మనస్త్రీలను నీచస్థితినుండి మరలించి సమస్తవిషయములయందును జ్ఞానవంతురాండ్రనుగాఁ జేయ యత్నింపవలయును.

---

## విద్యకంటె నీతి ముఖ్యము [౧౮[illegible] వ సం॥ అక్టోబరు నె॥]

మనదేశములో సాధారణముగా విద్యావంతుని గౌరవింతురే గాని యాతని గుణముల నెంతమాత్రము నాలోచింపరు. విద్యగల వాని నవశ్యముగా గౌరవింపవలసినదే గాని నీతికంటెను చదువును గొప్పగా చూచుట మాత్రము తగదు. ఒకనికి విద్య లేకపోయినను హానిలేదుగాని నీతి లేకపోయిన పక్షమున వాఁడు నిహపరదూరుఁ డగును. భూమిమీఁద దేహ మెత్తిన ప్రతిమనుష్యుఁడును సర్వసుఖదాత యైన యీశ్వరుని కల్యాణగుణస్మరణాదులను దెలిసికొని యాతని నారాధించుచు, ఆయనకు తృప్తికలుగునట్లు పరోపకారపరాయణుఁడయి నీతిమార్గమున ప్రవర్తించుచుండుట పరమధర్మము. భగవంతుని నెఱిఁగి భజించుటకును, యుక్తాయుక్తవివేకము గలిగి తిన్నఁగా నడుచుటకును, విద్య సాహాయ్యకారి యగుట, అందునిమిత్తమయి విద్య యార్జింపఁబడవలసినదే గాని, ఆ రెండు కార్యములకు నుపయోగపడక మీఁదిమిక్కిలి నీతికి భంగము కలిగించునప్పు డది యెంతమాత్రమును గౌరవింపఁబడఁదగినది కాదు. విద్య యనఁగా వస్తువుల విషయమయి యథార్థజ్ఞానమును బుట్టించు చదువు. ప్రపంచమందలి పదార్థముల విషయమయి విపరీతజ్ఞానమును బుట్టించునేని, అట్టిది యజ్ఞానమే గాని విద్య యెన్నటికిని గానేరదు. అందుచేతనే వస్తుధర్మములను దెలుపు శాస్త్రములను సూక్ష్మముగా పరిశీలించుచు వానియం దేమైన దోషములు గనఁబడినప్పుడు మార్చుకొనుచుండుట

యుక్త్యంతావశ్యకము ... సత్యము ... తగిన మార్పులను జేసికొనక ... సర్వజ్ఞులని యొకతేలిపోయి సురభిమానమును కల్పించుకొని వెనకటివారు చెప్పిన దెల్లను సత్యమే యని పట్టుపట్టి కూర్చుండెను. ... దేశము నకభివృద్ధి కలుగకపోవుటయే కాక క్రమముగా ... యధార్థములు ... క్షీణతయు కలుగుచుండును. ... తెలియని విషయములను తెలియు వని యొప్పుకొన్న యెడల తమ సర్వజ్ఞత్వమునకు భంగము కలుగు నని యెంచుకొను బుద్ధియుండుటచే నా విషయము ... దేశము వలన రచించి ... దానిసత్యమునుగూర్చి ... చేసినవారు ఘోర నరకములలో బడుదురనియు వ్రాసిన పుస్తకములు మన దేశమునిండ కుప్పతిప్పలుగా నున్నవి. ఆపుస్తకములకుతోడు ... వ్రాయఁ బడిన వన్నియు దేవతా వాక్యములని ... ప్రత్యక్షముగా కనఁ బడినప్పుడు ... విశ్వసింపక ... భావించువారు ... కావిధముగా ... గూడ నెక్కుడఁజూచినను ... మిక్కిలి ... అందు చేతనే మన దేశ ... కిని అభివృద్ధిగాంచక ... క్షీణదశకు వచ్చుచున్నది. వెనుకటివారు వ్రాసిన ... హేతువుచేత నసత్య మెప్పటికిని సత్యము కానేరదు, పంచదార చేదుగాను తిప్పతీఁగె తీపిగాను కాదు. ఎవరు చెప్పినను మార్పు చెందక సత్య మెల్లకాల ముగు సత్యముగాను, అసత్య మెప్పుడును అసత్యముగాను, ఉండునే కాని విపరీత ... కానేరదు. ... భమప్రమా దాదులు నైసర్గికములగుటచే ప్ర... ములను సంస్కరించు కొనుటయే ... ధర్మము, ... చేయుచున్న నే మనుష్యుఁ డెప్పుడును జ్ఞానాధికుఁ డగుచుండును అట్లుగాక విరుద్ధాంశములను

బోధించు పుస్తకములలోనిది విద్యయుఁగాదు, కష్టపడి యట్టివానిని చదువుకొన్నవారు పండితులునుగారు. అట్టిచదువును చదువుకొనుటకంటె నేమియు చదువుకొనకుండుటయే దేశమునకు మిక్కిలి క్షేమకరమగును, ఏమియు చదువుకొననివాఁ డెప్పుడు సముద్రములో నీరుండునని యెంచుకొనును గాని కల్లును పెరుగును పాలును నేయియు నుండు నని యెంచుకొనఁడు, మనుష్యుల కెప్పుడును రెండు చేతులును నొకశిరస్సు నుండు నని తలంచునే కాని వేయితలలును నిరువదిబాహువులును నెనిమిదిచేతులు నుండు నని తలంపఁడు, స్త్రీలకు బిడ్డలు పుట్టుదు రనియు జీవజంతువులు పిల్లలు పెట్టుననియు భావించునే కాని మగవాండ్రకు బిడ్డలు పుట్టుదు రనియు నదులును పర్వతములును పిల్లలను గనుననియు భావింపఁడు, మనుష్యులుమాత్రమే మాటాడుదు రనుకొనునే గాని కోఁతులును నక్కలును మాటాడు ననుకొనఁడు; ఇప్పుడు మనలో పురాణము లను పేరఁ బరఁగుచున్న మహాపుస్తకములను జదువుకొన్న మహావిద్వాంసులను బిలిచి యడిగినచోఁ బైని చెప్పఁబడిన విరుద్ధముల నన్నిటిని వారు నమ్ముటయే కాక వానిసత్యమునుగూర్చి సందేహపడువారిని నాస్తికు లనియు మతదూషకు లనియు నిందించుటకూడ మనము తెలిసికోఁ గలము. కాఁబట్టి యట్టి పాండిత్యము గలవానికంటె నేమియుఁ దెలియనివాఁడే జ్ఞానాధికుఁ డని చెప్పవచ్చును. అట్టిపాండిత్యము లోకమునకు విశేషముగ చెఱుపునుగూడ కలిగించును. కాఁబట్టి పదార్థముల విషయమయి యథార్థజ్ఞానమును సంపాదించుట యత్యంతావశ్యకము. అట్టిజ్ఞానమే విద్య యనఁబడును. విద్య యెప్పుడును మనకు యుక్తాయుక్తములను దెలిపి మనను మంచిమార్గమున నడపించుటకుపయోగపడవలయును. నడతి తిన్ననిది కానిపక్షమున నెంత చదివి

నను ప్రయోజనము లేదు. కాఁబట్టి యెల్లవారును విద్యయందు కంటె సత్ప్రవర్తనమునందే యెక్కువ గౌరవ ముంచవలయును. ఒకనికి విద్య లేకపోయినను పరుల కేమియు నష్టములేదు గాని నీతి లేనిపక్షమున నితరుల కెన్ని నష్టములైన నుండును నీతిలేనివాఁ డేవృత్తియందు ప్రవేశించినను మోసముచేసి వారికి బహువిధము లైన నష్టములను గలిగించును. కాఁబట్టి జనులు నీతిపరులు కానియెడల లోకమున కేమియు సౌఖ్యమును నెమ్మదియుఁ గలుగదు. దుర్నీతిగలవాఁ డన్యులకు బాధకలిగించుటయే గా తానును చిత్తశాంతి గానక యసౌఖ్యపడును, భగవదాజ్ఞోల్లంఘనము చేసి తన యంతరాత్మ బోధించినదానికి విరుద్ధముగా నడుచుకొనుటచేత నీతిమాలినవాని కెంత ధన మున్నను నిజ మయిన మనశ్శాంతి కలుగనేరదు. ప్రజలకు భయ పడక తనయంతరాత్మ చెప్పినట్టు నడుచుకొనువాఁ డొక్కఁడె లోక ములో నిజముగా సుఖ యని చెప్పవలసి యున్నది. జను లంగీకరించు చేయుచున్నా రన్న హేతువుచేత దుష్కార్య మెప్పుడును సత్కా ర్యము కానేరదు. కనుక పలువురాచరించు చున్నారా యను విచార మును మాని మానము చేయుపని యోగ్య మయిన దగునా కాదా యను విచారమును ముఖ్యముగా చేయువలయును. మనదేశములో నిప్పుడు నీతి యన్నమాట చచ్చిపోయి జాతి కట్టుపాట్లు మాత్రమే సర్వోత్కృష్టధర్మములుగా నేర్పడి యున్నవి. ఒకఁడు దొంగతనము చేసినను చివరకు నరహత్య చేసినను బహిష్కరింపఁ బడఁడు, తన లాభమునిమిత్తమయి ద్వీపాంతరమునకు వెళ్ళినమాత్రమున వెలి వేయఁ బడును. స్వప్రయోజనపరులైన కులపు పెద్దలచే నడపఁబడుచున్నంత వఱకు దేశమున నీతి వర్ధిల్లనేరదు. నీతిపరులు కాఁదలఁచి భగవంతు నికి భయపడువారు మనలోపల నంతరాత్మరూపమున నుండి

బోధించు భగవద్వాక్యములను శ్రద్ధతో విని తదనుసారముగా నడుచుకొనవలయును. అంతరాత్మయొక్క బోధ నలక్ష్యముచేసి గురువుల మాటలనే నమ్ముకొన్న పక్షమున వారు స్వప్రయోజనపరు లయి తమకు ధనమిచ్చుచు తాము ధర్మమని చెప్పినదాని ననుసరించిననే కాని మోక్షములేదని నమ్మఁబలికి నీతిమార్గమునకు వేఱుగా వేఱుమార్గమును చూపకపోరు. విద్యచేత శుద్ధముచేయఁబడిననే యంతరాత్మ యద్దమువలె మనకు స్పష్టముగా కృత్యాకృత్యములను చూపఁగలుగును. సద్విద్య నంతరాత్మకు తోడుపఱచి దానిద్వారమున మంచిచెడ్డలను కనుఁగొనుచుండుటకు ప్రయత్నము చేయుట యెల్లవారికిని విధి. తఱుచుగా నుపయోగించుకొనుచున్నంగాని యంతరాత్మ నిర్మలముగా నుండదు. కాఁబట్టి మనము చేయఁబూనిన ప్రతి విషయములోను నంతరాత్మ నడిగి యది చెప్పిన ప్రకారముగానే నడచుచుండవలయును. అట్లు నడుచుకొన్ననే మనుష్యుఁ డిహపరలోక సుఖములను రెంటిని చూఱగొనఁగలఁడు.

---

## దేశభాషలు [౧౮౭౧ వ సం॥ అక్టో ౯ తేది ]

దేశభాషలు వృద్ధిపొందినంగాని దేశముయొక్క స్థితి యెన్నటికిని బాగుపడనేరదు. రాజకీయభాష యెంత యభివృద్ధి గాంచినను, అది యెన్నటికిని దేశభాష కాఁజాలదు. జనసామాన్యముయొక్క స్థితిని బాగుపఱచ వలె నన్నచో, తప్పక దేశభాషలలో నుపయుక్తము లయిన గ్రంథములను సులభశైలిని వ్రాసి యవి యెల్లవారికిని సుబోధము లగునట్లును సులభక్రయము సాధ్యము లగునట్లు చేయవలయును. ఇట్టిపనిని నిర్వహించుటకు హూణభాషయందు

మంచిపాండిత్యమును సంపాదించి బహుగ్రంథద్రష్టలయి దేశభాషల యందుఁగూడ తగినంతకృషి చేసినవారే ప్రసిద్ధులగుదురు ఏమి కాల కర్మదోషమునందో గాని మనదేశమునందు హూణభాషయందు విశేష పాండిత్యము గలిగి బహుపరీక్షలిచ్చి మెప్పువడసిన వారెవ్వరును దేశ భాషయందు మంచిపుస్తకములను వ్రాసి జనసామాన్యమును మంచి దశకు తీసుకొని వచ్చుటకించుకయు ప్రయత్నించకున్నారు, పండితు లనఁబోనువారును హూణాంగ్లేయగ్రంథ జ్ఞానము లేనివారును పుస్తకము లను రచియించుచు వచ్చుటవలన, అట్టి గ్రంథములలో కఠినపదము లును దీర్ఘసమాసములును కుప్పతిప్పలుగా నుండుట తప్ప ఉపయుక్తాం శము లంతగా నుండవు కొందఱు పుస్తకములను తమపాండిత్యమును కనఁబఱచుకొనుటకే రచియించి యుండుటవలన నవి గద్యకావ్య ములే యయినను కాఠిన్యమున పద్యకావ్యములకు మించియుండియు, వానియర్థము కొన్నాళ్ళకు గ్రంథకర్తలకే చింత్యముగా నుండియు, జనుల కంతగా ప్రయోజనకరముగా నుండక పోవుచున్నవి. అట్టి గ్రంథకర్తలను మనము దూషింపవలసిన పని యేమియు లేదు, వా రింగ్లీషుభాష నభ్యసించి యుండక పోవుటచేత ప్రకృతిశాస్త్రముల యందు వారి కేమియు జ్ఞానముండదు, వారు చిన్నప్పటినుండియు పురాణములనే చదివి యందులోఁ జెప్పఁబడిన యాచారముల కగ్గ పాలనాటినుండియు నలవాటుపడి యుండుటవలన వానిలోని యసంగ తములు వారికి దోషములుగాఁ గనఁబడవు, అందుచేత వారు సాధ్య మయినంతవఱకు పూర్వాచారమునే నిలువఁబెట్టుటకు సర్వవిధములఁ బ్రయత్నించుచు తదనుగుణముగానే పుస్తకములయందును వ్రాయు చుందురు; అట్టివారి కెంత మంచిమార్గమయినను క్రొత్త దగుటచేత తల కంటగించుచుండును, నీతివిషయమునందు సహితము అట్టివారి యభి

ప్రాయము లోకరీతిగా నుండును; వారు యుక్తప్రవర్తనము గలిగి విగ్రహారాధనము చేయ నొల్లనివానికంటె దినమునకు నూఱుకల్లలాడినను ప్రాతస్స్నానములుచేసి దేవతార్చనము చేయువారు పుణ్యాత్ములనియు యోగ్యులనియు భావింతురు. నడత యెట్లున్నను కులాచారమతాచారములను మీఱకున్నమాత్రమున మహానుభావులని తలంతురు. అట్టివారు వ్రాసెడు పుస్తకములవలన దేశమునకు విశేషలాభము కలుగునని మన మెప్పుడు ననుకొనరాదు. దేశమునకు మహోన్నతదశ రావలసిన దెప్పుడును హూణవిద్యాభ్యాసముచేసి గొప్ప పరీక్షలయందుఁ గృతార్థు లయినవారి వలననే. అట్టివారే దేశక్షేమమునకుఁ దాము చేయవలసిన కృత్యములను చక్కఁగా తెలిసినవా రగుటచేత దేశభాషల యభివృద్ధి కయి శక్తివంచన లేక కృషి చేయుట వారి కత్యంతకర్తవ్యముగా నేర్పడుచున్నది. మన దేశములో ప్రతిసంవత్సరమును సకలకళాశాలాపరీక్షల యందుఁ బెక్కండ్రు కృతార్థు లగుచున్నను, వారిలో దేశాభివృద్ధి కయి పని చేయువారి నెక్కడనో నూటికి కోటికి నొక్కరినిగాని చూడకున్నాము. వారు పాఠశాలలలో నున్నంతవఱకును దేవతలవలె దేశక్షేమమున కనుకూల మయిన మాటల నమృతోపమానములనుగా చెప్పుచుందురు. సమాజములకు వచ్చి తాము మంచిదశకు వచ్చినప్పుడు ముం దేమో లోకమునకు మహోపకారమును జేయునట్లుగా ప్రసంగములు చేయుదురు. తరువాత పాఠశాలను వదిలివేసి మంచి పనిలో ప్రవేశించినతోడనే తాము మునువన్నమాటల నన్నిటిని మఱచిపోయి ధనాకర్షణయంత్రములలో పడిపోయి ప్రపంచము మాటయే జ్ఞప్తియం దుంచుకొనక క్రమక్రమముగా తమ తొంటిస్థితి నంతను మార్చుకొని లోపల విశ్వాసము లేకపోయినను పామరుల

చెప్పుకొనుట కయి మున్ను పాఠశాలలయం దుండునప్పుడు దూషించిన సంతర్పణములలోను సమారాధనములలోను నోములలోను వ్రతముల లోను ప్రవేశించి తెలిసినవారికిని తెలియనివారికిని నుండవలసిన భేదము నంతను రూపు మాపుదురు. ఇట్లు చెప్పుటవలనఁ జదువుకొన్న వా రందఱు నిట్టివారే యగుదు రని నాయభిప్రాయము కాదు. దేశాభి వృద్ధికయి పని చేయవలె నని తలంపుగొన్నవారు సహితము వారిలో పలువు రున్నారు. అయినను మనదేశములో తమకు యుక్త మని తోఁచినప్రకారముగా నడుచుకొనుటకు సాహసించు ధైర్యశాలులు మాత్రము వెదకఁ దగినవారుగా నున్నందున వారి కోరికవలన ప్రయో జన మంతగాఁ గలుగ కున్నది. అందుచేతనే యితర దేశములలోవలె పామరజనులు చదువుకొన్నవారిచే నడపఁబడక యీదేశమునం దగు తెలిసినవారే పామరజనానుకూలముగా ప్రవర్తింపవలసినవా రగు చున్నారు. ఓమహాజనులారా! యోగ్యకార్య మని మీయంతరాత్మ బోధించినట్లు ప్రవర్తించుటకే మీకు మనోధైర్యము కలుగనిపక్ష మున, మీస్థితి నేమి బాగుచేసికొందురు? దేశముయొక్క స్థితి నేమి బాగుచేయుదురు? మీరు యుక్తాయుక్తములను తెలిసికొన్నవా రగుట చేత భగవంతుఁడు దయచేసిన బుద్ధిని సార్థకపఱుచుకొని యుక్త మయినరీతినే నడుచుకొనుచు దేశాభిమానము గలిగి దేశక్షేమమునకు మీశక్తివంచన లేక పాటుపడుట మీకు విధి యనియు, మీకు విధి యైన కార్యమును జేయనందున కయి భగవంతునికి మీరుత్తరవాదము చెల్లింపవలసినప్పుడు మి మ్మీపామరుల మెప్పుగాని మీ లోకాపవాద భీతిగాని వచ్చి రక్షింపఁజాల దనియు సదా జ్ఞప్తియం దుంచుకొనుఁడు. మేడిపండునందు పురుగులు పుట్టుచు నశించుచు నుండులాగుననే యీ బ్రహ్మాండభాండమునందును మానవకీటకము లసంఖ్యములు పుట్టి

నశించు చుండును. ఎవ్వరు లోకోపకారముగా దేశాభివృద్ధికి గలయు పని నొక్కదానినైనను జేయుదురో వారిదిమాత్రమే సార్థకజన్మము గాని స్వప్రయోజనపరులయి స్వోదరపోషణార్థమయి పాటుపడి నశించు నిరర్థకజీవుల జన్మ మొక్కజన్మము కాదు. కాఁబట్టి సర్వకళాశాలా పరీక్షలయందుఁ గృతార్థు లయినవా రందఱును దేశాభివృద్ధి కయి యేమో తమచేతనైనంతపనిని గొంత చేయుచు మౌఢ్యమును మన దేశమునుండి పాఱఁదోలుప్రయత్నమును చేయవలయును. ఇది యందఱి కిని సాధ్యమయిన పని గనుక ముందుగా హూణభాషయందలి శాస్త్రికములను దేశభాషలలో సుబోధముగా వ్రాయఁ బ్రయత్నింతము. ప్రకృతిశాస్త్రవిషయములలో నొకటి తెలిసినను జనుల మౌఢ్యములో కొంతభాగము తగ్గును. గ్రహణము లీ హేతువుచేతఁ గలుగునని తెలిసినతోడనే గ్రహణసమయములయందుఁ గనఁబడుచు మూఢభక్తియు ధనాకర్షణమునకయి యితరులు చేయు మోసములును వెనుకఁబట్టును. జనులలో ప్రకృతిశాస్త్రజ్ఞాన మెంత హెచ్చిన దేశమున కంత మూఢభక్తి మూలపట్టి క్షేమము గలుగును. కాఁబట్టి యిప్పుడు సమర్థు లయిన మనవా రందఱును దేశభాషలలో నీతిబోధకములును ప్రకృతిశాస్త్రజ్ఞానబోధకములును నయిన వచనగ్రంథములను రచి యింపఁ బ్రయత్నింతు రని నమ్ముచు వారి నిందుమూలమునఁ బ్రోత్సాహపఱుచుచు వారి కట్టిబుద్ధి నుదయింపఁజేయు నీశ్వరుని ప్రార్థించు చున్నాము.

---